అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 14-08-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 226 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 18 పేజీలు | వెల : 6.50

శ్రామిక జన స్పందన...



ఈ దేశంలో చాలా వరకు పాలకవర్గాల కొమ్ముకాస్తున్న పత్రికలే! కార్పొరేట్ శక్తులకు పత్రికా స్వేచ్ఛను తాకట్టుపెట్టిన వాతావరణంలో, "నవతెలంగాణ" తన 9వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నది. ప్రజాశక్తి వారసత్వాన్ని పరిరక్షిస్తూ నిలదొక్కుకోగలిగింది. దగుల్బాజీ రాజకీయాలను ఎండగడుతూ, శ్రామిక ప్రజల గొంతుగా వినబడుతున్నది. వామపక్ష భావజాలానికి తనదైన రీతిలో వేదికగా నిలిచింది. సంపాదకీయ పుటలో రాజకీయ, ఆర్థిక, సామాజిక విశ్లేషణలు ప్రజా కోణంలో ఆలోచించమంటున్నాయి. సోమవారం "దర్వాజ" సాహిత్య పేజీ రచయితలకు గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తోంది. ప్రజా పోరాటాల స్వరంగా "నవతెలంగాణ" నిరాటంకంగా కొనసాగాలని ఆశిస్తూ అభినందిస్తున్నాను.

- నిఖిలేశ్వర్, ప్రజాకవి

9వ వార్షికోత్సవం



కులగణన కోసం పోరుబాట


దేశవ్యాప్తంగా రాహుల్ సభలు

సెబీ చీఫ్ మాధవి బచ్ రాజీనామా చేయాలి

- జేపీసీతో విచారణ జరపాలి
- పార్టీ చీఫ్ ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం
- పార్టీ జనరల్ సెక్రెటరీలు, పీసీసీ, ఇన్‌చార్జీల హాజరు
- ఐదు రాష్ట్రాల ఎన్నికల వ్యూహాలు, పార్టీలో సంస్థాగత మార్పులు, యువతకు పెద్ద పీట వేసే అంశాలపై చర్చ
- రిజర్వేషన్ల అంశాన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయం

వివరాలు 18లో

విశ్వసనీయతకు విఘాతం



హిండెన్‌బర్గ్ నివేదికపై పెదవి విప్పని ప్రభుత్వం

- సెబీ చీఫ్ తీరుపై జవాబు లేని ప్రశ్నలెన్నో
- అడుగడుగునా అనుమానాలు, సందేహాలే

న్యాయ విచారణ జరపాలంటున్న నిపుణులు

అదానీ గ్రూపు వాటాల విలువ ఒక్కసారిగా పెరిగిపోవడంపై సెబీ దర్యాప్తు జరిపింది. అప్పటికి హిండెన్‌బర్గ్ నివేదిక రాలేదు. అయితే దర్యాప్తు జరిగిన తీరుపై స్వతంత్ర విశ్లేషకులు ముక్కున వేలేసుకున్నారు. రాజకీయ ఒత్తిడుల కారణంగానే తన దర్యాప్తులో సెబీ ఉదాసీనతను, నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని వారు అభిప్రాయపడ్డారు. అదానీ గ్రూపు వాటాల విలువ హఠాత్తుగా పెరగడాన్ని సెబీ అసలు పరిగణనలోకే తీసుకోలేదు. ప్రాథమికంగా షార్ట్ సెల్లింగ్ కార్యకలాపాలపై మాత్రమే అది దర్యాప్తు జరిపింది. ఈ వ్యవహారానికి ఈ నెల 10న హిండెన్‌బర్గ్ ఇచ్చిన తాజా ట్విస్ట్ చూస్తుంటే సెబీ విశ్వసనీయతపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సెబీ ఛైర్మెన్ మాధబి పూరి బచ్ వ్యక్తిగత నిజాయితీని పలువురు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.

న్యూఢిల్లీ : హిండెన్‌బర్గ్ నివేదిక సంచలన ఆరోపణలు చేసి మూడు రోజులు దాటిపోయింది. ప్రభుత్వం కానీ, సెబీని పర్యవేక్షించే ఆర్థిక మంత్రిత్వ శాఖ కానీ ఇప్పటివరకూ పెదవి విప్పలేదు. మరోవైపు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు చేసిన ప్రకటనలు మరిన్ని ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి కానీ ఆరోపణలకు సమాధానాలు ఇవ్వడం లేదు. ఆదివారం రాత్రి సెబీ ఇచ్చిన వివరణ అసంతృప్తిని కలిగించింది. స్పందించడం అవసరమని భావిస్తే ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తానని సెబీ తెలిపింది. ఛైర్‌పర్సన్‌పై, సంస్థపై తీవ్ర ఆరోపణలు వచ్చినప్పుడు స్పందించకుండా ఉండడం సరికాదు. సెబీ తరఫున మాట్లాడే స్థాయి ఉన్న వ్యక్తులు స్పందించాల్సి ఉంటుంది. అది బోర్డు డైరెక్టర్ కావచ్చు లేదా ఆర్థిక మంత్రిత్వ శాఖ కావచ్చు. బోర్డు సమావేశం జరిగిందా? పత్రికా ప్రకటనలు చేసే బాధ్యతను ఎవరు స్వీకరిస్తారు? వంటి ప్రశ్నలకు ముందుగా సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది.

రంగంలోకి బీజేపీ కేటుగాళ్లు

సంక్షోభ తీవ్రతను గుర్తించడంలో సెబీ విఫలమైంది. అదానీ వ్యవహారంలో దాని చర్యలను చూస్తుంటే దర్యాప్తును అటకెక్కించినట్టే కన్పిస్తోంది. ఎలాంటి దర్యాప్తు జరపకుండానే తన ఛైర్మెన్‌ను వెనకేసుకొస్తున్నట్టు అర్థమవుతోంది. 'పరస్పర ప్రయోజనాలు కలిగిన అంశాల్లో ఆమె తనను తాను కాపాడు కుంది' అని సెబీ తెలిపింది. అయితే అదానీపై విచారణలో కూడా కాపాడుకున్నారా అనే దానిపై మాత్రం స్పష్టత లేదు. ఇదిలా వుండగా హిండెన్‌బర్గ్ విశ్వసనీయతను ప్రశ్నించేందుకు అధికార బీజేపీ పలువురు ఇన్‌ఫ్లుయన్సర్లను రంగంలోకి దింపింది. విమర్శకుల నోళ్లు మూయించేందుకు లేదా వారిని అప్రతిష్ఠపాలు చేసేందుకు ప్రయత్నిస్తోంది. అయితే ఈ వ్యూహం ఫలించేలా లేదు. ప్రభుత్వం ముందుకు వచ్చి నిష్పాక్షిక విచారణకు ...3లో

దొంగ చేతికి తాళం

గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీకి సంబంధమున్న మారిషస్ ఫండ్‌లో సెబీ చీఫ్, ఆమె భర్త పెట్టుబడులు పెట్టారన్నది వాస్తవం. దీనిపై ప్రస్తుతం సెబీ దర్యాప్తు జరుపుతోంది. అయితే ఆ వివరాలను మాత్రం బయటపెట్టడం లేదు. ఆ దర్యాప్తునకు నేతృత్వం వహిస్తోంది మాధబి బచ్‌యే కావడం గమనార్హం. దర్యాప్తు కొనసాగుతున్న సమయంలోనే ఆమె గౌతమ్ అదానీతో రెండుసార్లు సమావేశమయ్యారు. దర్యాప్తుపై సుప్రీంకోర్టుకు కానీ, అది నియమించిన నిపుణుల కమిటీకి కానీ సెబీ ఎలాంటి వివరాలు ఇవ్వలేదు. ఇదిలావుండగా ఏప్రిల్‌లో మీడియాలో కొన్ని లీకులు వచ్చాయి. అదానీ స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన 12 ఆఫ్‌షోర్ ఫండ్స్‌పై దర్యాప్తు పూర్తవుతుందని, జూన్‌లో హిండెన్‌బర్గ్‌కు షోకాజ్ నోటీసు పంపుతారని వాటి సారాంశం.

ఒకే చిరునామాలు

సెబీ చీఫ్ సంస్థలు, వాటి ఆడిటర్ కార్యాలయం ఒకేచోట

పరస్పర విరుద్ధ ప్రయోజనాలపై అనుమానాలు



న్యూఢిల్లీ : సెబీ ఛైర్‌పర్సన్ కాకముందు మాధబి బచ్ ఓ కన్సల్టెన్సీ సంస్థను ఏర్పాటు చేశారు. అయితే దాని ఆడిటింగ్ కంపెనీ ఏ చిరునామాలో ఉన్నదో కన్సల్టెన్సీ సంస్థ చిరునామా కూడా అదే కావడం అనుమానాలకు తావిస్తోంది. కన్సల్టెన్సీ సంస్థ, దాని ఆడిటర్ ...3లో

రేపే రెండు లక్షల రుణమాఫీ

వైరాలో ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

- భారీగా ఏర్పాట్లు



నవతెలంగాణబ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 15న గురువారం) సందర్భంగా మూడో విడత పంట రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని రాగానే ...17లో

ఆర్ఆర్ఆర్ భూసేకరణ వేగం పెంచండి

సమీక్షలో సీఎస్ శాంతికుమారి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (హెచ్ఆర్ఆర్ఆర్) ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణను సెప్టెంబర్ రెండో వారంలోగా పూర్తి చేయాలని సంబంధిత జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. హెచ్ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు ప్రక్రియ ఇతర ప్రాథమిక పనుల పురోగతిపై మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుకు రాష్ట్రంలో అత్యధిక ప్రాముఖ్యత సంతరించుకున్నదన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ నష్ట పరిహారానికి సంబంధించిన అంశంపై ప్రత్యేక దృష్టి సారించి భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం జిల్లా స్థాయిలో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. కోర్టు కేసులపై కూడా ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ప్రభుత్వ సలహాదారు కెఎస్ శ్రీనివాసరాజు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్, అటవీ శాఖ అదనపు కార్యదర్శి ప్రశాంతి, ఆర్అండ్‌బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీష్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాలకు ఇన్‌చార్జి మంత్రులు

7లో

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

7-4-422/1, గీత భవన్ దగ్గర, కరీంనగర్-505001
Tel. No.: 0878-2243601, 2244001, Mail Id: iob0405@iob.in

స్వాధీనతా ప్రకటన

ఏదైతే,

క్రింది సంతకందారు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా పేర్కొన్న మొత్తం చెల్లించునాటికి కాంట్రాక్చువల్ రేట్లపై తదుపరి వడ్డీ& వాయిదాలు, చార్జీలు మొ॥వాటితో **08.05.2024** నాటికి **రూ.3,91,62,534/- (రూపాయలు మూడుకోట్ల తొంభైఒక లక్షల అరవైరెండువేల ఐదువందల ముప్పైనాలుగు మాత్రమే)**లను తిరిగిచెల్లించమని **ఖాతా-1 వివరాలు 1) మెసర్స్ సిరి బ్రీడర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత/తాకట్టుదారు), ప్రతినిధియైన దీని డైరెక్టర్లు, చిరునామా 1:** కెరాఫ్ ఐనాపురంగ్రామం, చేర్యాల మండలం (ప్రస్తుతం కొమురవెల్లి మండలం) సిద్దిపేట జిల్లా, తెలంగాణరాష్ట్రం-506355. **సమోదిత చిరునామా:**59, ఓరియన్ విల్లాస్, సర్వే నెం.66/1, కొండాపూర్ చౌరస్తా, రాయదుర్గం, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500032. **2) శ్రీ. పీచర సునీల్ కుమార్ (మేనేజింగ్ డైరెక్టర్/తాకట్టుదారు/హామీదారు)**, నివాసం: నెం.59, ఓరియన్ విల్లాస్, కొండాపూర్ చౌరస్తా, రాయదుర్గం, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500032. **3) శ్రీ పీచర శ్రీహర్ష వర్ధన్, తండ్రి సురేందర్ రావు (డైరెక్టర్/హామీదారు)**, ఫ్లాట్ నెం.603, బెల్లా విస్టా, జి.కె.దెవలపర్లు, పాత అల్వాల్, అంబేద్కర్ విగ్రహం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500010. **4) శ్రీ. జోగినిపల్లి ఆదిత్య (డైరెక్టర్/హామీదారు)**, నివాసం: డోర్ నెం.7-1-534, మంకమ్మతోట, కరీంనగర్, తెలంగాణ రాష్ట్రం-505001. **5) శ్రీ పీచర సురేందర్ రావు (తనఖాదారు/ హామీదారు), తండ్రి నర్సింగరావు**, నివాసం: డి.నెం.7-1-796, మంకమ్మ తోట, కరీంనగర్, తెలంగాణ రాష్ట్రం-505001. **6) శ్రీ పి.బాలకిషన్ రావు (హామీదారు)**, నివాసం:ఇ.నెం.1-4-180, గణేష్ నగర్, సిద్దిపేట-502103. **7) శ్రీ జోగినిపెల్లి ప్రేమ్‌సాగర్ రావు (తాకట్టుదారు/హామీదారు)** తండ్రి హన్మంత రావు, నివాసం: ఇ.నెం.7-1-534, మంకమ్మ తోట, కరీంనగర్, తెలంగాణ రాష్ట్రం-505001. **8) శ్రీమతి పి.కవిత (హామీదారు)**,ఇ.నెం.59, ఓరియన్ విల్లాస్, కొండాపూర్ చౌరస్తా, రాయదుర్గం, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500032. **9) శ్రీమతి పి. సుజాత (హామీదారు)** నివాసం:7-1-796, మంకమ్మతోట, కరీంనగర్, తెలంగాణ రాష్ట్రం- 505001. **10) శ్రీమతి పి.ప్రశాంతి (హామీదారు)**, నివాసం: ఫ్లాట్‌నెం.603, బెల్లా విస్టా, జి.కె.దెవలపర్లు, పాత అల్వాల్, అంబేద్కర్ విగ్రహం దగ్గర, హైదరాబాద్, తెలంగాణరాష్ట్రం-500010. **11) శ్రీమతి పి. లక్ష్మి (హామీదారు)** నివాసం: ఇ.నెం.1-4-180, గణేష్ నగర్, సిద్దిపేట-502103లోని **రుణగ్రహీతలు/ తాకట్టుదారులు/హామీదారులను** కోరుతూ **27.05.2024 తేదినాటి డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** వారికి డిమాండ్ నోటీజు జారీచేసిన తరువాత చేసిన తిరిగిచెల్లించినవి తీసివేయుగా చెల్లింపుతేదినాటికి డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది నుండి కాంట్రాక్చువల్ రేట్లపై తదుపరి వడ్డీ& వాయిదాలు, చార్జీలు మొ॥వాటితో **31.07.2024** నాటికి **రూ.3,98,11,150/- (రూపాయలు మూడుకోట్ల తొంభైఎనిమిది లక్షల పదకొండువేల ఒకవంద యాభై మాత్రమే)**లను చెల్లించుటకులోబడి ఉంటుంది. స్వాధీనంలోకి తీసుకునే తేది నాటికి చెల్లించాల్సిన బకాయిలు **31.07.2024** నాటికి **రూ.3,98,11,150/- (రూపాయలు మూడుకోట్ల తొంభైఎనిమిది లక్షల పదకొండువేల ఒకవంద యాభై మాత్రమే)** చెల్లింపుచేయు తేది నాటికి కాంట్రాక్చువల్ రేట్లు & వాయిదాలు, చార్జీలతోతో చెల్లించాల్సి ఉంటుంది.

ఖాతా-2 వివరాలు: 1) వెంకటేశ్వర పౌల్ట్రీ ఫారం, ప్రతినిధియైన దీని యజమాని శ్రీ కట్టా గురువా రెడ్డి, తండ్రి వీర రాఘవ రెడ్డి, చిరునామా: సర్వే నెం.317/1/2/1, వల్లంపట్ల, ఇల్లంతకుంట మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-505402. **2) కట్టా గురువా రెడ్డి**, తండ్రి వీర రాఘవ రెడ్డి, చిరునామా: డోర్ నెం.2-101, వల్లంపట్ల, ఇల్లంతకుంట మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-505402. **3) కట్టా విక్రమ్ రెడ్డి**, తండ్రి కట్టా గురువా రెడ్డి చిరునామా: డోర్ నెం.2-101, వల్లంపట్ల, ఇల్లంతకుంట మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-505402 వారిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా పేర్కొన్న మొత్తం చెల్లించునాటికి కాంట్రాక్చువల్ రేట్లపై తదుపరి వడ్డీ& వాయిదాలు, చార్జీలు మొ॥వాటితో **30.04.2024** నాటికి **రూ.85,18,990/- (రూపాయలు ఎనభైఐదులక్షల పద్దెనిమిదివేల తొమ్మిది వందల తొంభై మాత్రమే)**లను తిరిగిచెల్లించమని కోరడమైనది.

ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** వారికి డిమాండ్ నోటీజు జారీచేసిన తరువాత చేసిన తిరిగిచెల్లించినవి తీసివేయుగా చెల్లింపుతేదినాటికి డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది నుండి కాంట్రాక్చువల్ రేట్లపై తదుపరి వడ్డీ& వాయిదాలు, చార్జీలు మొ॥వాటితో **31.07.2024** నాటికి **రూ.78,20,402/- (రూపాయలు డెబ్బైఎనిమిది లక్షల ఇరవైవేల నాలుగువందల రెండు మాత్రమే)**లను చెల్లించుటకు లోబడి ఉంటుంది. స్వాధీనంలోకి తీసుకునే తేది నాటికి చెల్లించాల్సిన బకాయిలు **31.07.2024** నాటికి **రూ.78,20,402/- (రూపాయలు డెబ్బైఎనిమిది లక్షల ఇరవైవేల నాలుగువందల రెండు మాత్రమే)** చెల్లింపుచేయు తేది నాటికి కాంట్రాక్చువల్ రేట్లు & వాయిదాలు, చార్జీలతోతో చెల్లించాల్సి ఉంటుంది.

(1) రుణగ్రహీతలు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని **8 ఆగస్టు, 2024**న స్వాధీనంలోకి తీసుకున్నారు.

(2) సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి వారికి అందుబాటులోడున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8)నియమాల క్రింద రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

తాకట్టుపెట్టిన స్థిరాస్తుల వివరణ:

ఆస్తి-1: శ్రీ పీచర సురేందర్ రావు పేరు, తండ్రి నర్సింగరావు వారి పేరునగల శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్, కొంపల్లిగ్రామం, దుండిగల్ గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని 1901 చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నెం.177/బి & 178/సిలోని నివాసిత ఓపెన్ ఫ్లాట్ నెంబర్లు 19, 20, 21 & 22 మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి స్థలం, **దక్షిణం:** ఫ్లాట్ నెం.18 & 23, **తూర్పు:** 20 అ.ల వెడల్పు రోడ్డు, **పడమర:** 30అ.ల వెడల్పు రోడ్డు (ఇప్పటికే 20' మరియు ప్రతిపాదించిన 10').

ఆస్తి-2: శ్రీ పీచర సునీల్ కుమార్, తండ్రి సురేందర్ రావు వారిపేరునగల సిరి ప్రాజెక్ట్, లాల్‌గిడి మలక్‌పేట్ గ్రామం, శామీర్‌పేట్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని 540చ.గ.లు (270+270) విస్తీర్ణపు ఫ్లాట్ నెం.లు 4 మరియు 5 కలిగిన సర్వే నెం.674/సి & 675/బిలోని నివాసిత ఖాళీ స్థలం. **సరిహద్దులు: ఉత్తరం:** 40 అ.ల రోడ్డు, **దక్షిణం:** పి.సునీల్ కుమార్ భూమి, **తూర్పు:** ఫ్లాట్ నెం.3, **పడమర:** 40 అ.ల వెడల్పు రోడ్డు

ఆస్తి-3: మెసర్స్ సిరి బ్రీడర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధియైన దీని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పీచర సునీల్ కుమార్ వారి పేరునగల అయినపురం గ్రామం, చేర్యాల మండలం (ప్రస్తుతం కొమురవెల్లి మండలం), సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.770/ఎ, 773/ఏ, 771/ఏ & 772/ఏ లోగల ఎకరాలు 7.26 గుంటలు లేదా 7.65 ఎకరాల పూర్తి విస్తీర్ణపు భూమిలో నిర్మించిన ప్లాంట్ & మెషినరీతపాటుగా పూర్తి నిర్మాణం, 24192 చ.అ.ల లేయర్ షెడ్-1, 24192 చ.అ.ల లేయర్ షెడ్-2, 24192 చ.అ.ల లేయర్ షెడ్-3, 24684చ.అ.ల లేయర్ షెడ్-4, గ్రోవర్ షెడ్ 16800 చ.అ.ల, బ్రూడర్ షెడ్ 9500 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ (గుడ్లు నిల్వ) 600 చ.అ.ల, మొదటి అంతస్తు (ఆఫీసు) 600 చ.అ.ల, సూపర్‌వైజర్ రూమ్-1- 2016 చ.అ.లు, లేబర్ రూమ్-1 2604 చ.అ.లు, 110 చ.అ.ల జనరేటర్ రూమ్, 8525 చ.అ.ల గోడౌన్ షెడ్, 600చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ (కోల్డ్ స్టోరేజ్), 600చ.అ.ల మొదటి అంతస్తు (స్లాబ్), 1440చ.అ.ల లేబర్ రూమ్-2 960 చ.అ.లవరండా-1, సూపర్‌వైజర్ గది 997చ.అ.లు, 684 చ.అ.ల వరండా-2 ప్లింత్ ఏరియా కలిగియున్న బ్రీడర్ ఫామ్ యూనిట్ ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: **ఉత్తరం:** ఎం.నర్సయ్య భూమి, **దక్షిణం:** పి.సురేందర్ రావు భూమి, **తూర్పు:** రోడ్డు, **పడమర:** పి.బాలయ్య భూమి.

ఆస్తి-4: మెసర్స్ సిరి బ్రీడర్స్, ప్రతినిధియైన దీని డైరెక్టర్ శ్రీ పీచర సునీల్ కుమార్ తండ్రి సురేందర్ రావు వారిపేరునగల దాచారం గ్రామం, బెజ్జంకి మండలం, సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం,లోని సర్వే నెం.195/ఏ లోని 26 గుంటలు లేదా 0.65 ఎకరాల వ్యవసాయ మరియు మెట్ట భూమి మరియు ఎక 6.58 (ఎక 6.23 గుంటల) పూర్తి విస్తీర్ణపు స్థలంలో నిర్మించిన బాయిలర్ షెడ్ (5 నెం.లు) 54646.0చ.అ.లు, ఆఫీస్ రూమ్-650చ.అ.లు, లేబర్ రూమ్-924చ.అ.లయొక్క ప్లింత్ ఏరియా కలిగియున్న పౌల్ట్రీ(బ్రాయిలర్) ఫామ్ యూనిట్. ఎక **6.23 గుంటల భూమికి సరిహద్దులు: ఉత్తరం:** లేన్ మరియు పి.గోపాల కిషన్ రావు భూమి, **దక్షిణం:** లేన్ మరియు ఇతరుల భూమి, **తూర్పు:** తాళ్ల రాజయ్య భూమి, **పడమర:** వీరాపూర్ నుండి దాచారం మెయిన్ రోడ్డు.ఎక **0.26 గుంటల భూమి యొక్క మెట్ట భూమికి సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** వెండి లేన్, **తూర్పు:** తాళ్ల రాజయ్య యొక్క వ్యవసాయ భూమి, **పడమర:** వెండి భూమి

ఆస్తి-5: మెసర్స్ సిరి బ్రీడర్స్, ప్రతినిధియైన దీని డైరెక్టర్ శ్రీ.పీచర సునీల్ కుమార్ తండ్రి సురేందర్ రావు వారి పేరునగల దాచారం గ్రామం, బెజ్జంకి మండలం, సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.129లోని ఎక 5.90 (ఎక 5.36 గుంటల) పూర్తి విస్తీర్ణపు భూమిలో నిర్మించిన/ ప్రస్తుతమున్న 8700 చ.అ.ల గోడౌన్, 710 చ.అ.ల ఆఫీస్ రూమ్, 7905 చ.అ.ల షెడ్-1, 8896చ.అ.ల షెడ్-2, 7554 చ.అ.ల షెడ్-3, 7474 చ.అ.ల షెడ్-4, 7123 చ.అ.ల షెడ్-5, 674చ.అ.ల టిన్‌షెడ్ మరియు 924 చ.అ.ల లేబర్ రూమ్ యొక్క ప్లింత్ ఏరియా కలిగియున్న పౌల్ట్రీ ఫామ్ యూనిట్ మొత్తంభాగం. **సరిహద్దులు: ఉత్తరం:** వెండర్ వ్యవసాయ భూమి, **దక్షిణం:** ఎరుమల్ల ఓదయ్య వ్యవసాయ భూమి, **తూర్పు:** దాచారం నుండి వీరాపూర్ రోడ్డు, **పడమర:** సర్వే నెం.124లోని ఇతరుల భూమి.

ఆస్తి-6: వెల్లంపట్ల గ్రామం, ఎల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వేనెం.317/1/2 లోని 2 పౌల్ట్రీ షెడ్స్ & 2 లేబర్ షెడ్లతోసహా ఎక 3.33 గుంటల విస్తీర్ణపు వ్యవసాయేతర భూమి (నాల కన్వర్టెడ్) మొత్తం భాగం, దీని **సరిహద్దులు: ఉత్తరం:** ఆసర్ల రాజయ్య భూమి, **దక్షిణం:** విక్రమ్ రెడ్డి భూమి, **తూర్పు:** కెనాల్ మరియు వే మార్గం, **పడమర:** కొండకొప్పుల కొమురవ్వ, భర్త బాలయ్య దారి.

తేది: 08-08-2024
ప్రదేశం: కరీంనగర్

అధీకృత అధికారి,
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

NATURITE AGRO PRODUCTS LIMITED

CIN: L01119TG1990PLC011554
Sy. No 711-713, Lagadi Malakpet(V), Shamirpet(M), RR Dist, Telangana-500078, India
30 జూన్, 2024తో ముగిసిన మొదటి త్రైమాసికం కొరకు
ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు
సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1) (బి)

(రూ॥ లక్షలలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	226.91	200.86	197.37	952.96
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	9.87	297.04	(127.71)	36.58
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	9.87	297.04	(127.71)	36.58
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	9.44	296.95	(128.26)	34.86
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాల వ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	9.44	296.95	(128.26)	34.86
6	ఈక్విటీ వాటా మూలధనం	529.60	529.60	529.60	529.60
7	ఇతర ఈక్విటీ	-	-	-	786.54
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/-ల చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)- 1. బేసిక్:	0.18	5.61	(2.42)	0.66
	2. డైల్యూటెడ్:	0.18	5.61	(2.42)	0.66

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్లపై అందుబాటులో ఉన్నాయి.

For Naturite Agro Products Limited
సం/-
వల్లభ్ రెడ్డి గడ్డం
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12-08-2024

INNOCORP LIMITED

8-2-269/C/100, SAGAR SOCIETY, BEHIND SBI KOHINOOR BRANCH, ROAD NO-2, BANJARA HILLS, HYDERABAD, TELANGANA-500034, INDIA.
30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు
ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు
సెబి (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1) (బి)

(మొత్తం రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	-	1.21	-	1.21
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(6.22)	(4.10)	(10.48)	(26.62)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(6.22)	(4.10)	(10.48)	(26.62)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(6.10)	(3.59)	(10.48)	(26.49)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(6.10)	(3.59)	(10.48)	(26.49)
6	ఈక్విటీ వాటా మూలధనం	794.14	794.14	794.14	794.14
7	ఇతర ఈక్విటీ (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	-524.94
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) ఎ) బేసిక్:	(0.08)	(0.05)	(0.13)	(0.33)
	బి) డైల్యూటెడ్:	(0.08)	(0.05)	(0.13)	(0.33)

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక ఆర్థిక ఫలితాలకు సంబంధించిన పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్స్ మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

For Innocorp Limited
సం/-
లక్ష్మీ వివివి గారపాటి
మేనేజింగ్ డైరెక్టర్ (DIN:00394662)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12-08-2024

VIJAYA DIAGNOSTIC CENTRE LIMITED

CIN: L85195TG2002PLC039075
Regd. Off.: 6-3-883/F, FPA Building, Near Topaz Building, Punjagutta, Hyderabad-500082, Telangana, India.
Phone: +91- 40 – 23420411/12 Website: www.vijayadiagnostic.com, mail id: ir@vijayadiagnostic.in

వాటాదారులకు వీడియో కాన్ఫరెన్స్ (విసి)/ దృశ్య శ్రవణ మాధ్యమాల (ఓఎవిఎం) నిర్వహించనున్న 22వ వార్షిక సర్వసభ్య సమావేశానికి సంబంధించిన సమాచారం

1) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా విజయా డయోగ్నస్టిక్ సెంటర్ లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క వాటాదారుల యొక్క 22వ (ఇరవై రెండవ) వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజీఎం") వీడియో కాన్ఫరెన్స్/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ("విసి/ఓఎవిఎం") ద్వారా **శుక్రవారం, సెప్టెంబర్, 06, 2024 తేదీన ఉదయం గం.11-30 (ఐఎస్‌టి)** కంపెనీల చట్టంలోని మరియు ఇతర వర్తింపదగిన నిబంధనల ప్రకారం నిర్వహించబడును. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ మేనేజ్‌మెంట్)రెగ్యులేషన్స్, 2015 మరియు దీనితో పాటుగా చదవదగిన వర్తింపదగిన కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేసిన సర్క్యులర్స్ ("ఎంసిఏ") మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబి) ద్వారా జారీ చేయబడిన జనరల్ సర్క్యులర్స్‌కు అనుగుణంగా వాడ్యు నిర్వహణలో భాగంగా 22వ ఏజీఎం నిర్వహించబడును.

2) ఏజీఎం యొక్క నోటీసు మరియు 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదిక మరియు ఇతర డాక్యుమెంట్లను రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్టీఏ) వద్ద రిజిస్టర్ అయినటువంటి సభ్యుల యొక్క ఇ-మెయిల్ ఐడీలకు ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా పంపడం జరుగుతుంది. పైన పేర్కొన్న నోటీసు మరియు వార్షిక నివేదిక కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://www.vijayadiagnostic.com/investors/annual-reports వద్ద మరియు కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("కెఫిన్‌టెక్") యొక్క వెబ్‌సైట్ https://evoting.kfintech.comవద్ద మరియు స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్స్ అనగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ www.nseindia.comవద్ద బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.comవద్ద అందుబాటులో ఉన్నది.

3) సభ్యులంతా విసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎంలో పాల్గొనవచ్చును. ఏజిఎంలో పాల్గొనేందుకు అనుసరించాల్సిన పద్ధతులు మరియు రిమోట్ ఇ-ఓటింగ్‌లో పాల్గొనేందుకు సూచనలు లేదా ఏజిఎం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ నమోదు కోసం అనుసరించాల్సిన పద్ధతులు నోటీసులో పేర్కొనబడినవి. సదరు యాక్ట్‌లోని సెక్షన్ 103 ప్రకారం విసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎంకు హాజరయ్యే సభ్యులంతా కోరమ్ నిర్వహణ నిమిత్తం రెకన్ చేయబడతారు.

4) ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ నమోదు చేసే విధానం (రిమోట్ ఇ-ఓటింగ్) మరియు ఏజిఎం కొనసాగుతున్న సమయంలో ఓటింగ్ నిర్వహణ విధానాన్ని కెఫిన్ టెక్నాలజీ ద్వారా నిర్వహించబడును. ఓటింగ్ నమోదుకు సంబంధించిన వివరణాత్మక విధానం ఏజిఎంలో పేర్కొనబడింది.

5) ఒకవేళ మీ యొక్క ఇ-మెయిల్ ఐడి కంపెనీ/ ఆర్టీఏ/డిపాజిటరీల వద్ద రిజిస్టర్ చేయబడి ఉన్నట్లయితే, ఇ-ఓటింగ్‌కు అవసరమైన లాగిన్ క్రెడెన్షియల్స్ రిజిస్టర్డ్ ఇ-మెయిల్ ఐడీకి పంపడం జరుగుతుంది. అవే లాగిన్ క్రెడెన్షియల్స్‌ను విసి/ఓఏవిఎం ద్వారా ఏజిఎం కొనసాగుతున్న సమయంలో ఉపయోగించవచ్చును.

6) ఒకవేళ సభ్యుల యొక్క ఇ-మెయిల్ అడ్రస్ రిజిస్టర్ చేయబడిలేకపోయినట్లయితే/ కంపెనీ/ కెఫిన్‌టెక్/డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద అప్డేట్ చేయబడిలేకపోయి ఉన్నట్లయితే దయచేసి దిగువ పద్ధతులను అనుసరించి లాగిన్ క్రెడెన్షియల్స్‌ను పొందవచ్చును.

ఎ) భౌతిక రూపంలో కంపెనీలో వాటాలను కల్గివున్న సభ్యులు మరియు కంపెనీ వద్ద ఎవరైతే తమ యొక్క ఇ-మెయిల్ అడ్రస్లను రిజిస్టర్ చేసుకోలేదో వారంతా కంపెనీ యొక్క ఆర్టీఏ అయినటువంటి కెఫిన్‌టెక్ వారిని సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలి/అప్డేట్ చేసుకోవాలి, ఈక్రమంలో ఫోలియో నెంబర్‌ను స్వీయ ధ్రువీకరణ ఇచ్చిన పాన్ కార్డును einward.ris@kfintech.com వద్ద అటాచ్ చేయాల్సి ఉంటుంది.

బి) ఒకవేళ సభ్యులు డీమెటీరియలైజ్ రూపంలో వాటాలను కల్గివున్నట్లయితే వారంతా సంబంధిత డిపాజిటరీల వద్ద (డిపిస్) అనగా ఎక్కడయితే డీమాట్ ఖాతాలను కల్గివున్నారో వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను రిజిస్టర్ చేసుకోవాలి/అప్డేట్ చేసుకోవాలి.

సి) సమగ్ర పరిశీలన అనంతరం, కెఫిన్‌టెక్ వారు ఇ-ఓటింగ్‌కు సంబంధించిన లాగిన్ క్రెడెన్షియల్స్‌ను రిజిస్టర్డ్ ఇ-మెయిల్ చిరునామాలకు పంపిస్తారు.

7) వాటాదారులంతా గమనించాల్సిన విషయం ఏమిటంటే బోర్డు ఆఫ్ డైరెక్టర్లు 08,మే,2024 తేదీన నిర్వహించిన వారి యొక్క సమావేశంలో 100శాతం డివిడెండ్‌ను (నూరు శాతం) (అనగా ఒక్క రూపాయి) ముఖ విలువ రూ.1 ఉన్న ఈక్విటీ వాటాపై (ఒక్క రూపాయి మాత్రమే) 31, మార్చి,2024 తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏజిఎం కొనసాగుతున్న సమయంలో వాటాదారుల యొక్క సమ్మతి కోసం ఉంచబడింది.

8) కంపెనీ వారు **శుక్రవారం, 30,ఆగస్టు,2024** తేదీని రికార్డు తేదీగా ఏజిఎం నిర్వహణ నిమిత్తం మరియు 31,మార్చి,2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరం యొక్క సభ్యుల నిర్ధారణ కోసం ఏర్పాటు చేయబడింది. ఒకవేళ డివిడెండ్ సమావేశం కొనసాగుతున్న క్రమంలో నిర్ధారణ జరిగినట్లయితే, కంపెనీ యొక్క రిజిస్టర్‌లో రికార్డు తేదీ నాటికి ఉన్న సభ్యులకు చెల్లించబడును. ఒకవేళ డీమెటీరియలైజ్ రూపంలో వాటాలు ఉన్నట్లయితే, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ వారి ద్వారా ఇవ్వబడిన లబ్ధిదారులైన యజమానులకు ఇవ్వబడును. ఒకవేళ ఈక్విటీ వాటాలకు అనుగుణంగా సమావేశంలో డివిడెండ్ నిర్ధారణ జరిగినట్లయితే, సమావేశం తేదీ నుంచి 30రోజుల్లోపు ఈక్విటీ వాటాలపై డివిడెండ్ చెల్లించబడును/డిస్పాచ్ చేయబడును.

9) ఒకవేళ సమావేశం కొనసాగుతున్న సమయంలో డివిడెండ్‌పై ఆమోదం లభించినట్లయితే, బ్యాంక్ ఖాతాలను అప్డేట్ చేసుకున్న వాటాదారులందరికీ ఆన్‌లైన్ విధానంలో ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా కంపెనీ యొక్క ఆర్టీఏ/డీపీస్ ద్వారా చెల్లించబడును. వాటాదారులు ఎవరైతే వారి యొక్క బ్యాంక్ వివరాలను అప్డేట్ చేసుకోలేదో వారంతా డివిడెండ్ వారంట్లు/డిమాండ్ డ్రాఫ్ట్స్/చెక్కులను రిజిస్టర్డ్ చిరునామాలకు పంపబడును. ఒకవేళ డివిడెండ్‌ను పొందేందుకు ఆలస్యం అయినట్లయితే వారి యొక్క బ్యాంక్ ఖాతాలో పేఅవుట్ తేదీ నాటికి నేరుగా జమచేయబడును, వాటాదారులంతా వారి యొక్క బ్యాంక్ వివరాలను అప్డేట్ చేసుకోవాలి (బ్యాంక్ పేరు మరియు బ్రాంచ్, బ్యాంక్ ఖాతా నెంబర్, 9 అంకెల ఎంఐసిఆర్ నెంబర్, 11 అంకెల ఐఎఫ్ఎస్‌సి కోడ్ మరియు ఖాతా స్వభావం) దీనితో పాటుగా వాటాదారుల పేరిట కెఫిన్ టెక్నాలజీతో ఉన్న క్యాన్సిల్ చేయబడిన చెక్కును సమర్పించాలి, ఒకవేళ వాటాలు భౌతిక రూపంలో ఉన్నట్లయితే మరియు సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద ఎలక్ట్రానిక్ రూపంలో వాటాలు ఉన్నట్లయితే పైన పేర్కొన్న సూచనలు పాటించాలి.

10) డీమెటీరియలైజ్ రూపంలో వాటాలను కల్గివున్న సభ్యులంతా వారి యొక్క బ్యాంక్ వివరాలు, ఇసిఎస్ మ్యాండెట్స్, ఇ-మెయిల్ చిరునామాలు, నామినేషన్లు, పవర్ ఆఫ్ అటార్నీ, చిరునామా మార్పు, పేరు తదితరమైన వాటిని డీపీల వద్ద మార్పించుకోవాలి, ఈక్రమంలో కంపెనీ లేదా ఆర్టీఏని సంప్రదించకూడదు. డీపీలు మార్చిన వివరాలు కంపెనీ/ఆర్టీఏ వద్ద వాటంతట అవే ప్రభావితం చూపబడును. భౌతిక రూపంలో వాటాలను కల్గివున్న సభ్యులంతా అలాంటి మార్పులన్నింటిని వెంటనే తెలియజేయాల్సి ఉంటుంది.

నిర్ణీత కాలపరిమితిలో 22వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క నోటీసును వాటాదారులందరికీ వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలకు పంపించడం జరుగుతుంది.

For Vijaya Diagnostic Centre Limited
సం/-
హన్స్‌రాజ్ సింగ్
కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ అధికారి
M. No. F11438

ప్రదేశం: హైదరాబాద్
తేది:13, ఆగస్టు,2024

గోళ్ల రాధాకృష్ణమూర్తి సతీమణి ఝాన్సీ కన్నుమూత

- నేడు హైదరాబాద్‌లో అంత్యక్రియలు
- పలువురి సంతాపం



(ఫైల్)

నవతెలంగాణ -హైదరాబాద్ బ్యూరో

కమ్యూనిస్టు నాయకులు, ప్రజాశక్తి మాజీ జనరల్ మేనేజరు, కీ.శే. గోళ్ల రాధాకృష్ణ మూర్తి (జిఆర్‌కె) సతీమణి, ఉత్తమ ఉపాధ్యాయురాలు గోళ్ల ఝాన్సీ (91) మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని వారి చిన్న కుమారుని ఇంట్లో కన్నుమూశారు. ఆమె భౌతిక కాయానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాధాకృష్ణమూర్తి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, విశాలాంధ్ర జనరల్ మేనేజరుగా, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ చీలిపోయాక జనశక్తి, ప్రజాశక్తి జనరల్ మేనేజరుగా పనిచేశారు. జిఆర్‌కెను డిటెన్యూగా జైలులో ఉంచి చిత్ర హింసలు పెట్టారు. చనిపోతారని నిర్ణయించుకుని మెడికల్ పెరోల్‌పై ఆయనను విడుదలజేశారు. అటువంటి క్లిష్ట సమయంలో కూడా పార్టీ జెండాను అంటిపెట్టుకుని భర్త అడుగుజాడల్లో నిలిచారు. బీఏ బీఈడీ చదివి గుంటూరు జిల్లా డీఈవోగా పనిచేసిన ఆమె జిఆర్‌కెతో వివాహం తరువాత తృణప్రాయంగా ఆ ఉద్యోగాన్ని వదిలి, విజయవాడ వచ్చారు. విజయవాడ మాంటిస్సోరి స్కూలు ఉపాధ్యాయురాలిగా ప్రారంభించి, ప్రిన్సిపాల్ అయ్యారు.

ఆమె మృతికి ప్రజాశక్తి ఎడిటర్ బి తులసీదాస్, చీఫ్ జనరల్ మేనేజరు వై అచ్యుత రావు, నవతెలంగాణ ఎడిటర్ సుధాభాస్కర్, సీజీఎం కె.ప్రభాకర్, యూటీఎఫ్ ఏపీ నాయకులు ఎస్ వెంకటేశ్వర్లు, ఎంబి విజ్ఞాన కేంద్రం బాధ్యులు పిన్నమనేని మురళీకృష్ణ తదితరులు సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జిఆర్‌కె,ఝాన్సీ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు గోళ్ల నారాయణరావు సాహితీ వేత్త, మరో కుమారుడు భాస్కర్ వైద్యులు, ఇంకొక కుమారుడు అజయ్ ఎయిర్‌ఫోర్స్ గ్రూపు కెప్టెన్‌గా పనిచేస్తున్నారు.

KABSONS INDUSTRIES LIMITED

CIN-L23209TG1993PLC014458
NEW REGD. OFFICE : MADHUW VIHAR, 2ND FLOOR, PLOT NO.17, 8-2-293/82/C/17, JUBILEE HILLS, ROAD NO.7, HYDERABAD - 500 033 (Telangana) Tel: 040-23554970, E-mail: operationslpg@gmail.com
Grievance redressal division E-mail: kilshareholders@gmail.com, website: www.kabsons.co.in

EXTRACT OF THE STANDALONE UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30TH JUNE, 2024

Rs. In Lacs

PARTICULARS	Quarter ended 30.06.2024 Unaudited	Quarter ended 31.03.2024 Audited	Quarter ended 30.06.2023 Unaudited	Year ended 31.03.2024 Audited
Total Income from operations (net)	927.72	973.23	532.76	2848.34
Net Profit / (Loss) for the period before tax, Exceptional and/or Extraordinary items.	57.63	96.43	42.84	244.78
Net Profit / (Loss) for the period before tax after Exceptional and/or Extraordinary items.	57.63	96.31	42.84	260.62
Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items).	57.63	83.96	55.18	260.57
Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and other Comprehensive income (after tax)]	0	0	0	0
Paid-up equity share capital (Face Value of Rs. 10/- each)	1746.3	1746.3	1746.3	1746.3
Other Equity as shown in BS	(501.14)	(558.78)	(776.51)	(558.78)
Earnings Per Share (of Rs. 10/- each) - (for continuing and discontinued operations)				
Basic (in Rs.) :	0.33	0.48	0.32	1.49
Diluted (in Rs.) :	0.33	0.48	0.32	1.49

NOTE:

1. The above results have been reviewed by the audit committee and approved by the Board of Directors at their meeting held on Tuesday, 13th August 2024. The statutory auditors of the Company performed Limited Review and have issued a Limited Review report on the above results
2. Considering the operations of the company , only small number of employees, are employed and In view of this the requirements of Ind AS-19 Employee Benefits in respect of gratuity could not be complied with. However provision for gratuity as required under Payment of Gratuity Act has been provided for and is being paid as and when the liability arises.
3. Current Tax: No provision for tax is required due to unabsorbed depreciation. MAT provision u/s 115JB are not applicable since the company opted for section 115BAA rates of Income Tax.
4. The above is an extract of the detailed format of Unaudited Financial Results for the quarter ended 30th June, 2024 filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Un-Audited Financial Results are available on the Stock Exchange website (www.bseindia.com) and on the Company's website (www.kabsons.co.iin)

For Kabsons Industries Limited
Sd/-
(RAJIV KABRA)
Managing Director
DIN:00038605

Place:Hyderabad
Date:13.08.2024

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినకారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీలలో లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి ఉంటుందని తెలియజేయునైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	మురళి చందనోలు/ సూతలపాటి నాగలక్ష్మి/ LBHYD00005552990	కిష్టారెడ్డిపేట్ గ్రామం, అమీన్‌పూర్ మండలం, సంగారెడ్డి జిల్లా. టి.ఎస్.కింద జి.పి. కిష్టారెడ్డిపేట్, అమీన్‌పూర్ మండలం, జెడ్‌పిపి సంగారెడ్డి, సంగారెడ్డిలో జిల్లా రిజిస్ట్రార్ సబ్-జిల్లా, సంగారెడ్డి పరిధిలోని ఆర్‌సిసితో కవరుచేసిన రూఫ్ (ఉమ్మడి ఏరియాలు, కార్ పార్కింగ్ ఏరియాతోకలిపి) 1100చ.అ.ల నిర్మితమైన ఏరియాతో (పూర్తి ఏరియా 6821చ.గ.లు లేదా 5702.35 చ.గ.ల నుండి) 48.88చ.గ.లు లేదా 40.86చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతో సర్వే నెం.134/60 లోని 'శ్రీ అయ్యప్ప సాయిరాం రెసిడెన్సీ'గా తెలిసిన బి-బ్లాక్ (రెండవ అంతస్తులోని) ఫ్లాట్ నెం.209 మొత్తం మరియు సరిహద్దులు: పూర్తి ఆస్తికి సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం.158& 159లోని స్థలం, దక్షిణం: సర్వే నెం.135 &136 లోని స్థం, తూర్పు: 40' వెడల్పాటి రోడ్, పడమర: సర్వే నెం.5.147 నుండి 157 లోని స్థలం. ఫ్లాట్ కోసం సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.210, దక్షిణం: ఫ్లాట్ నెం.208, తూర్పు: 7' కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయ స్వాధీనతా: 08.08.2024	30/03/2024 Rs. 32,58,717.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: ఆగస్టు 14, 2024
ప్రదేశం: హైదరాబాద్ (మెదక్)

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

SURYALAKSHMI COTTON MILLS LIMITED

SURYALAKSHMI CIN - L17120TG1962PLC000923
Regd. office : Surya Towers, 6th Floor, 105 S.P Road, Secunderabad - 500003.
Ph.:040-27819856 / 27885200 email : slcmltd@suryalakshmi.com; website : www.suryalakshmi.com.

30.06.2024తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(అంకెలు రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-06-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31-03-2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంబంధిత త్రైమాసికం 30-06-2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	16020.55	78583.45	17581.84
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (+)/నష్టం(-) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	56.33	990.16	139.71
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	56.33	622.42	139.71
4	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం(+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	42.54	360.75	109.41
5	నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం(+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	0.00	0.00	0.00
6	కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం(+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	42.54	360.75	109.41
7	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	32.82	302.19	102.33
8	చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (ముఖ విలువ- రూ. 10)	1880.53	1880.53	1880.53
9	రిజర్వులు (గత అకౌంటింగ్ సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)		24547.37	
10	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) రూ.లో			
	(ఎ) కొనసాగుతున్న ఆపరేషన్ల కొరకు	0.23	1.92	0.58
	(బి) నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు (బేసిక్)	-	-	-
	(సి) కొనసాగుతున్న& నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు (బేసిక్)	0.23	1.92	0.58

గమనికలు:

1) 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13 ఆగస్టు, 2024న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి మరియు చట్టబద్ధమైన ఆడిటర్లు ఆర్థిక ఫలితాలపై మార్పులులేని అభిప్రాయాన్ని జారీచేశారు.

2) సెబీ (లిస్టింగ్ అండ్ అధర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీతో దాఖలుచేయబడిన త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక సమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీ వెబ్‌సైట్లు: www.nseindia.com, www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suryalakshmi.com పై అందుబాటులో ఉన్నాయి.

బోర్డు డైరెక్టర్ల తరఫున మరియు కొరకు

పారితోష్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది : 13-08-2024



గుజరాత్‌లో టీచింగ్ స్కామ్

ఉపాధ్యాయులు యూఎస్, కెనడాల్లో

- జీతం వారి ఖాతాల్లో
- ఒకరికి బదులుగా మరొకరు బోధన

అహ్మదాబాద్: గుజరాత్‌కు చెందిన భావనా పటేల్ ప్రభుత్వ రికార్డుల ప్రకారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు. కానీ ఆమె యూఎస్‌లో నివసిస్తోంది. ఉపాధ్యాయురాలిగా తన విధులను నిర్వహించకుండానే నెలవారీ వేతనం ఆమె ఖాతాలో పడుతున్నది. పేరోల్‌లో ఉన్నవారికి బదులుగా ప్రాక్సీలు సేవలందిస్తున్నట్టు గుర్తించిన అలాంటి కొన్ని కేసులు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. రికార్డుల ప్రకారం.. భావనా పటేల్ బనస్కాంత ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. ఆమె దంతా తాలూకాలోని పంచా గ్రామానికి చెందిన వ్యక్తి. అమెరికాలో ఉంటూ ఏడాదికోసారి దీపావళి సందర్భంగా గ్రామాన్ని సందర్శించే సమయంలో ఆమెకు నెలవారీ జీతం ప్రతి నెలా ఖాతాలో జమవుతున్నట్టు వెలుగులోకి వచ్చింది. పాఠశాల తాత్కాలిక ప్రధానోపాధ్యాయుడు జిల్లా ప్రాథమిక విద్యాశాఖాధికారి, విద్యాశాఖ, విద్యాశాఖ మంత్రిని లిఖితపూర్వకంగా అప్రమత్తం చేయటంతో భావనా పటేల్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. దీనిపై స్పందించిన విద్యాశాఖ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. విద్యాశాఖ సహాయ మంత్రి ప్రఫుల్ల పన్సేరియా ఈ కేసుపై మాట్లాడుతూ.. "ఈ ఏడాది జనవరి 1 నుంచి విదేశాలలో నివసిస్తున్న ఉపాధ్యాయుని జీతం పంపిణీ చేయబడలేదు. ఉపాధ్యాయుడు అడపాదడపా సెలవులో ఉన్నారు. పరిస్థితిని సమీక్షించటానికి, తగిన చర్యలు తీసుకోవడానికి విచారణ నిర్వహించ బడుతున్నది" అని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి మంత్రి రిషికేష్ పటేల్ మాట్లాడుతూ.. పాస్‌పోర్ట్ కార్యాలయ రికార్డుల నుంచి హాజరు పత్రాల వరకు అన్నింటినీ పరిశీలిస్తామనీ, సమగ్ర విచారణ జరుపుతామని తెలిపారు. ఈ అంశం పూర్తి పారదర్శకంగా ఉంటుందనీ, సమగ్ర విచారణ జరుపుతామని చెప్పారు.కాగా, దాంతా తాలూకాలో ఈ కేసు వెల్లడైన తర్వాత కపద్వంజ్, వావ్ తాలూకాలలో రెండు అదనపు కేసులు బయటపడ్డాయి.

కపద్వంజ్‌లోని వాటా శివపురా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు ఆశిష్ పటేల్, వావ్‌లోని ఉచ్చా గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు దర్శన్ పటేల్ ఇద్దరూ చాలా కాలం పాటు విధులకు హాజరుకావడం లేదు. ఇద్దరూ తమ నెలవారీ జీతాలు తీసుకుంటున్నారు. ఆశిష్ పటేల్ స్థానంలో విజయ్ అనే వేరొక(ప్రాక్సీ) టీచర్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నట్టు వెలుగులోకి వచ్చింది. కాగా, మీడియా ప్రతినిధులు పాఠశాలకు వెళ్లటంతో విజయ్ అక్కడి నుంచి పారిపోయాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్జున్ రాథోడ్ పరిస్థితి గురించి తెలియదని చెప్పటం గమనార్హం. విషయం తెలుసుకున్న కపద్వాంజ్ తాలూకా అభివద్ధి అధికారి మహిపత్ చౌహాన్ సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విశ్వసనీయతకు విఘాతం



(మొదటిపేజీ తరువాయి)

సిద్ధపడకుంటే ఒత్తిడి పెరుగుతుందే తప్ప తగ్గదు. పెట్టుబడులకు కేంద్రంగా మన దేశానికి ఉన్న విశ్వసనీయత దెబ్బతిని, మదుపరుల మనసు గాయపడే ప్రమాదం కూడా ఉంది.

అన్నీ అనుమానాలే

ట్రిడెంట్ ట్రస్ట్ కంపెనీతో మాధబి బచ్ సంబంధాలు వింతగా ఉన్నాయి. తమ దంపతుల పేరుతో ఉన్న జాయింట్ అకౌంట్‌ను తన పేరిట మార్చాలని కోరుతూ మాధబి భర్త ధావల్ బచ్ ఓ లేఖ రాశారు. అయినప్పటికీ ఆ ఖాతాలో రిజిస్టర్ చేసిన ఈ-మెయిల్ మాధబి బచ్‌దే కావడం విశేషం. పెట్టుబడుల వివరాలన్నీ దానికే వచ్చాయి. ధావల్ వాటాలను రిడంప్షన్ చేయాలంటూ 2018లో మాధబి తన ఈ-మెయిల్ నుండి ఎందుకు అభ్యర్థన పంపారు? ఈ-మెయిల్‌ను ఎందుకు మార్చలేదు? అరోగా పేరిట ఉన్న రెండు వేర్వేరు కన్సల్టెన్సీ కంపెనీల్లో తమకు వాటాలు ఉన్నాయని మాధబి బచ్, ధావల్ బచ్ ధృవీకరించారు. అరోగా పార్ట్‌నర్స్ సింగపూర్‌లోని తన వాటాలన్నింటినీ 2022 మార్చిలో భర్తకు బదిలీ చేశానని మాధబి చెప్పారు. సెబీ ఛైర్‌పర్సన్‌గా రెండోసారి నియమితురాలైన రెండు వారాలకు ఇది జరిగింది. మన దేశంలో నమోదైన అరోగా అడ్వయిజరీ ప్రయివేట్ లిమిటెడ్‌లో మాధబికి 99 శాతం వాటాలు ఉన్నాయి. 2017లో మాధబి సెబీ ఛైర్‌పర్సన్‌గా నియమితురాలైన వెంటనే ఆ రెండు సంస్థలు మూతపడ్డాయని దంపతులు తెలిపారు. అయితే హిండెన్‌బర్గ్ నివేదిక ప్రకారం మన దేశంలో నమోదైన కంపెనీ ఇప్పటికీ మనుగడలోనే ఉంది. దాని ద్వారా ఆదాయం కూడా లభిస్తోంది.

న్యాయ విచారణ అనివార్యం

మాధబి దంపతుల కథనం ప్రకారం...యునిలివర్ నుండి పదవీవిరమణ చేసిన తర్వాత ఈ కంపెనీల ద్వారా ధావల్ బచ్ తన సొంత కన్సల్టెన్సీ సేవలను ప్రారంభించారు. అరోగా ఇండియా మూతపడలేదని ఈ ప్రకటన ధృవీకరిస్తోంది. అయితే సెబీ నియంత్రణలో ఉండే సంస్థలు ఈ కంపెనీల క్లయింట్లుగా ఉన్నాయా లేవా అన్నది మాత్రం తెలియడం లేదు. తన భర్త నడిపే కన్సల్టెన్సీలో సెబీ ఛైర్‌పర్సన్ మాధబికి 99 శాతం వాటాలు ఉన్నాయన్నది మాత్రం సుస్పష్టం. మాధబి, ఆమె భర్తకు సంబంధించిన పెట్టుబడుల వివరాలను బహిర్గతం చేస్తూ 360 వన్ వామ్ లిమిటెడ్ (ఒకప్పటి ఐఐఎఫ్ఎల్ వెల్త్ మేనేజ్‌మెంట్) ఓ ప్రకటన విడుదల చేసింది. సెబీ విశ్వసనీయతను పునరుద్ధరించాలంటే ఈ ఆరోపణలన్నింటికీ సరైన వివరణలు ఇవ్వాల్సి ఉంటుంది. పార్లమెంటరీ కమిటీని వేసినంత మాత్రాన ఎలాంటి ఫలితం ఉండదు. సీనియర్ న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని మాజీ రెవెన్యూ కార్యదర్శి ఈఏఎస్ శర్మ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరారు.

ఏదో ఓ వ్యాపార సంస్థకు కొమ్ము కాసినంత మాత్రాన దేశ ప్రయోజనాలు నెరవేరవు. సామాన్యులు తమ పొదుపు సొమ్మును షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టారు. ఈ పరిస్థితుల్లో సెబీ విశ్వసనీయత ఏ మాత్రం దెబ్బతినకూడదు.

ఒకే చిరునామాలు

(మొదటిపేజీ తరువాయి)

మధ్య పరస్పర విరుద్ధ ప్రయోజనాలు ఉన్నాయేమోనన్న ప్రశ్నలు ఉదయిస్తున్నా యని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు అమరజీత్ చోప్రా తెలిపారు. ఆడిటర్ స్వతంత్రతపై కూడా అనుమానాలు కలుగుతున్నా యని ఆయన చెప్పారు. హిండెన్‌బర్గ్ తాజా నివేదిక నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి అరోగా అడ్వయిజరీ ప్రైవేట్ లిమిటెడ్ కన్సల్టెన్సీ సంస్థ పైనే నిలిచింది.



కంపెనీల రిజిస్ట్రార్ వద్ద ఉన్న పత్రాలను బట్టి అరోగా 2013 మే 7న ప్రారంభ మైంది. దాని ఇద్దరు డైరెక్టర్ల లో మాధబి బచ్ ఒకరు. అప్పుడు ఆమె సింగపూర్‌లో ఉన్నారు. మాధబి సింగపూర్ లో అరోగా పార్ట్‌నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట మరో సంస్థను రిజిస్టర్ చేశారు. మన దేశంలో ఏర్పాటు చేసిన సంస్థ '201, ఆర్ఎన్‌జే కార్పొరేట్, సామ్రాట్ హోటల్ పక్కన, జవహర్ రోడ్, ఘట్కోపార్ (ఈస్ట్), ముంబయి' చిరునామా లో ఉంది. ఈ సంస్థ 2023-24కు సంబంధించిన తన తాజా బ్యాలెన్స్ షీట్‌లోనూ ఇదే చిరునామా ఇచ్చింది. సంస్థ బ్యాలెన్స్ షీట్లను షా అండ్ సాల్వా ఎల్ఎల్‌పీ అనే ఛార్టర్డ్ అకౌంటెన్సీ కంపెనీ ఆడిట్ చేస్తోంది. బచ్ సంస్థ చిరు నామా, అకౌంటెన్సీ కంపెనీ చిరునామా ఒకటే కావడం విశేషం. అంతేకాదు... మాధబి బచ్ ఏర్పాటు చేసిన మరో రెండు కంపెనీలు... ఆర్నయిరా ఇంపాక్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆర్నయిరా డెవలప్ మెంట్ ఫౌండేషన్... చిరునామాలు కూడా అవే. 2017లో సెబీలో చేరకముందు వాటిని రిజిస్టర్ చేశారు. మాధబి భర్త ధావల్ ఈ సంస్థలకు 2019 నుంచి డైరెక్టర్‌గా ఉన్నారు.

అరోగాకు షా అండ్ సాల్వా 2015-16 నుండి ఆడిటర్‌గా వ్యవహరిస్తోంది. అధి కారిక పత్రాలను బట్టి అకౌంటెన్సీ కంపెనీ ఆ కన్సల్టెన్సీ సంస్థలకు 2028-29 వరకూ ఆడిటర్‌గా కొనసాగుతుంది. ఏదైనా సంస్థ, దాని ఆడిటర్ చిరుమానాలు ఒకే చోట ఉండకూడదన్న నిబంధన ఏదీ లేనప్పటికీ వాటి మధ్య ఉన్న ఇతర సంబంధాలపై ప్రశ్నలకు దారితీస్తుందని నిపుణులు చెప్పారు. ఒకవేళ రెండు చిరునామాలు ఒకే చోట ఉంటే ఆ సంస్థల మధ్య ఉన్న సంబంధాలను పరిశీలించా ల్సిందేనని తెలిపారు. ఒకవేళ సంబంధమే ఉంటే ఆడిటర్ స్వతంత్రత ప్రశ్నార్థక మవుతుందని అన్నారు.

2019-2024 మధ్య అరోగా తన కార్యకలాపాల ద్వారా రూ.3.63 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో ఎక్కువ భాగం మాధబి సెబీ హోల్‌టైమ్ సభ్యు రాలిగా ఉన్న 2019-2022 మధ్యకాలంలో వచ్చినదే. ఆమె సెబీ చీఫ్‌గా నియమితు రాలైన 2022 మార్చి నుంచి ఇప్పటి వరకూ అరోగా రూ.41.75 లక్షల ఆదాయం పొందింది.

అసంఘటిత రంగ రోడ్డు రవాణా వర్కర్స్‌కు

సామాజిక భద్రతా చట్టం చేయాలి

- ఎంవీ చట్ట సవరణ నిబంధనలు ఉపసంహరించుకోవాలి
- బీఎన్ఎస్‌లో సెక్షన్ 106 (1),(2) వెనక్కి తీసుకోవాలి
- ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జనరల్ కౌన్సిల్ భేటీ



నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

అసంఘటిత రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్‌కు సామాజిక భద్రతా చట్టం చేయాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ డిమాండ్ చేశారు. ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) ఆఫీస్ బేరర్స్, జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఆగస్టు 11, 12 తేదీల్లో కోల్‌కతాలో జరిగింది. ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు నేపాల్‌దేవ్ భట్టాచార్జీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.కె.దివాకరన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎ.సౌందర్‌రాజన్‌లు అధ్యక్షవర్గంగా, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ సమావేశాన్ని ప్రారంభించారు. ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య రిపోర్టును ప్రవేశపెట్టారు. సీఐటీయూ జాతీయ కార్యదర్శి కరుమలయన్ కార్మిక పరిస్థితులనుద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశాల్లో 16 రాష్ట్రాల నుంచి 170 మంది ప్రతినిధులు హాజరై, రోడ్డు రవాణా రంగం, వర్కర్ల పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లో సెక్షన్ 106 (1), (2) వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉబర్, ఓలాకు ప్రత్యామ్నాయంగా యాప్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. మోటర్ వెహికల్ సవరణ చట్ట నిబంధనలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లకు సాధన కోసం ఆందోళన కొనసాగించాలని జనరల్ కౌన్సిల్ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా తపన్‌సేన్ మాట్లాడుతూ పదేండ్ల మోడీ పాలనలో రోడ్డు రవాణ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచారని, అలాగే టోల్ ఛార్జీలు పెంచి భారాలు వేస్తున్నారన్నారు. వీటి వల్ల రవాణా రంగం సంక్షోభంలో కూరుకుపోతోందని విమర్శించారు. రోడ్డు రవాణా కార్మికులు, అందులోనూ అసంఘటిత రంగ కార్మికుల పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, కార్మిక చట్టాలు కవర్ కావటం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ రంగ వల్ల ఏడాదికి రూ. 5 లక్షల కోట్ల ఆదాయం వస్తోందని తెలిపారు. అయినా కార్మికుల సంక్షేమం మరిచారని విమర్శించారు.

బెయిల్‌ను తిరస్కరించడం

ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే..!

సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : న్యాయస్థానాలు బెయిల్ నిరాకరించడం ప్రారంభిస్తే రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద ఇచ్చిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్టే అవుతుందని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రాసిక్యూషన్ ఆరోపణలు చాలా తీవ్రమైనవైనా .. బెయిల్ కేసును చట్టం ప్రకారం పరిగణించడం కోర్టు విధి అని పేర్కొంది. బెయిల్ అనేది నియమమని.. జైలు నుంచి మినహాయింపు అని తెలిపింది. చట్టవ్యతిరేక కార్యకలాపాలు.. తదితర ప్రత్యేక చట్టాల కింద జరిగే నేరాలకు బెయిల్ నియమం వర్తిస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. జలాలుద్దీన్ ఖాన్ అనే వ్యక్తిని బెయిల్‌పై విడుదల చేసేందుకు కోర్టు అంగీకరించింది. ఈయనపై ఉపా యాక్ట్‌లో పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. అతను నిషేధి సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సభ్యులకు తన ఇంటిపై అంతస్తును అద్దెకు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిందితుడు నేరపూరిత కుట్ర, ఉగ్రవాదం, హింసాత్మక చర్యలకు పాల్పడేందుకు పన్నిన కుట్రలో భాగమయ్యాడని ఎన్ఐఏ ఆరోపించింది. నిందితులు ఫుల్వారీ షరీఫ్ (పాట్నా)లోని అహ్మద్ ప్యాలెస్‌ను అద్దెకు తీసుకొని వసతి ఏర్పాటు చేసుకున్నారని.. భవనాన్ని హింసాత్మక చర్యలకు, సమావేశాలను నిర్వహించేందుకు, శిక్షణ ఇచ్చేందుకు ఉపయోగించినట్లుగా ఆరోపణలున్నాయి. 2022లో ప్రధాని మోడీ బీహార్ పర్యటన సందర్భంగా అలజడి సష్టించేందుకు నిందితులు కుట్ర పన్నినట్లుగా బీహార్ పోలీసులకు సమాచారం అందింది. ఆ తర్వాత 11 జులై 2022న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.


అమెరికాలో భారత నూతన రాయబారిగా

వినయ్ మోహన్ క్వాత్రా

వాషింగ్టన్ : అమెరికాలో భారత నూతన రాయబారిగా వినయ్ మోహన్ క్వాత్రా మంగళ వారం బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం ఆయన భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా ఉన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో పదవీవిరమణ చేసిన తరణ్‌జీత్ సింగ్ సంధు స్థానంలో వినయ్ మోహన్ బాధ్యతలు చేపట్టనున్నారు. తరణ్‌జీత్ సింగ్ సంధు అమెరికా రాయబారిగా 2020 నుండి 2024 వరకు ఉన్నారు.

అమెరికాలో భారత నూతన రాయబారిగా వినయ్ మోహన్ క్వాత్రాకు స్వాగతం పలకడం ఆనందగా ఉందని చార్జ్ డి అఫైర్స్ శ్రీప్రియ రంగనాథన్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పనిచేయడానికి మేమంతా ఉత్సాహంగా ఉన్నామని అన్నారు.

అమెరికాలోని భారత రాయబార కార్యాలయంలో వాణిజ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వినయ్ మోహన్ క్వాత్రా అధికారిక పత్రాలను అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు సమర్పించనున్నారు. 1988 బ్యాచ్‌కి చెందిన ఇండియన్ ఫారెన్ సర్వీసెస్ (ఐఎఫ్ఎస్) అధికారి క్వాత్రా ఫ్రాన్స్, నేపాల్‌లోనూ భారత రాయబారిగా ఉన్నారు. ఆ తర్వాత విదేశాంగ కార్యదర్శిగా నియమితులయ్యారు.



విద్యార్థుల మృతి కలిచివేసింది

గురుకులాలకు శాశ్వత భవనాలు, వసతులు కల్పిస్తాం

- తక్షణ మరమ్మతులకు రూ.50 లక్షలు మంజూరు
- గత ప్రభుత్వం గురుకులాలను పట్టించుకోలేదు
- పెద్దాపూర్ గురుకులంలో తల్లిదండ్రులతో డిప్యూటీ సీఎం భట్టి



నవతెలంగాణ - మెట్‌పల్లి

పెద్దాపూర్ గురుకుల విద్యార్థుల మృతి ఘటన తనను కలిచివేసిందని, రాష్ట్రంలో మరెక్కడా ఇలాంటి ఘటన జరగకుండా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇటీవల జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకులంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన విషయం విదితమే. మరో నలుగురు అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశ య్యారు. గురుకులంలో సమస్యల పరిష్కారానికి, తక్షణ మరమ్మతులకు రూ.50 లక్షలు మంజూరు చేశారు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాల్లో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని, ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి కృషి చేస్తామని, వారిలో ఎవరికైనా ఇల్లు లేకుంటే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. విద్యార్థుల మరణం తనను తీవ్రంగా బాధించిందని, గురుకులాల్లో ఏం జరుగుతుందో ప్రత్యక్షంగా చూడటానికే వచ్చామని అన్నారు. రాష్ట్రంలో అన్ని గురుకులకు శాశ్వత భవనాలు, వసతులు కల్పిస్తామన్నారు. గురుకులాల్లో ఏ ఒక్క విద్యార్థీ నేలపై పడుకోవద్దని, అందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. భవనాలు లేని గురుకులాలకు వెంటనే స్థలం గుర్తించి నివేదికలు పంపించాలని కలెక్టర్‌లకు సూచించారు. ఎన్ని నిధులైనా వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం గురుకులాలను పట్టించుకోలేదని, పదేండ్లలో గురుకులాల కోసం రూ.800 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని.. 2023-24లో రూ.3కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని అన్నారు. తాము గురుకులాల అభివృద్ధికి రూ.5వేల కోట్లు కేటాయించినట్టు తెలిపారు. అన్ని గురుకులాల్లో పారామెడికల్ సిబ్బంది నియామకం, స్నేక్ బైట్ ఇంజక్షన్‌లు, బెడ్స్, కుర్చీలు సమకూర్చుతామన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఉప ముఖ్యమంత్రితో.. భోజనం సరిగా ఉండదని, ఉడకని అన్నం, నీళ్ల పప్పు ఉంటున్నాయని విద్యార్థులు వివరించారు. మెస్ చార్జీలు తక్కువ ఉన్నాయని పెరిగిన ధరలకు అనుగుణంగా చార్జీలు చెల్లిస్తే నాణ్యమైన భోజనం ఇవ్వొచ్చని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పగా.. అధికారులతో కమిటీ వేసి వారి నివేదిక ఆధారంగా ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచుతామని భట్టి అన్నారు. జిల్లా, డివిజన్ అధికారులు నెలలో ఒకసారి గురుకులాల్లో బస చేసి, అక్కడే నిద్రించేలా ఆదేశాలిస్తామన్నారు.

నా పరిస్థితి మరో తల్లికి రావొద్దు..

తమ పరిస్థితి మరొకరికి రాకుండా చూడాలని బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు మంత్రుల ఎదుట విలపించారు. వృద్ధిలోకి వస్తాడని ఎంతో ఆశతో ఒక్కగానొక్క కొడుకుని ఇక్కడ వేస్తే.. శవాన్ని ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి ఘటన జరిగినప్పుడే జాగ్రత్తపడి ఉంటే మరో ప్రాణం పోయేదికాదని, పాఠశాలలో వసతుల లేమి కొట్టొచ్చినట్టు కనిపించినా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన చెందారు. గురుకులాన్ని ఇక్కడి నుంచి వేరే ప్రదేశానికి తరలించాలని పలువురు తల్లిదండ్రులు కోరారు. ఓ విద్యార్థి తల్లి లావణ్య మాట్లాడుతూ.. "భరోసా లేనిదే తన బిడ్డను గురుకులానికి పంపించను" అని చెప్పారు.

అసంతృప్తితో ఇంటిదారి పట్టిన తల్లిదండ్రులు

మంత్రితో సమావేశమంటే పిల్లలతో కలిసి వచ్చి సమస్యలు చెప్పుకుందామన్న తల్లిదండ్రులకు నిరాశే మిగిలింది. తల్లిదండ్రులు, విద్యార్థులతో సమావేశమైన మంత్రులు, ఎమ్మెల్యేలు వారి బాధను వినలేదు. వారికి చెప్పుకొనే అవకాశమే ఇవ్వలేదన్న విమర్శలొచ్చాయి. దీంతో అసంతృప్తికి గురైన విద్యార్థుల తల్లిదండ్రులు మంత్రుల పర్యటన మధ్యలోనే వెళ్లిపోయారు.

సమస్యలకు నిలయంగా కస్తూర్బాలు

నిధులు, ఉపాధ్యాయుల కొరత

- మౌలిక సదుపాయాల లేమి
- కానరాని భద్రతా చర్యలు
- కేంద్రానికి ఎన్సీఈఆర్టీ నివేదిక

న్యూఢిల్లీ : కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు) సమస్యలకు నెలవుగా మారాయని ఎన్సీఈఆర్టీ తెలిపింది. దేశంలోని 254 కేజీబీవీల్లో నెలకొన్న పరిస్థితులను ఎన్సీఈఆర్టీ అధ్యయనం చేసి విద్యా మంత్రిత్వ శాఖకు నివేదిక అందజేసింది. నిధుల వినియోగంలో పారదర్శకత లేకపోవడం, మౌలిక సదుపాయాల లేమి, ఉపాధ్యాయుల కొరత, అరకొర జీతాలు, విద్యార్థినుల భద్రతపై ఆందోళన వంటి సమస్యలను ఈ నివేదిక ప్రస్తావించింది. 2007 నుండి ఎన్సీఈఆర్టీ ఈ రకమైన పరిశీలన జరపడం ఇది మూడోసారి. 2013లో రెండోసారి పరిశీలన జరిగింది. కేంద్ర ప్రభుత్వం 2004లో బాలికల కోసం ప్రత్యేకంగా కేజీబీవీలను ఏర్పాటు చేసింది. జాతీయ సగటు కంటే గ్రామీణ మహిళల్లో అక్షరాస్యత తక్కువగా ఉన్న, అక్షరాస్యతలో లింగ వ్యత్యాసం అధికంగా ఉన్న విద్యాపరంగా వెనుకబడిన ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ తరగతుల బాలికలు ఈ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తారు.

అక్కడ పని చేయడం లేదు

గత సంవత్సరం జూన్ 30వ తేదీ నాటికి దేశంలో 5,639 కేజీబీవీలకు అనుమతి మంజూరు కాగా వాటిలో 4,260 పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయి. 799 కేజీబీవీలు పాక్షికంగా పని చేస్తుండగా 580 అసలు పని చేయడం లేదని నివేదిక వివరించింది. బీహార్ (132), ఆంధ్రప్రదేశ్ (88), జమ్మూకాశ్మీర్ (84), ఉత్తరప్రదేశ్



(78), ఒడిషా (76) రాష్ట్రాల్లో కేజీబీవీలు ఎక్కువ సంఖ్యలో పని చేయడం లేదు. పనిచేయని పాఠశాలల్లో సగానికి పైగా బీహార్, ఆంధ్రప్రదేశ్, జమ్మూకాశ్మీర్‌లోనే ఉండడం గమనార్హం. నిర్మాణ పనులు పూర్తి కాకపోవడం, ఇతర శాఖలతో భూ సమస్యలు, స్థలాల ఎంపిక ప్రక్రియలో జాప్యం, నిధుల మంజూరు, ఉపాధ్యాయులు-ఇతర సిబ్బంది పోస్టులకు అనుమతులు పొందడంలో ఆలస్యం వంటివి కేజీబీవీలు పని చేయకపోవడానికి కొన్ని కారణాలని నివేదిక తెలిపింది.

అనుభవం ఉంటే జంప్

దేశంలోని 5,035 కేజీబీవీల్లో 6-12 తరగతుల్లో 6,88,013 మంది బాలికలు చదువుకుంటున్నారు. కేజీబీవీల్లో రెగ్యులర్ ఫుల్ టైమ్ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది కొరత ఎక్కువగా కన్పిస్తోంది. తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, మారుమూల ప్రాంతాల్లో విద్యాసంస్థలు ఉండడం వల్ల సిబ్బంది లభ్యత కష్టంగా ఉంటోంది. మొత్తం 5,035 కేజీబీవీల్లో 2,735 సంస్థల్లో పాఠశాల, హాస్టల్ ఉన్నాయి. 2,300 చోట్ల హాస్టళ్లు మాత్రమే ఉన్నాయి. హాస్టల్ మాత్రమే ఉన్న చోట బాలికలు సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాల్సి వస్తోంది. ఉపాధ్యాయుల్లో ఐదు సంవత్సరాల కంటే తక్కువ అనుభవం ఉన్న వారు 44 శాతం మంది ఉన్నారు. నాలుగో వంతు ఉపాధ్యాయులకు మాత్రమే 6-10 సంవత్సరాల అనుభవం ఉంది. మరో నాలుగో వంతు మంది ఉపాధ్యాయులకు మాత్రం 10-15 సంవత్సరాల అనుభవం ఉంది. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమంటే ఎక్కువ అనుభవం ఉన్న ఉపాధ్యాయులు కేజీబీవీలను వదిలేసి వేరే ఉద్యోగాలు చూసుకుంటున్నారు.

వార్డెన్లు, బాలికలు ఏమంటున్నారు?

కేజీబీవీలు రెసిడెన్షియల్ పాఠశాలలే అయినప్పటికీ 58 శాతం మంది ఉపాధ్యాయులు క్యాంపస్‌లో ఉండడం లేదు. కేవలం 170 కేజీబీవీల్లో మాత్రమే వార్డెన్లు ఉన్నారు. మిగిలిన చోట్ల హాస్టళ్ల బాధ్యత ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, అసిస్టెంట్ వార్డెన్లు, కేర్‌టేకర్లు, అకౌంటెంట్లపై పడుతోంది. భర్త, ఇతర కుటుంబసభ్యులతో కలిసి హాస్టల్‌లో ఉండేందుకు వార్డెన్లను అనుమతించడం లేదు. దీంతో చాలా మంది వార్డెన్లు వేరే దారి చూసుకుంటున్నారు. తమకు రక్షణ లేదని మూడో వంతు బాలికలు వాపోయారు. విద్యార్థినుల్లో పలువురు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని నివేదిక తెలిపింది. రక్షణ, భద్రత కూడా కరువైందని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.

నాణ్యమైన విద్య ఎలా?

ఉపాధ్యాయుల్లో 19 శాతం మంది మాత్రమే ఫుల్ టైమ్ రెగ్యులర్ టీచర్లు. 623 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో, 70 మంది డిప్యుటేషన్‌పై పని చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నాణ్యమైన విద్య ఎలా లభిస్తుందని నివేదిక ప్రశ్నించింది. 2019-20లో కేజీబీవీల నిర్వహణ కోసం రాష్ట్రాలకు రూ.4,443.13 కోట్లు కేటాయించగా కేవలం రూ.32.57 కోట్లు మాత్రమే ఖర్చయ్యాయి. 2021-22లో రూ.2,466.57 కోట్లు మాత్రమే కేటాయించగా అందులో 76 శాతం నిధులు ఖర్చయ్యాయి. రాష్ట్ర స్థాయిలో నిధుల పంపిణీలో 6 నుండి 45 రోజుల జాప్యం జరుగుతోందని, ఫలితంగా అవి సరిగా వినియోగం కావడం లేదని నివేదిక వివరించింది. ఇక అనేక హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కన్పించడం లేదు. ఒకే మంచంపై ఇద్దరు ముగ్గురు బాలికలు పడుకోవాల్సి వస్తోంది. ఒక్కో గదిలో ఉంటున్న విద్యార్థినుల సంఖ్య కూడా అధికంగానే ఉంటోంది. కొన్ని కేజీబీవీ భవనాలకు సరిహద్దు గోడలు కూడా లేవు. ఒకవేళ ఉన్నా వాటి ఎత్తు తక్కువే.

గతం అస్తమించదు. దాన్నెవరూ సమాధి చేయలేరు - విలియం ఫాల్కనర్

సంపాదకీయం

చావులంటే 'లెక్కే' లేదా?



రాష్ట్రంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. జనాలు చిగురుటాకుల్లా వణికిపోతున్నారు. ఆసుపత్రుల నిండా కిక్కిరిసిపోతున్నారు. డెంగీ, వైరల్, మలేరియా జ్వరాలతో బెంబేలెత్తుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే ప్రతి ఇంటిలోనూ ఒకరిద్దరు జ్వర పీడితులుంటున్నారు. గత ఐదునెలల్లో సుమారు 3వేలు డెంగీ, 6500 టైఫాయిడ్ కేసులు నమోదయ్యాయంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.ఈ జ్వరాలపై ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా! చర్యలకు పూనుకుంటున్నదా! వైద్య సిబ్బందిని సన్నద్ధం చేస్తున్నదా!

కొత్తగూడెం జిల్లాకు చెందిన 18 నెలల పాపకు మలేరియా ప్రబలింది. ఈ చిన్నారి ఐదారు రోజుల పాటు తీవ్ర జ్వరంతో బాధపడుతూ చివరకు వరంగల్ ఎంజీఎమ్‌లో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచింది.

> డెంగీ, మలేరియా మరణాలను వైద్య ఆరోగ్యశాఖ లెక్కల్లో చూపడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అలాగే ప్రయివేటు ఆస్పత్రుల్లో వచ్చే కేసులు, మరణాలు కూడా అసలు లెక్కల్లోకే రావడం లేదనే ఆరోపణలూ ఉన్నాయి. అవి కూడా కలిపితే కేసుల సంఖ్య రెట్టింపు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇక గురుకుల హాస్టళ్లలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వందల మంది విద్యార్థులు జ్వరాలతో బాధపడుతున్నారు. ఇప్పటికే 36 మంది చనిపోయినట్టు తెలుస్తోంది.

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో పదో తరగతి చదువుతున్న పూజ జ్వరంతో అవస్థ పడుతూ ఊరికి చేరింది. ఇంటివద్ద చికిత్స అందించినా తగ్గలేదు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే 'నాన్న నన్ను కాపాడు' అంటూ ఆ తండ్రి ఒడిలోనే తనువు చాలించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నంలో డెంగీతో ఓ చిన్నారి మృతి చెందాడు. ఇలా ఎన్నని చెప్పాలి! వైద్య సదుపాయంలేని గ్రామల పరిస్థితి మరీ అన్యాయంగా ఉంది.

ఇలా జ్వరాలకు ప్రాణాలొదులుతున్న వారు కొందరైతే.. ఆస్పత్రులకు పరుగులు పెడుతున్నవారు ఎందరో. హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లోనూ వైరల్ జ్వరాలు, డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, టైఫాయిడ్, గ్యాస్ట్రో ఎంటెరిటిస్ కేసులు భారీగా వస్తున్నాయి. రోగుల్లో ఎక్కువగా తీవ్రమైన చలిజ్వరం, భరించలేని కీళ్లు, ఒళ్లు నొప్పులు, జలుబు, దగ్గు లక్షణాలు అగుపిస్తున్నాయి. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో డెంగీ, మలేరియాతో మరణాలు కూడా నమోదవుతున్నాయి.

రాష్ట్రంలో ప్రధానంగా డెంగీ కోరలు చాస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి నుంచి ఆగస్టు4 వరకు మొత్తం 2,847 డెంగీ కేసులు నమోదయ్యాయంటే డెంగీ తీవ్రత అర్థమవుతుంది. హైదరాబాద్‌లో 1101, ఖమ్మంలో 287, మేడ్చల్‌లో 268, సూర్యాపేటలో 217 డెంగీ కేసులొచ్చాయని కొన్ని లెక్కలు చెబుతున్నాయి. అలాగే జూలై 15నాటికి 6,500 టైఫాయిడ్, 31,124 గ్యాస్ట్రో ఎంటెరిటిస్, 140మలేరియా కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో గత పదిరోజుల్లో కొత్తగా 35 డెంగీ కేసులొచ్చాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో రెండు నెలల్లో 10809 జ్వరాల కేసులు నమోదయ్యాయి.

అయితే డెంగీ, మలేరియా మరణాలను వైద్య ఆరోగ్యశాఖ లెక్కల్లో చూపడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అలాగే ప్రయివేటు ఆస్పత్రుల్లో వచ్చే కేసులు, మరణాలు కూడా అసలు లెక్కల్లోకే రావడం లేదనే ఆరోపణలూ ఉన్నాయి. అవి కూడా కలిపితే కేసుల సంఖ్య రెట్టింపు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇక గురుకుల హాస్టళ్లలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వందల మంది విద్యార్థులు జ్వరాలతో బాధపడుతున్నారు. ఇప్పటికే 36 మంది చనిపోయినట్టు తెలుస్తోంది.

కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు, గుంతల్లో వర్షం నీరు అలాగే నిల్వ ఉండిపోతున్నాయి. పరిసరాల అపరిశుభ్రతతో దోమల బెడద పెరిగి జ్వరాలు అంటుకుంటున్నాయి. చికిత్సకోసం సర్కారు ఆస్పత్రులకు జనం పోటెత్తుండటంతో అవి రోగులతో నిండిపోతున్నాయి. అక్కడ పడకలు దొరక్కపోవడంతో దిక్కుతోచక ప్రైవేటు ఆస్పత్రులకు ఆశ్రయిస్తున్నారు. ఇలా అన్ని ఆస్పత్రుల్లో ఓపీ, ఐపీ భారీగా పెరిగి నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇక స్థోమత లేని కొందరు ఇంటి వద్దే చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించి ప్రాణాలు విడుస్తున్నారు. అయితే రాష్ట్రంలో రెండు వేల మలేరియా పీడిత గ్రామాలుగా ప్రభుత్వం ఈపాటికే గుర్తించింది. ఇందులో వెయ్యి గ్రామాలు ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయి. ముందే గుర్తించినా ముందస్తు చర్యలు మాత్రం చేపట్టకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం.

నమోదవుతున్న జ్వరాల సంఖ్య పరిశీలిస్తే ప్రభుత్వం ప్రజారోగ్యంపై దృష్టి పెట్టడం లేదనేది స్పష్టం. వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి 45 రోజులకు ఫాగింగ్ చేయాల్సి వుంది. డెంగీ ప్రభావిత జిల్లాల్లోనైతే ఇంతకన్నా తక్కువ వ్యవధిలోనే ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయాలి. ఈ విషయాన్ని ప్రజారోగ్య శాఖ పూర్తిగా విస్మరించింది. ఇక పల్లెల్లో నిధుల్లేక పారిశుద్ధ్య పనులు అటకెక్కాయి. కనీసం బ్లీచింగ్‌గైనా వేసే స్థితి లేదు. పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్స్‌లో మందులు కూడా ఉండటం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు ఆరోగ్య శాఖ ముందస్తు కార్యా చరణ చేపట్టకపోవడం, కనీస ఔషధాలు అందుబాటులో ఉంచుకోకపోవడమే సమస్య తీవ్రతకు ప్రధాన కారణం. ఇప్పటికైనా సర్కారు ప్రజారోగ్య శాఖను అప్రమత్తం చేయాలి. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

ఒక్కటై సాధిద్దాం!

వలసవాదం ఓడి
స్వాభిమానం నెగ్గి
నెత్తురు చిందించిన
ఉద్యమ గర్వం
మూడు రంగులై ఎగిరి
నింగికి ఎగిసి
ప్రజలే ప్రభువులన్న ఆశయాల
రాజ్యాంగాన్ని
అందలమెక్కించుకొన్నాక



స్వాతంత్రం మూన్నాళ్ళ
ముచ్చటని
అతివలపై ఆగని అత్యాచారాలు
ఆర్తనాదాలతో
ఆక్రోశిస్తూ చెప్పాయి
తెల్లతోలు నల్లతోలు
అయిందంతే!
సగటు భారతీయుడి
అవలక్షణాలు
దేశ ముఖచిత్రాన్ని క్రమంగా
మార్చాయి
అవినీతి వ్యవస్థ కుల గురువై
కులమత ప్రాంతాలు
వేరు పురుగై
భిన్నాభిప్రాయాలు
అడ్డు గోడలై
భిన్నత్వంలో ఏకత్వం
పగటి కలై
చూపులు ముందుకి
నడక వెనక్కి
అన్నట్టు మన ప్రగతి
కదులుతోంది...
ఆర్థిక అసమానతలు
అధిక జనాభా
ఇదే ఇన్నాళ్ళ ప్రగతి!
జెండా పండుగ రోజు
నాటి వీరుల్ని
స్మరిద్దాం! అవరోధాల్ని
అధిగమించి
అడుగుముందుకేద్దాం

- భీమవరపు పురుషోత్తమ్
9949800253

రష్యాపై ఎదురుదాడి : ఉక్రెయిన్‌కు పుతిన్ హెచ్చరిక!



ఎం కోటేశ్వరరావు
8331013288

ఉక్రెయిన్‌పై 2022లో రష్యా ప్రారంభించిన సైనికచర్యకు 900 రోజులు పూర్తయ్యాయి. తాజా పరిణామం ఏమంటే తమ సేనలు రష్యాలోని కురుస్క్ ప్రాంతంలో వెయ్యి చదరపు కిలోమీటర్ల మేరకు ఆక్రమించుకున్నట్లు జెలెన్‌స్కీ ప్రకటించాడు.విస్తీర్ణం ఎంత అనే దాని మీద భిన్న కథనాలు వచ్చాయి. తమ భద్రత కోసమే ఈ దాడులన్నాడు. రష్యా ప్రభుత్వం అక్కడి జనాభాను ఇతర ప్రాంతాలకు తరలించింది. తగిన శాస్తి అనుభవించటానికి ఉక్రెయిన్ సిద్ధంగా ఉండాలని రష్యా అధినేత వ్లదిమిర్ పుతిన్ హెచ్చరించాడు. ఇప్పటి వరకు ఆత్మరక్షణకే పరిమితమైన ఉక్రెయిన్ తన బలాలన్నింటినీ కూడగట్టుకొని ఈ దాడి ద్వారా సాధించేదేమిటి, ఆక్రమించుకున్న ప్రాంతాలను ఎంతకాలం నిలుపుకుంటుందన్నది ఒక ప్రశ్న. ఈ పరిణామం సంక్షోభ తీరుతెన్నులనే మార్చివేసిందా అన్న రీతిలో మథనం జరుగుతోంది. కొందరు వర్ణిస్తున్నట్లు నాటకీయంగా, ఆకస్మికంగా జరిగిన ఈ దాడితో రష్యా ఆశ్చర్యపోయిందా? ఏ మాత్రం పసిగట్టలేదా? ఆ ప్రాంతానికి పెద్ద ఎత్తున సిబ్బందిని, సాయుధ వాహనాలను తరలిస్తున్నట్లు రష్యా మిలిటరీ ప్రకటించింది. నలభై కిలోమీటర్ల వెడల్పున పన్నెండు కిలోమీటర్ల మేరకు ఉక్రెయిన్ సేనలు చొచ్చుకొని వచ్చాయని 28 జనావాసాలు ఆ ప్రాంతంలో ఉన్నట్లు మొత్తం లక్షా 80వేల మంది పౌరులకుగాను లక్షా 21 వేల మందిని వేరే ప్రాంతాలకు తరలించినట్లు కురుస్క్ గవర్నర్ సోమవారం నాడు ప్రకటించాడు. ఉక్రెయిన్ సేనల నష్టాలు పెరుగుతున్నాయని, పోరుకు సిద్ధంగా ఉన్న దళాలన్నింటినీ జెలెన్‌స్కీ సరిహద్దులకు తరలిస్తున్నాడని, తగిన శాస్తి అనుభవిస్తారని పుతిన్ టీవీ ప్రసంగంలో చెప్పాడు. అయితే కురుస్క్ ప్రాంతానికి ఆనుకొని ఉన్న ఉక్రెయిన్ భూభాగంలో ఉన్న జనాన్ని కూడా వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు.ప్రస్తుతం ఐరోపాలో అతి పెద్దదైన ఉక్రెయిన్ జపోర్‌ఝియా అణువిద్యుత్ కేంద్రం రష్యా అదుపులో ఉంది. మూతపడి ఉన్న ఆ కేంద్రంలో మంటలు చెలరేగాయి. దానికి కారకులు మీరే అంటూ ఉక్రెయిన్-రష్యా పరస్పరం ఆరోపించుకున్నాయి. అయితే ఎలాంటి అణుధూళి వెలువడలేదని, మంటలను ఆర్పివేసినట్లు వార్తలు. మరోవైపున ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఉద్రిక్తతలు సడలటానికి మూడు సూత్రాలను పాటించాలని ఈ వివాదంలో తటస్థంగా ఉన్న చైనా సూచించింది.యుద్ధరంగాన్ని విస్తరించకుండా,పోరు మరింతగా దిగజారకుండా చూడటంతో పాటు ఏ పక్షమూ మంటను ఎగదోయవద్దని పేర్కొన్నది. తాము ఏ పక్షానికీ మారణాయుధాలను అందించటం లేదని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పాడు.

తనకు వ్లదిమిర్ పుతిన్,ఉత్తర కొరియా నేత కిమ్ బాగా తెలుసునని, వారిద్దరూ ఎంతో హుందా అయినవారని, ఉక్రెయిన్ పోరుకు కారకుడు అధ్యక్షుడు బైడెన్ అని డోనాల్డ్ ట్రంప్ తాజాగా ఆరోపించాడు. అతను గెలిచి ఉండకపోతే పోరు వచ్చేదే కాదన్నాడు. 'ఎక్స్' అధినేత ఎలన్ మస్క్‌కు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పుతిన్‌తో తనకు బలమైన సంబంధాలున్నందున తానైతే వివాదాన్ని నివారించి ఉండేవాడినని మరోమారు అన్నాడు.ట్రంప్ చెప్పింది నిజమే అని ఎలన్ మస్క్ అన్నాడు. ఉక్రెయిన్ మీద దాడి చేయవద్దని, అది నీవల్ల కాదని తాను పుతిన్‌తో చెప్పానని అయితే తనకు మరొక మార్గం లేదని అన్నాడని, కాదు మార్గం ఉందని తాను చెప్పినట్లు ట్రంప్ వెల్లడించాడు.తాను ఎన్నికైతే అధికారం చేపట్టకముందే 24 గంటల్లో వివాదాన్ని పరిష్కరిస్తానని కూడా పునరుద్ఘాటించాడు. తాను ఎన్నికైతే ఉక్రెయిన్‌కు సాయం కొనసాగిస్తాననే హామీ ఇవ్వలేనని గతేడాది మేనెలలోనే ట్రంప్ బహిరంగంగా చెప్పాడు. క్రిమియా, డాన్‌బాస్క్ ప్రాంతాలను రష్యాకు అప్పగిస్తే వెంటనే సైనికచర్య ముగుస్తుందని ప్రైవేటు సంభాషణల్లో ట్రంప్ చెబుతున్నాడు.

తమకు పూర్తి స్థాయిలో గగనతల రక్షణ వ్యవస్థలను అందించాలని మిత్రదేశాలకు జెలెన్‌స్కీ విజ్ఞప్తి చేశాడు.పోరు దీర్ఘకాలం సాగుతుందని, కష్టతరంగా ఉంటుందని ఉక్రెయిన్ మాజీ మిలిటరీ అధికారి ఒకడు చెప్పాడు.రష్యా ప్రాంతంపై జరుగుతున్న దాడిలో తొమ్మిదంతస్తుల భవనం మీద పడిన ఉక్రెయిన్ క్షిపణి కారణంగా 13 మంది గాయపడినట్లు తప్ప ప్రాణనష్టం గురించి ఇంతవరకు ఇతరంగా వార్తలు రాలేదు. తాము నాలుగు ఖండాంతర క్షిపణులను, 14డ్రోన్లను కూల్చివేయటంతో పాటు చొరబాటును నిలువరించినట్లు రష్యా ప్రకటించింది.సైనిక చర్య ప్రారంభమైన తరువాత తమ గడ్డపై కొన్ని సందర్భాల్లో ఎదురుదాడులు చేసినా రష్యా భూభాగంపై దాడికి దిగటం ఇదే ప్రథమం. ఇప్పటికే ఉక్రెయిన్‌లోని ఐదోవంతు ప్రాంతం రష్యా లేదా దాని అనుకూల శక్తుల ఆధీనంలో ఉంది. దాన్ని విడిపించుకొనేందుకు ఇప్పటి వరకు చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. మెల్లమెల్లగా కొత్త ప్రాంతాలను రష్యా తన ఆధీనంలోకి తెచ్చుకుంటున్నది. ఉక్రెయిన్ మౌలిక సదుపాయాలను దెబ్బతీసి వెన్ను విరుస్తున్నది.అమెరికా, ఇతర నాటో దేశాలు అందిస్తున్న వందల కోట్ల డాలర్లు, టన్నుల కొద్దీ ఆయుధాలు దేనికీ కొరగాకుండా పోతున్నాయి. ఆగస్టు ఐదవ తేదీ నుంచి జెలెన్‌స్కీ సేనలు దాడులను ప్రారంభించినప్పటికీ రష్యన్లు ఏం చేస్తున్నారన్నది ప్రశ్న. వ్యూహాత్మకంగా రానిచ్చారా, పసిగట్టలేకపోయారా లేక తగిన సన్నాహాలు లేవా? బాగా లోపలకు రానిచ్చి చుట్టు ముట్టాలన్న ఎత్తుగడ కూడా ఉందంటున్నారు. గతేడాది అక్టోబరులో చీమ చిటుక్కుమన్నా పసిగట్టే యంత్రాంగం, నిఘావున్న ఇజ్రాయిల్ కూడా ఇనుపకంచెను బద్దలుకొట్టి తమ భూభాగంలోకి వచ్చి దాడి చేయటం, అనేక మందిని హతమార్చి, కొందరిని బందీలుగా పట్టుకుపోయిన హమాస్ సాయుధుల చర్యలను పసిగట్టలేక పోవటాన్ని చూశాము. ఇప్పటికీ ఎలా జరిగిందో చెప్పలేకపోతున్నది. దీని అర్థం ఇజ్రాయిల్ మిలిటరీ కంటే హమస్ గొప్పదనా? అలాగే రష్యన్లు ఆదమరచి ఉన్న సమయంలో ఉక్రెయిన్ కూడా ఈ దాడికి పాల్పడి ఉండవచ్చు. పెద్దగా ఆయుధాలు లేని కాపలాదారులు, పదాతి దళాలు తక్కువగా ఉన్న ప్రాంతాలను ఎంచుకొని గతంలో మాదిరి చిన్న చిన్న బృందాలకు బదులు భారీ సంఖ్యలో వారం రోజుల క్రితం పలు వైపుల నుంచి మెరుపుదాడులు చేసినట్లు చెబుతున్నారు. పెద్ద సంఖ్యలో డ్రోన్లతో పదివేల మంది సైనికులు ఈ దాడిలో పాల్గొన్నట్లు, రష్యన్ డ్రోన్లను పనికిరాకుండా చేసినట్లు పరిశీలకులు చెబుతున్నారు. యుద్ధవిమానాలు, హెలికా ప్టర్లతో దాడిని నిలువరించినట్లు, నాలుగు రోజుల్లో 945 మంది ఉక్రెయిన్ సైనికులను హతమార్చినట్లు రష్యా చెబుతున్నది. రష్యా-ఉక్రెయిన్ మధ్య 1,974కిలో మీటర్ల భూ, 321కిలో మీటర్ల సముద్ర సరిహద్దు ఉంది. ఇంతపొడువునా సేనలను మోహరించటం ఏ దేశానికీ సాధ్యం కాదు. ఈ కారణంగానే కేంద్రీకరణ తక్కువగా ఉన్న కురుస్క్ ప్రాంతాన్ని ఉక్రెయిన్ ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. ఈ ప్రాంతం మాస్కోకు 530కిలో మీటర్ల దూరంలో ఉంది. అక్కడ రష్యానుంచి ఐరోపాకు సరఫరా చేసే సుదఝా సహజవాయు పంప్ స్టేషన్ తప్ప ఇతరంగా ముఖ్యమైనవేవీ లేవు.దాన్ని ముట్టడించేందుకు ఉక్రెయిన్ చూస్తున్నది.



ఉక్రెయిన్ దాడితో ఏం జరిగింది? ఏం జరగనుందన్నది చర్చ. ఉక్రెయిన్‌లోని డాంటెస్క్ ప్రాంతంపై కేంద్రీకరించి ముందుకు సాగుతున్న రష్యా సహజంగానే తన బలగాలను కురుస్క్‌వైపు కేంద్రీకరిస్తుంది. రష్యా మిత్రదేశమైన బెలారస్ మిలటరీ ఉక్రెయిన్‌తో ఉన్న తమ సరిహద్దులో బలగాలను కేంద్రీకరిస్తున్నట్లు సంకేతాలు పంపింది. కురుస్క్ మీద దాడి సందర్భంగా ఉక్రెయిన్ తమ గగనతలాన్ని అతిక్రమించిందని బెలారస్ నేత అలెగ్జాండర్ లుకషెంకో పేర్కొన్నాడు. తమ దళాలు అనేక లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు కూడా చెప్పాడు. ఇది తమను రెచ్చగొట్టటం తప్ప మరొకటి కాదని, తిప్పికొడతామని రక్షణ మంత్రి ప్రకటించాడు. అంటే జెలెన్‌స్కీ సేనలు పూర్తిగా రష్యా మీద కేంద్రీకరించటం సాధ్యం కాదు. ఇది కూడా రష్యా ఎత్తుగడల్లో భాగమే అన్నది స్పష్టం.ఎవరి తురుపు ముక్కలను వారు ప్రయోగిస్తారు, యుద్ధంలో ఏదైనా జరగవచ్చు. తాజా దాడి రష్యాతో బేరసారాలాడేందుకు జెలెన్‌స్కీ వేసిన ఎత్తుగడగా కూడా కొందరు వర్ణిస్తున్నారు. సోమవారం నాడు పుతిన్ కూడా అదే చెప్పాడు. శాంతి చర్చలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్న తరుణంలో తన పశ్చిమ దేశాల యజమానుల సాయంతో పరిస్థితిని మెరుగుపరచుకొనే ఎత్తుగడ ఇది అన్నాడు. ఒక వేళ ఉక్రెయిన్ పరాభవం పాలైతే దానికి కొత్తగా పోయేదేమీ లేదు.రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా గడ్డ మీద 900 రోజులు సాగిన మిలిటరీ చర్య లేదా యుద్ధం ఇది తప్ప మరొకటి లేదు. రష్యాను ఓడించేందుకు మనమెందుకు ఉక్రెయిన్‌కు సాయం చేయాలి, దానివలన మనకొచ్చే లాభం ఏమిటన్న ప్రశ్న అమెరికాలో తలెత్తుతున్నది. నవంబరులో జరిగే అధ్యక్ష, ఇతర ఎన్నికల్లో ఈ అంశాన్ని ముందుకు తెచ్చి లబ్ధి పొందేందుకు రిపబ్లికన్లు, డెమోక్రాట్లు ప్రయత్నిస్తున్నారు. ట్రంపు గెలిస్తే తాము మునిగినట్లే అని ఉక్రెయిన్ భయపడుతున్నది.

> తనకు వ్లదిమిర్ పుతిన్,ఉత్తర కొరియా నేత కిమ్ బాగా తెలుసునని, వారిద్దరూ ఎంతో హుందా అయినవారని, ఉక్రెయిన్ పోరుకు కారకుడు అధ్యక్షుడు బైడెన్ అని డోనాల్డ్ ట్రంప్ తాజాగా ఆరోపించాడు. అతను గెలిచి ఉండకపోతే పోరు వచ్చేదే కాదన్నాడు. 'ఎక్స్' అధినేత ఎలన్ మస్క్‌కు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పుతిన్‌తో తనకు బలమైన సంబంధాలున్నందున తానైతే వివాదాన్ని నివారించి ఉండేవాడినని మరోమారు అన్నాడు.ట్రంప్ చెప్పింది నిజమే అని ఎలన్ మస్క్ అన్నాడు. ఉక్రెయిన్ మీద దాడి చేయవద్దని, అది నీవల్ల కాదని తాను పుతిన్‌తో చెప్పానని అయితే తనకు మరొక మార్గం లేదని అన్నాడని, కాదు మార్గం ఉందని తాను చెప్పినట్లు ట్రంప్ వెల్లడించాడు.తాను ఎన్నికైతే అధికారం చేపట్టకముందే 24 గంటల్లో వివాదాన్ని పరిష్కరిస్తానని కూడా పునరుద్ఘాటించాడు.

డెమోక్రాట్లు గెలిచినా ఎంత మేరకు, ఎంతకాలం మద్దతు ఇస్తారన్నది సందేహమే. ఉక్రెయిన్ నాటోలో చేరకూడదన్నది రష్యా ప్రధానమైన షరతు. దానికి అమెరికా, ఇతర నాటో దేశాలు ససేమిరా అంటున్నాయి. రష్యా సైనిక చర్యవెనుక ఉన్న కీలక అంశమిదే. క్రిమియాతో పాటు స్వాతంత్ర్యం ప్రకటించుకున్న, రష్యా ప్రభావంలో ఉన్న ప్రాంతాలన్నింటినీ తమకు అప్పగించి సార్వభౌమత్వానికి హామీ ఇవ్వాలని ఉక్రెయిన్ కోరుతున్నది. యుద్ధ సమయంలో శత్రు సంహారణకంటే ముందు నిజం చచ్చిపోతుంది. రష్యా మిలిటరీ చర్య ప్రారంభించిన నాటి నుంచి పశ్చిమదేశాల మీడియా ప్రచారం అంతా పుతిన్ సేనల ఓటమి ఈ క్షణమో మరో క్షణంలోనో జరగబోతోదని గత 900 రోజులుగా చెబుతూనే ఉంది. అదే మాదిరి పుతిన్ కూడా కొద్ది రోజుల్లోనే జెలెన్‌స్కీని తన కాళ్ల వద్దకు రప్పించుకుంటానని చెప్పాడు. రెండూ జరగలేదు. దాడుల పద్ధతులు, ఎత్తుగడలూ మారాయి.ఇంతవరకు ఎటువైపు ఎంత మంది మరణించిందీ ఎవరూ నిజం చెప్పటం లేదు.కురుస్క్ ప్రాంతం నుంచి ఈ ఏడాది తమ మీద రెండువేల సార్లు వైమానిక దాడులు జరిపినట్లు ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. ఉక్రెయిన్ తాజా దాడితో పెను మార్పులు వచ్చే అవకాశాలు దాదాపు ఉండకపోవచ్చు.

నశీర్ అహ్మద్ 'మాగ్నాకార్టా'

"భారత స్వాతంత్రోద్యమం : తెలంగాణ ముస్లిం యోధులు"





ప్రతాపనేని రామ కోటేశ్వరరావు

సయ్యద్ నశీర్ అహ్మద్ కలం నుండి వెలువడిన "భారత స్వాతంత్ర్యోద్యమం-తెలంగాణ ముస్లిం యోధులు"అనే 352 పుటల గ్రంథాన్ని ప్రచురించారు. మధ్య యుగాల చరిత్ర గురించి ప్రముఖ చరిత్ర పరిశోధకుడు డాక్టర్ రామ్ పునియాని, స్వాతంత్రోద్య మంలో పాల్గొన్న ముస్లింవీరుల గురించి సయ్యద్ నశీర్ అహ్మద్ సాధికారికంగా చెప్పగలరన్నారు. ప్రత్యేకంగా ఈ పుస్తకం తెలంగాణ సమాజం నుండి వచ్చిన వారైనా, ఇతరత్రా వేరే ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చి ఇదే తమ మాతృభూమిగా భావించిన వందలాది ముస్లిం యోధులను మనకు పరిచయం చేసింది. ఆ యోధులు హిందువులైనా, ముస్లింలైనా వారి జ్ఞాప కాలు నేటి తరానికి అందుబాటులో తేవడం పుస్తకం ప్రత్యేకత. తెలంగాణకు సంబంధించినంత వరకు ఈ పుస్తకం ఆ కొరత తీర్చింది. నశీర్ అహ్మద్ ఈ పుస్తకంలో ముస్లిం వీరులకే పరిమితం కాకుండా ఆయా ఉద్యమాల్లో పాల్గొన్న అనేకమంది హిందూ వీరులను కూడా మనకు పరిచయం చేశారు.

స్వతంత్ర భారతావని చరిత్రలో ముస్లింవీరుల పాత్రకు సరైన ప్రాధాన్యత, గౌరవం దక్కలేదన్న భావం నశీర్‌కుండేది. ఈ విషయంలో వామపక్షాలు, వామపక్షవాదులు కూడా నిర్లక్ష్య వైఖరినే ప్రదర్శించాయని అతను భావించేవాడు. కాంగ్రెస్ పార్టీ వంటి లౌకిక పార్టీలన్నీ ముస్లిం సమాజాన్ని ఓటు బ్యాంకుగా పరిగణించటం మొదలు పెట్టాయని భావించాడు. ఇది మెజారిటీ హిందూ సమాజానికి తామే అధినాధులమని చెప్పుకునే ఆరెస్సెస్ పరివారానికి అందివచ్చిన అవకాశమైంది. ముస్లిం సమాజం ఆర్థిక స్థితిగతుల మీద, వారి విద్య, ఉపాధి కల్పన మీద ప్రభుత్వ ఉద్యోగాల్లో వారి ప్రవేశం మొదలగు విషయాలను పరిశీలించి వారి పురోభివృద్ధి కోసం తగు సూచనలు చేయడానికి సచార్ కమిటీని ఆనాటి కేంద్ర ప్రభుత్వం నియమించింది. కమిటీ రిపోర్టు ప్రకారం కొన్ని రంగాల్లో ముఖ్యంగా, ప్రభుత్వ ఉద్యోగాలలో, ముస్లిం సమాజం దళిత వర్గాల కన్నా వెనుకబడి ఉండటం గమనంలోకి తీసుకోవాలి. విద్య తదితర రంగాలలో కూడా పూర్తి వెనుకబాటుకు గురయ్యారని ఆ నివేదిక పేర్కొంది.

ఈ నేపథ్యంలో నశీర్ అహమ్మద్‌కు ముస్లింలలో ఎందరో యోధులు స్వాతంత్ర్య సంగ్రామంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన విషయాలు 'టైం మిషన్'లోలా కండ్లముందు కదలాడింది. అది అతనిని భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర రచనకు, అందులో ముస్లిం సమాజం చేసిన అసమాన పోరాటాలు, త్యాగాల గురించి రాయడానికి పురికొల్పింది. కొందరు వ్యక్తులు ఒక సమూహంగా లేదా ఆర్థిక, అంగబలమున్న పెద్ద పెద్ద పరిశోధనా/ ప్రచురణ సంస్థలో లేదా విశ్వవిద్యాలయాలలోని చరిత్ర పరిశోధనా విభాగాలో చేయాల్సిన పనిని ఒక్కడే తలకెత్తుకున్నాడు. అతని కుటుంబ ఆర్థిక వనరులు అంతంత మాత్రమే అయినా వెరవలేదు. ఒకసారి తన గమ్యం నిర్ణయించుకున్న తరువాత వెనుతిరిగి చూడలేదు. ఎంత శ్రమకైనా ఓర్చుకున్నాడు. అంతటి కఠోర దీక్షతో మరుగున పడిన ఎందరో వీరులను మన కండ్లముందు సాక్షాత్కారింప జేసాడు. పలు సంస్థలు, జర్నలిస్టు మిత్రుల సహకారంతో, సహాయంతో ఆ మహానుభావుల వందలాది ఊహ చిత్రాలను సేకరించి మనకు అందించాడు. ఈ విషయ సేకరణ, పుస్తక ప్రచురణ ఒక ఎత్తు అయితే వాటిని ప్రజలకు పరిచయం చేయడంలో కూడా ఒక విధంగా ఒంటరి పోరాటమే చేసాడు. పుస్తక ప్రదర్శనలు, సమయోధుల చిత్రపటాల ప్రదర్శనలు, సెమినార్‌లు, సభలు, సమావేశాలు ఒకటేమిటి అన్ని మార్గాల్లో ఆ రచనలను భారతదేశంలోనే కాదు, విదేశాలలోని ప్రజల వద్దకు తీసుకెళ్లాడు. భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలోని ప్రధాన నగరాల్లో ఏదో ఒక కార్యక్రమం నిర్వహించి భారత స్వాతంత్ర్య సంగ్రామం చరిత్రను, చారిత్రక సంఘటనలను, అందులో ముస్లిం వీరుల ఘన చరిత్రను ప్రస్తుత తరానికి పరిచయం చేశాడు, చేస్తున్నాడు.





ఇప్పటివరకు భారత స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింల పాత్ర గురించి దాదాపు 24 పుస్తకాల వరకు మనకు అందించారు. ఈ గ్రంథాలు చాలావరకు ఆంగ్లం, హిందీ, ఉర్దూ, తమిళం, గుజరాతీ, కన్నడం భాషల్లో అనువదించబడి ప్రచురితమయ్యాయి. ఈ గ్రంథాలు చదివితే ముస్లిం సమాజం నుండి ఎందరు వీరులు మన దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారో మనకు అర్థం అవుతుంది. ఇదే సమయంలో ఇంకో విషయం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ రోజు తామే దేశ భక్తులం మిగతా వారంతా దేశ ద్రోహులు అని రోజూ అబద్ధ ప్రచారాలతో ఊదరగొట్టే సంఘ్ పరివార్ స్వతంత్ర పోరాటంలో ఏ ఒక్కరోజు, ఏ ఒక్క నిమిషం పాల్గొనలేదు. అయినా వర్తమాన భారతంలో పరివారం నాయకులు ప్రజలను మతం మత్తులో ముంచి హేతుబద్ధ ఆలోచనలకు ఆస్కారం లేకుండా చేస్తున్నారు. దీనికి తోడు ప్రజలను కులాల వారిగా, ప్రాంతాల వారీగా విడదీసి తమలో తాము కొట్లాడుకునేలా చేస్తున్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో కుల మత ప్రాంతీయతత్వాలకు అతీతంగా యువతను చైతన్యపరిచేందుకు వాస్తవ చారిత్రక పరిస్థితు లను ప్రజానీకానికి తెలియ పరిచేందుకు నశీర్ రచనలు తోడ్పడతాయనడంలో ఎటువంటి సందేహంలేదు. ఈ రోజు రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాదు యావత్ భారతదేశంలో కూడా మాతృభూమి విముక్తి కోసం సాగిన స్వాతంత్ర్య పోరాటంలో కాని, అన్యాయానికి వ్యతిరేకంగా జరిగిన వందలాది పోరాటాలలో పాల్గొన్న లక్షలాది ముస్లిం వీరుల గురించి గానీ, సాధికారికంగా ఆధారాలతో సహా చెప్పగల వ్యక్తి అనుకోవచ్చు.

> ఈ రోజు తామే దేశ భక్తులం మిగతా వారంతా దేశ ద్రోహులు అని రోజూ అబద్ధ ప్రచారాలతో ఊదరగొట్టే సంఘ పరివారం స్వతంత్ర పోరాటంలో ఏ ఒక్కరోజు, ఏ ఒక్క నిమిషం పాల్గొనలేదు. అయినా వర్తమాన భారతంలో పరివారం నాయకులు ప్రజలను మతం మత్తులో ముంచి హేతుబద్ధ ఆలోచనలకు ఆస్కారం లేకుండా చేస్తున్నారు. దీనికి తోడు ప్రజలను కులాల వారిగా, ప్రాంతాల వారీగా విడదీసి తమలో తాము కొట్లాడుకునేలా చేస్తున్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో కుల మత ప్రాంతీయతత్వాలకు అతీతంగా యువతను చైతన్యపరిచేందుకు వాస్తవ చారిత్రక పరిస్థితులను ప్రజానీకానికి తెలియ పరిచేందుకు నశీర్ రచనలు తోడ్పడతాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

"భారత స్వాతంత్రోద్యమం- తెలంగాణ ముస్లిం యోధులు" పుస్తకం గురించి. బీజ రూపంలో ఇంతకు ముందు రాసిన తన పుస్తకాలలో తెలంగాణా ముస్లిం యోధులలో కొందరి గురించి నశీర్ అహమ్మద్ ప్రస్తావించారు. స్వాతంత్ర్యానికి పూర్వం భారత దేశం బ్రిటిష్ ఇండియాగా, స్థానిక సంస్థానాలుగా విభజించబడి విభిన్న రాజుల ఏలుబడిలో ఉన్నది. కొన్ని సంస్థానాలు హిందూ రాజుల ఏలుబడిలో, మరికొన్ని సంస్థానాలు ముస్లిం రాజుల ఏలుబడిలో ఉన్నాయి. అప్పటి హైదరాబాద్ సంస్థానం (రాజ్యం) ముస్లిం నవాబైన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఆధీనంలో ఉంది. ఇది స్వాతంత్ర పూర్వ భారత దేశంలో అతి పెద్ద సంస్థానం. ఆసఫ్ జాహి వంశీయులు హైదరాబాద్ రాజ్యాన్ని 1724 లో ఏర్పాటు చేసిన తర్వాత భారతదేశంలో అతి పెద్ద సంస్థానంగా అవతరించింది. ఆ తరువాత కాలంలో ఈస్టిండియా కంపెనీ అధికారం బాగా స్థిరపడుతున్న కాలంలో అధికారంలోకి వచ్చిన నిజాం వంశపు రాజులు రకరకాల రాజీల కింద శ్రీకాకుళం నుండి గుంటూరు వరకు, ఆ తర్వాత దత్తమండలంగా ప్రసిద్ధిచెందిన బళ్లారి జిల్లాతో సహా ఇప్పటి రాయలసీమను బ్రిటిష్ వారికి ధారాదత్తం చేశారు. అదే సందర్భంలో బ్రిటిష్ వారికి నమ్మకమైన మిత్రులుగా నిజాం నవాబులు రూపాంతరం చెందారు. స్వాతంత్ర్య ఉద్యమగాలులు భారతదేశమంతా ఉధృతంగా వీస్తున్నాయి.అవి సంస్థానాల ప్రజలను కూడా ప్రభావితం చేయడం మొదలుపెట్టాయి. నిజాం లొంగుబాటు విధానాలకు వ్యతిరేకంగా కులమతాలకతీతంగా హిందూ ముస్లింలు సమైక్యంగా ఉద్యమించిన చరిత్రను, అందులో కొందరు రాజ కటుంబీకులు కూడా పాల్గొని దీర్ఘకాలం ఖైదీలుగా బంధించబడిన చరిత్రను నశీర్ ఈతరానికి తెలియజేయడం అభినందనీయం.

మరీ ముఖ్యంగా నిజాం దర్బార్‌లో పనిచేస్తున్న నూరల్ ఉమ్రా బహదూర్, రాజ కుటుంబీకుడైన మీర్ గోహర్ అలీఖాన్, బ్రిటిష్ రెసిడెంట్ మీద సాహసోపేతమైన దాడి చేసిన పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ లాంటి త్యాగధనుల చరిత్ర నేటితరం తెలుసుకోవాలి. ఈ తుర్రేబాజ్ ఖాన్ సాహసోపేతమైన చర్య కారణంగానే ఇప్పటికీ "నువ్వేమైనా తురుంఖాన్ వా" అనే నానుడి తెలంగాణ ప్రజల నోళ్లలో నానుతూ ఉంది. వీరే కాకుండా స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్న సయ్యద్ బద్రుల్ హసన్, మరో నెల రోజుల్లో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి ముందు రజాకార్ మూకల క్రూరమైన దాడిలో మృతి చెందిన 'ఇమ్రోజ్' ఉర్దూ దినపత్రిక ప్రచురణకర్త, సంపాదకులు షోయబుల్లాఖాన్ చరిత్రను మరోసారి గుర్తు చేశారు. సంస్థానంలో జరిగిన బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమం కానీ, స్వతంత్ర భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం కొరకు జరిగిన ఉద్యమం కానీ, భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టి చాకిరీ విముక్తి కొరకు, జమీందార్ల, జాగీర్ దారుల పీడనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో కానీ కుల మతాల ప్రసక్తి లేకుండా అందరు భుజం భుజం కలిపి పోరాడిన సంగతిని సోదాహరణంగా తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సంస్థానంలో రాజు ముస్లిం మతానికి చెందిన వాడనే విషయం పరిగణనలోకి తీసుకుంటే కానీ మనకు న్యాయం కోసం, స్వాతంత్ర్యం కోసం ముస్లిం వీరుల త్యాగాలు అర్థం కావు.

కట్టుకథలు, పుకార్లు రాజ్యమేలుతున్న నేటి కలుషిత వాతావరణంలో "భారత స్వాంత్ర్యోద్యమం: తెలంగాణ ముస్లిం యోధులు" చరిత్ర పుస్తకం రావడం ముదావహం.ఈ పుస్తకాన్ని ముఖ్యంగా హిందూ,ముస్లిం తారతమ్యం లేకుండా యువకులంతా చదివి చరిత్రను సరైన రీతిలో అర్థం చేసుకోవాలి.

సెల్ : 9490300280

యూనియన్ బ్యాంక్ / Union Bank of India

మాధాపూర్ బ్రాంచ్ (12821)
1-11/86, సర్వే నెం.55/ఇ (పార్ట్), కిమ్స్ హాస్పిటల్ ప్రాంగణం, కొండాపూర్, హైదరాబాద్-500018.

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

టు: 1) మెసర్స్ జెపి టెంట్ హౌస్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని: శ్రీమతి తన్నీరు వేణు కుమారి, ఫ్లాట్ నెం. 311/ఎ, రంగనాథ్ నగర్ కాలనీ, గోపన్‌పల్లి, హైదరాబాద్-500019. మెసర్స్ జెపి టెంట్ హౌస్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని: **శ్రీమతి తన్నీరు వేణు కుమారి, భర్త: తన్నీరు ప్రసాద్**, ఇంటి నెం.4-915/బి, మార్తాండ్‌నగర్, హఫీజ్‌పేట్, మియాపూర్, హైదరాబాద్-500049. **హామీదారు & తనఖా పెట్టినవారు:** మృతి చెందిన శ్రీ గుంజి చంచు రామయ్య యొక్క ఎస్టేట్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న చట్టబద్ధమైన వారసులు: ఇంటి నెం.1-57/265/బి, శ్రీరామ్ నగర్ కాలనీ, చిరాగ్ పబ్లిక్ స్కూల్ దగ్గర, హైదరాబాద్.

సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్షన్ 13(3) ప్రకారం జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ఇందుమూలంగా తమరికి అనగా మెసర్స్ జెపి టెంట్ హౌస్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని పేరు: **శ్రీమతి తన్నీరు వేణు కుమారి, భర్త: తన్నీరు ప్రసాద్** వారికి తెలియజేయునది ఏమనగా తమరు మాధాపూర్ బ్రాంచ్ -12821 వారి నుంచి పొందిన రుణాలకు సంబంధించి బకాయిలను/వాయిదాలను/వడ్డీని చెల్లించడంలో విఫలమైన కారణంగా ఆర్‌బిఐ యొక్క మార్గదర్శకాలు, ఇన్‌కమ్ రికగ్నిషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ నామ్స్ ప్రకారం తమరి యొక్క ఖాతాను/ఖాతాలను తేది:29-06-2024న ఎన్‌పిఏగా వర్గీకరించడం జరిగింది. తేది:29-06-2024 నాటికి బకాయి ఉన్న మొత్తం **రూ.40,31,777.49 (రూపాయలు నలభై లక్షల ముప్పై ఒకటి వేల ఏడు వందల డెబ్బై ఏడు మరియు నలభై తొమ్మిది పైసలు మాత్రమే)** మీ అకౌంట్స్ ప్రకారం ఉన్న బకాయిని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. మెసర్స్ జెపి టెంట్ హౌస్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని పేరు: **శ్రీమతి తన్నీరు వేణు కుమారి, భర్త: తన్నీరు ప్రసాద్** వారి నుంచి బ్యాంక్ వారికి బకాయి ఉన్న మొత్తం దిగువ ఖాతాకు సంబంధించిన వివరాలు చూపబడినవి:

రుణ స్వభావం	ఎన్‌పిఏ అనగా 29-06-2024 నాటికి బకాయి ఉన్న మొత్తం	అప్లయి చేయబడని వడ్డీ తేది:29-06-2024 నాటికి	పీనల్ వడ్డీ (సాధారణం)	బ్యాంక్ ద్వారా అయిన ఖర్చు/ ఛార్జీలు	మొత్తం బకాయిలు
టర్మ్ లోన్ 12821618000002	Rs. 39,20,000.00	Rs. 110983.49	Rs. 794.00	Rs. 0.00	Rs. 40,31,777.49
బకాయిలు					40,31,777.49

బకాయి ఉన్న మొత్తాలు లేదా బ్యాంక్ వారికి బకాయి ఉన్న మొత్తం, మెసర్స్ జెపి టెంట్ హౌస్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని పేరు: శ్రీమతి తన్నీరు వేణు కుమారి, భర్త తన్నీరు ప్రసాద్ వారు మరియు హామీదారులంతా డాక్యుమెంట్లను 30, డిసెంబర్,2022 తేదీన ఎగ్జిక్యూట్ చేయబడింది మరియు తద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ సృష్టించబడింది.

తనఖా పెట్టిన స్థిరాస్తికి సంబంధించిన వివరాలు దిగువ చూపబడింది:
ఆస్తికి సంబంధించి స్థలం మరియు భవనం యొక్క ఇంటి నెం.2-89/2/6/8/5/1, ప్లాట్ నెం.310 ఉత్తర భాగం, సర్వేనెంబర్లు 158, 159/బి, రంగనాథ నగర్, గోపన్‌పల్లి గ్రామం,హైదరాబాద్, దీని యొక్క విస్తీర్ణం 200చ.గ. సదరు ఆస్తి **శ్రీ గుంజి చంచు రామయ్య, తండ్రి: స్వర్గీయ జి.యానంది**కి చెందినది. దీని యొక్క హద్దులు: తూర్పు:33' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.313, ఉత్తరం: ప్లాట్ నెం.311, దక్షిణం: ప్లాట్ నెం.310.

దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం బకాయి ఉన్న మొత్తం **రూ.40,31,777.49 (రూపాయలు నలభై లక్షల ముప్పై ఒకటి వేల ఏడు వందల డెబ్బై ఏడు మరియు నలభై తొమ్మిది పైసలు మాత్రమే)** తేది:29-06-2024న ఎన్‌పిఏగా పేర్కొనబడింది, సదరు మొత్తాన్ని భవిష్య వడ్డీ మరియు చార్జీలతో పాటుగా కలుపుకొని ఒప్పంద వడ్డీ రేటుతో పాటుగా లోన్ డాక్యుమెంట్‌లోని నిబంధనలకు అనుగుణంగా నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించకపోయినట్టయితే సదరు యాక్ట్ ప్రకారం బ్యాంక్‌కు ఉన్న హక్కులను సద్వినియోగం చేసుకొని సెక్యూర్డ్ ఆస్తుల యొక్క విక్రయం ప్రక్రియ నిర్వహించబడును.
సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు ముట్టిన అనంతరరం సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి దినసరి కార్యకలాపాల్లో భాగంగా ఎలాంటి కార్యకలాపాలను నిర్వహించొద్దు, ఎలాంటి కార్యకలాపాలను నిర్వహించాలని భావించినా కచ్చితంగా బ్యాంక్ నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది.
సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ 8 ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర వివరాలను పొందవచ్చును.

తేది:31-07-2024
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎక్స్‌టర్నల్ నిధులను సద్వినియోగం చేసుకోవాలి

ఐసీఏఆర్ చైర్మెన్ డాక్టర్ ఎస్‌కే చౌదరి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్
వివిధ ప్రాజెక్టుల కింద ఇస్తున్న ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్(నిధులను)ను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఐసీఏఆర్ క్రిడా చైర్మెన్ డాక్టర్ ఎస్‌కే చౌదరి సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఐసీఏఆర్, సీఆర్‌ఐడీఏ క్యాంపస్‌లో 'ఎక్స్‌టర్నల్ ప్రాజెక్టుల'పై ఆయన రెండు రోజులపాటు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 30 మంది పాల్గొని ప్రాజెక్టుల పురోగతిపై వివరించారు. ఎస్‌కే చౌదరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్‌పై ప్రతి ఏటా రెండు దఫాలుగా సమీక్షలు నిర్వహించి, మరింత సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. ఎన్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్‌ల కింద ఉన్న సౌకర్యాలను ఆయన ప్రశంసించారు. వ్యవసాయం, కరువు పర్యవేక్షణ, నిర్వహణ, నీటి ఉత్పాదకత, పంటల సాగు, వరద బీమా తదితరాంశాలపై చర్చించినట్టు తెలిపారు. హయత్‌నగర్‌లోని కేవీకేలో వ్యవసాయ యంత్రాలు, సీడ్‌హబ్, సోలార్ పవర్డ్ మైక్రో ఇరిగేషన్ సిస్టమ్స్, బయోఫెర్టిలైజర్ ఉత్పత్తితో సహా అగ్రోఫారెస్ట్రీ సిస్టమ్‌లను బుధవారం ఆయన సందర్శించనున్నారు.

ఫారం నెం.యుఆర్‌సి-2
చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నోటీసు ఇవ్వవలసిన ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి), కంపెనీల (రిజిస్టర్ చేయుటకు అధికారం ఇవ్వబడిన) రూల్స్, 2014 లోని రూల్ 4(1)నకు అనుగుణంగా)

1. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, వాటాల ద్వారా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద ఒక కంపెనీ లిమిటెడ్‌గా నమోదు కాబడుతున్న **ఎస్.వి. ప్రెసీజన్ ఇన్‌స్ట్రుమెంట్స్**, ఒక రిజిస్టర్డ్ పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్‌కు సంబంధించి రిజిస్ట్రార్ ఎట్ హైదరాబాద్, తెలంగాణ వారికి ఇరవై ఒక్క రోజుల తరువాత.. కానీ, ముప్పై రోజులు ముగియుటకు ముందే దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించబడిందని కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366 యొక్క సబ్-సెక్షన్ (2)నకు అనుగుణంగా తెలియజేయడమైనది.
2. కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు దిగువ విధంగా కలవు :
(1) ఇండియన్ పార్ట్‌నర్‌షిప్ యాక్ట్, 1932 క్రింద ఏర్పాటైన రిజిస్టర్డ్ పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్‌గా ఉన్న, అనగా..'ఎస్.వి. ప్రెసీజన్ ఇన్‌స్ట్రుమెంట్స్' కు సంబంధించి, దానియొక్క ఆస్తులు మరియు అప్పులతో పాటు మరియు తయారీ, ఉత్పత్తి, కొనుగోలు, అమ్మకం, వాణిజ్యం, ఎగుమతి, దిగుమతి, అన్ని రకాల మెషిన్ షాప్ టూల్స్ డీల్ చేయుటకు., పరికరాలు, గేజ్‌లు, కొలత పనిముట్లు మరియు అన్ని రకాల ఖచ్చితత్వ పరికరాలు, చిన్న పనిముట్లు, పరికరాలు మరియు ఉపకరణాలు, యంత్ర పనిముట్లు మరియు ప్రతియొక్క వివరణ యొక్క యంత్రాలు మరియు వాటి యొక్క అన్ని ఉపకరణాల ఖచ్చితమైన కొలమానం మరియు తనిఖీ చేయుట,తయారీదారులుగా, ఉత్పత్తిదారులుగా, ట్రేడర్స్‌గా, డీలర్స్‌గా, ప్రిన్సిపాల్స్‌గా లేదా కమిషన్ ఏజెంట్లుగా కొనసాగుతున్న దానిని టేకోవర్ చేయుటకు..
(2) అన్ని రకాల ఖచ్చితత్వ కొలమాన పరికరాలు, గేజ్‌లు మరియు పనిముట్లను ప్రామాణికం, సర్వీస్ మరియు మరమ్మతులు చేయుటకు..దాంతోపాటు గేజ్‌లను సరైనరీతిలో వినియోగించుటకు, నిల్వ మరియు నిర్వహించుటకు ఇంజినీర్లకు శిక్షణ సమకూర్చడం.
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క ప్రతిని ఆఫీసు: షెడ్ నెం.11ఎ & 11బి, ఫేజ్ 3, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072 వద్ద పరిశీలించుకోవచ్చును.
4. ఈ దరఖాస్తును వ్యతిరేకించదలచిన ఏ వ్యక్తి అయినా వ్రాతపూర్వకంగా వారి అభ్యంతరాలను, ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవైఒక్క రోజుల్లోపు రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్(సిఆర్‌సి), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైయిర్స్(ఐఐసిఏ), ప్లాట్ నెం.6, 7, 8, సెక్టార్-5, ఐఎంటి మనేసర్, జిల్లా: గుర్గామ్(హర్యానా), పిన్‌కోడ్-122050 వారికి, పార్ట్‌నర్‌షిప్ కంపెనీకి పైన పేర్కొన్న దానియొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్దకు ఒక కాపీతోపాటు తెలయజేయవలెను.
తేది : 14 ఆగస్టు, 2024, హైదరాబాద్.
దరఖాస్తుదారు(ల) యొక్క పేర్లు :
ఎస్.వి. ప్రెసీజన్ ఇన్‌స్ట్రుమెంట్స్ కొరకు,
సం/-
1. ఉమాంగ్ హిమాన్షుషా (పార్ట్‌నర్)
2. సంధ్య హిమాన్షుషా (పార్ట్‌నర్)
3. వృతి సమీర్ బివిషి (పార్ట్‌నర్)

Orchasp Limited

CIN : L72200TG1994PLC017485
19 & 20, Moti Valley Trimulgherry, Secunderabad - 500015, Telangana.
Email id: secretarial@orchasp.com website: www.orchasp.com

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

పూర్తి మొత్తాలు రూ.లక్షల్లో, ఇపిఎస్ డేటా మినహా

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి
		30.06.2024	30.06.2023	31.03.2024	31.03.2024
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	350.28	305.88	421.45	1,404.54
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)-పన్నుకు ముందు	27.46	29.36	1.22	81.89
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం)-పన్ను తరువాత	22.83	25.31	0.75	67.95
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-	-
5	ఈక్విటీ వాటా మూలధనం	3,485.42	2,596.83	2,996.83	2,996.83
6	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు				
	బేసిక్ ఇపిఎస్ (రూ.) వార్షికం కానిది	0.007	0.02	0.0004	0.03
	డైల్యూటెడ్ (రూ.) వార్షికం కానిది	0.007	0.02	0.0004	0.03

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

పూర్తి మొత్తాలు రూ.లక్షల్లో, ఇపిఎస్ డేటా మినహా

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి
		30.06.2024	30.06.2023	31.03.2024	31.03.2024
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	350.28	305.88	421.45	1,404.54
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)-పన్నుకు ముందు	27.46	29.36	1.22	81.89
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం)-పన్ను తరువాత	22.83	25.31	0.75	67.95
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-	-
5	ఈక్విటీ వాటా మూలధనం	3,485.42	2,596.83	2,996.83	2,996.83
6	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు				
	బేసిక్ ఇపిఎస్ (రూ.) వార్షికం కానిది	0.007	0.02	0.0004	0.03
	డైల్యూటెడ్ (రూ.) వార్షికం కానిది	0.007	0.02	0.0004	0.03

గమనికలు: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజిలతో దాఖలుచేసిన 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక సమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్లు అనగా: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి. అవి కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.orchasp.com పై కూడా అందుబాటులో ఉన్నాయి.

For **Orchasp Limited**
సం/-
పి. చంద్రశేఖర్
మేనేజింగ్ డైరెక్టర్ & సిఎఫ్ఓ
DIN: 01647212

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13 ఆగస్టు, 2024

ATHENA GLOBAL TECHNOLOGIES LIMITED

3rd Floor, Western Wing, NCC House, Survey No. 64, Madhapur, Hyderabad - 500 082.

30.06.2024తో ముగిసిన మొదటి త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
	ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	340.31	24,855.21	336.92	419.35	25,034.84	339.83
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు గల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(274.07)	21,441.89	(270.61)	(489.83)	20,581.97	(637.17)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(274.07)	21,441.89	(270.61)	(489.83)	20,581.97	(637.17)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(284.69)	21,373.94	(248.35)	(474.14)	20,510.10	(617.35)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియుఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(283.03)	21,339.58	(280.81)	(472.57)	20,481.82	(649.79)
ఈక్విటీ వాటా మూలధనం	1,405.00	1,405.00	1,338.00	1,405.00	1,405.00	1,338.00
రిజర్వులు (గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)		21,143.52			18,455.85	
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/- చొప్పున)						
(ఎ) బేసిక్	(2.03)	159.75	(2.49)	(3.37)	153.29	(4.61)
(బి) డైల్యూటెడ్	(1.94)	152.34	(2.37)	(3.23)	146.19	(4.39)
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పున)						
(ఎ) బేసిక్	(2.03)	159.75	(2.49)	(3.37)	153.29	(4.61)
(బి) డైల్యూటెడ్	(1.94)	152.34	(2.37)	(3.23)	146.19	(4.39)

గమనికలు:
1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 12 ఆగస్టు, 2024న నిర్వహించినవ వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజిలతో దాఖలుచేసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజి వెబ్‌సైట్లు అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి.

For **Athena Global Technologies Limited**
సం/-
ఎం. సత్యేంద్ర
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 12-08-2024
ప్రదేశం: హైదరాబాద్

ఫారం నెం.యుఆర్‌సి-2
చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నోటీసు ఇవ్వవలసిన ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి), కంపెనీల (రిజిస్టర్ చేయుటకు అధికారం ఇవ్వబడిన) రూల్స్, 2014 లోని రూల్ 4(1)నకు అనుగుణంగా)

1. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, వాటాల ద్వారా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద ఒక కంపెనీ లిమిటెడ్‌గా నమోదు కాబడుతున్న **ప్రశంస కాంటర్స్ ఎల్ఎల్‌పి** కి సంబంధించి రిజిస్ట్రార్ ఎట్ హైదరాబాద్ వారికి పదిహేను రోజుల తరువాత.. కానీ, ముప్పై రోజులు ముగియుటకు ముందే దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించబడిందని కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366 యొక్క సబ్-సెక్షన్ (2)నకు అనుగుణంగా తెలియజేయడమైనది.
2. కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు దిగువ విధంగా కలవు : ఇండియాలో లేదా ఎక్కడైనా కన్‌స్ట్రక్షన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ వ్యాపారం కొనసాగించుటకు..
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క ప్రతిని ఆఫీసు: ప్లాట్ నెం.29, లేక్‌వ్యూ విల్లాస్, నేకనాంపూర్, రంగారెడ్డి, హైదరాబాద్-500089 వద్ద పరిశీలించుకోవచ్చును.
4. ఈ దరఖాస్తును వ్యతిరేకించదలచిన ఏ వ్యక్తి అయినా వ్రాతపూర్వకంగా వారి అభ్యంతరాలను, ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవైఒక్క రోజుల్లోపు రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్(సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్(ఐఐసిఏ), ప్లాట్ నెం.6, 7, 8, సెక్టార్-5, ఐఎంటి మనేసర్, జిల్లా: గుర్గామ్(హర్యానా), పిన్‌కోడ్-122050 వారికి, కంపెనీకి పైన దానియొక్క రిజిష్టర్డు ఆఫీసు వద్దకు ఒక కాపీతోపాటు తెలయజేయవలెను.
తేది : 14 ఆగస్టు, 2024.
దరఖాస్తుదారుల యొక్క పేర్లు :
1. శ్రీనివాస్ రెడ్డి రూపిరెడ్డి.
2. రూపిరెడ్డి వజ్రమ్మ.

TCI EXPRESS

LEADER IN EXPRESS

టిసిఐ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్
CIN: L62200TG2008PLC061781
రిజిస్టర్డు ఆఫీస్: ఫ్లాట్ నెం.లు 306& 307, 1-8-271 నుండి 273, అశోక భూపాల్ చాంబర్స్, ఎస్.పి.రోడ్, హైదరాబాద్-500 003, తెలంగాణ.
కార్పొరేట్ ఆఫీస్: టిసిఐ హౌస్, 69 ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్-32, గురుగ్రామ్-122001, హర్యానా.
Tel.: + 91 124 2384090-94, **E-mail:** secretarial@tciexpress.in, **Website:** www.tciexpress.in

30.06.2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.కోట్లలో వేరేవిధంగా పేర్కొన్నది తప్ప)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం
		30.06.2023	30.06.2023	31 మార్చ్, 2024	30.06.2024	30.06.2024	31 మార్చ్, 2024
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	295.26	306.35	1,260.97	295.26	306.35	1,260.97
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	30.46	42.87	173.97	29.65	42.87	173.97
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల&/లేదా అసాధారణ ఐటంలకు తరువాత)	30.46	42.87	173.97	29.65	42.87	173.97
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల&/లేదా అసాధారణ ఐటంలకు తరువాత)	23.11	32.33	131.69	22.30	32.33	131.69
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	22.82	32.60	132.26	22.01	32.60	132.26
6.	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.2/-)	7.67	7.66	7.67	7.67	7.66	7.67
7.	ఇతర ఈక్విటీ			696.38			696.30
8.	వాటా ఒక్కింటికి రాబడి -ఇపిఎస్ (వార్షికం కానిది)-రూ.లలో						
	బేసిక్ వాటా ఒక్కింటికి రాబడి	6.04	8.41	34.36	5.82	8.41	34.36
	డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రాబడి	6.02	8.40	34.27	5.80	8.40	34.27

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజీల వెబ్‌సైట్లు: (www.bseindia.com మరియు www.nseindia.com) పై మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.tciexpress.in) పై అందుబాటులో ఉంటాయి.
2) 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తరువాత 13 ఆగస్టు, 2024న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. వాటికి సంబంధించి పరిమిత సమీక్షను కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.

టిసిఐ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ కొరకు
చందర్ అగర్వాల్
(మేనేజింగ్ డైరెక్టర్)

ప్రదేశం: గురుగ్రామ్
తేది: 13 ఆగస్టు, 2024

ప్రజల్లో ధార్మిక చింతన, మానవతావాదాన్ని పెంపొందిస్తూ, సమాజసేవ చేస్తున్న ఇస్కాన్ సంస్థ కృషి ప్రశంసనీయమని దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఇస్కాన్ ప్రతినిధులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.

మంత్రుల పేషీల్లో అధికారుల కాలక్షేపం : ఎన్వీ సుభాశ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ పాలన గాడి తప్పిందనీ, మంత్రుల పేషీల్లో అధికారుల కాలక్షేపమే దానికి ప్రత్యక్ష ఉదహరణ అని బీజేపీ మీడియా ఇన్‌చార్జి ఎన్వీ సుభాశ్ విమర్శించారు. సీఎంతో పాటు మంత్రులు పెట్టుబడుల పేరుతో సొంత వ్యాపారాలను పెంచుకునేందుకు అమెరికా పర్యటనలో మునిగితేలుతున్నారనీ, అధికారులేమో ఇక్కడ కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు.

మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎనిమిది నెలల కాలంలో రేవంత్‌రెడ్డి సర్కారు రూ.50 వేల కోట్ల అప్పు చేయడం దారుణమని పేర్కొ న్నారు. బహిరంగ మార్కెట్ నుంచి రూ.57,112 కోట్లు, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.3,900 కోట్లు, ఇతర రుణాల పేరుతో వెయ్యి కోట్ల రూపా యలు సేకరించిందని తెలిపారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో శ్రీలంకలోని పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు.

ప్రభుత్వ గురుకులాల్లో కనీస సౌకర్యాలు లేవనీ, పిల్లలు విషజ్వరాలతో చనిపోతున్నారని వాపోయారు. ప్రజా పాలన గాడి తప్పిందని విమర్శించారు.

ప్రపంచ సవాళ్లను పరిష్కరించలేం

- జి-4 దేశాల తరపున భారత్ స్పష్టీకరణ

ఐక్యరాజ్య సమితి : ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో సంస్కరణలు తీసుకురాని పక్షంలో, ప్రస్తుతం ఎదురవుతున్న ప్రపంచ సవాళ్లను మండలి పరిష్కరించలేని అసమర్థంగా తయారవుతుందని జి-4 దేశాల తరపున భారత్ స్పష్టం చేసింది. శాశ్వత సభ్యుల కేటగిరీలో నెలకొన్న ప్రాతినిధ్య లోపాన్ని వెంటనే సరిదిద్దకపోతే మండలి కూర్పులో ప్రస్తుతం నెలకొన్న అసమానతలు సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయని, ప్రస్తుతం అంతర్జాతీయంగాఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించలేని విధంగా తయారవుతుందని భారత్ పేర్కొంది. బ్రెజిల్, జర్మనీ, జపాన్, భారత్ (జి-4) దేశాల తరపున ఐక్యరాజ్య సమితిలో భారత రాయబారి ఆర్.రవీంద్ర సోమవారం దీనిపై ప్రకటన చేశారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తన ప్రాథమిక బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడంలో విఫలమవుతోందని ఇటీవల అంతర్జాతీయంగా చోటు చేసుకుంటున్న భౌగోళిక, రాజకీయ సంఘటనలు రుజువు చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ శాంతి భద్రతలను పరిరక్షించడంలో ఘోరంగా విఫలమవుతోందన్నారు.

హరీశ్‌ను విమర్శించే స్థాయి పొన్నంకు లేదు

- మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రైతు రుణమాఫీకి సంబంధించి మాజీ మంత్రి హరీశ్‌రావును విమర్శించే స్థాయి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లేదని మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారంనాడిక్కడి తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల పక్షాన మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడితే పొన్నం సహా మంత్రులు పిచ్చి కూతలు కూస్తున్నారనీ, కేవలం వార్తాపత్రికల్లో హెడ్‌లైన్లలో ఉండేందుకు వారలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రూ.31 వేల కోటతో రుణమాఫీ అని, రూ.18 వేల కోట్లకే సరిపెట్టేలా ఉన్నారని విమర్శించారు.

బీఆర్ఎస్ కాల్‌సెంటర్‌కు రుణమాఫీపై ఇప్పటికే 75 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. పంద్రాగస్టున మూడో విడత రుణ మాఫీ అంటున్నారనీ, ఆ విడత తర్వాత సీఎం, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరగలేని పరిస్థితి ఉంటుందని విమర్శించారు. సమావేశంలో డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

ఖనిజ రంగ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకించండి

- కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటనను ఖండిస్తున్నాం : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఖనిజాల అన్వేషణలో ప్రయివేటు రంగానికి పెద్దపీట వేస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని ప్రజలంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చింది. మంగళవారం ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో ఖనిజ సంపదకు లోటు లేదనీ, అనుకున్న స్థాయిలో ఫలితాలు సాధించలేకపోతున్నందు వల్ల కార్పొరేట్, ప్రయివేటు విధానాలను శరవేగంగా అమలు చేస్తున్నామని కిషన్‌రెడ్డి చెప్పడం దారుణమని పేర్కొన్నారు. ప్రయివేటు రంగానికి అవసరమైన ప్రణాళికలను కూడా సిద్ధం చేస్తున్నామని ప్రకటించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటిదాకా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ పోతున్న మోడీ సర్కారు కన్ను ఇప్పుడు దేశ ఖనిజ సంపదపై పడిందనీ, దాన్ని కార్పొరేట్లకు దోచిపెట్టే ప్రయత్నాలను వేగతరం చేస్తున్నదని విమర్శించారు.

ఖనిజ అన్వేషణను ప్రయివేటు రంగానికి కట్టబెట్టే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రం నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని కోరారు. దేశ ఖనిజ సంపద, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా కార్మిక సంఘాలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఆసన్నమైందనీ, ఐక్యఉద్యమాల్లో కార్మికులు కలిసిరావాలని పిలుపునిచ్చారు.

కేసులు నాకు కొత్త కాదు

- అధికారులు వస్తుంటారు పోతుంటారు.. నేను లోకల్
- హైడ్రా కమిషనర్‌పై ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగనాథ్‌కు కొత్తగా వచ్చిన పదవి ఇష్టం లేనట్టుందన్నారు. అందుకే తనపై కేసు పెట్టారన్నారు. అధికారులు వస్తుంటారు పోతుంటారు, కానీ తాను మాత్రం లోకల్ అని అన్నారు. హైదరాబాద్ నందగిరిహిల్స్ హుడా లేఔట్ ఘటన నేపథ్యంలో మంగళవారం ఎమ్మెల్యే దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు. నందగిరిహిల్స్ హుడా లేఔట్ విషయంలో అధికారులు అతిగా ప్రవర్తిస్తున్నారన్నారు. పేదల గుడిసెలను కూల్చివేసే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. బస్తీవాసులకు దారి లేకుండా ప్రహరీ గోడ ఎలా కడతారని ప్రశ్నించినందుకే ఇవీడీఎం అధికారులు తనపై కేసు పెట్టారన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తనపై 190 కేసులున్నాయని, వాటికి భయపడేది లేదని అన్నారు. ఈ వ్యవహారంలో అధికారులకు ప్రివిలేజ్ నోటీసులు ఇస్తానని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. దాంతోపాటు సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు.

అసలేం జరిగిందంటే..

ఈ నెల 10న ఎమ్మెల్యే దానం నాగేందర్ జూబ్లీహిల్స్ డివిజన్‌లోని నందగిరిహిల్స్ గురుబ్రహ్మ నగర్‌కు చేరుకుని ఆక్రమణదారులను రెచ్చగొట్టారని, ఎమ్మెల్యే సమక్షంలోనే ఆక్రమణదారులు పార్కు గోడను కూల్చేసినట్టు జీహెచ్ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పాపయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే దానం నాగేందర్‌తోపాటు.. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ పోలీసులను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేతో పాటు మరో ఇద్దరు బస్తీవాసులపై కేసు నమోదు చేశారు.

సీపీఎస్‌ను రద్దు చేయాల్సిందే

- నాలుగు డీఏలను విడుదల చేయాలి : ఏఐఎస్‌జీఈఎఫ్ డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేయాల్సిందేనని అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం హైదరాబాద్‌లోని టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో ఏఐఎస్‌జీఈఎఫ్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఆ సంఘం అధ్యక్షులు సుభాష్ లంబాజీ, ప్రధాన కార్యదర్శి ఎ శ్రీకుమార్, టీఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణగౌడ్, హైదరాబాద్ నగర అధ్యక్షులు శ్రీకాంత్, ఆదిలాబాద్ అధ్యక్షులు అశోక్, నాయకులు బుచ్చిరెడ్డి, హరితోపాటు 28 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్రంలో బకాయి ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని తెలిపారు.

పీఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించాలని పేర్కొన్నారు. ఉద్యోగులకు ఆరోగ్య కార్డులను వెంటనే అమలు చేయాలని తెలిపారు. బకాయి ఉన్న వివిధ రకాల బిల్లులను విడుదల చేయాలని పేర్కొన్నారు. అగ్రికల్చర్, మార్కెటింగ్ కమిటీ, లైబ్రరీ, వైద్యవిధాన పరిషత్ ఉద్యోగులకు 010 పద్దు ద్వారా జీతభత్యాలు అమలు చేయాలని కోరారు. భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ ఉద్యోగులకు వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

వరంగల్‌లో ఇంటర్మీడియెట్ ఆర్జేడీ కార్యాలయం పునరుద్ధరణ

- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) కార్యాలయాన్ని వరంగల్‌లో రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించింది. ఈ మేరకు ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ శృతి ఓజా మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు. హన్మకొండలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఆర్జేడీ కార్యాలయాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రత్యేక కార్యాలయం ఏర్పాటయ్యే వరకు అక్కడ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఆర్జేడీ కార్యాలయానికి సంబంధించిన బోధనేతర సిబ్బంది డీఐఈవో కార్యాలయంలో పనిచేస్తున్న వారు తిరిగి ఆర్జేడీ కార్యాలయంలో పనిచేయాలని కోరారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. వరంగల్‌లో ఉన్న ఆర్జేడీ కార్యాలయాన్ని గతంలో హైదరాబాద్‌కు తరలించిన విషయం తెలిసిందే.

కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్‌కు నేడు శంకుస్థాపన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ హైదరాబాద్‌లో తన కొత్త క్యాంపస్‌కు గురువారం శంకుస్థాపన చేయనున్నది. అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కాగ్నిజెంట్ కంపెనీ సీఈవో రవికుమార్‌తో చర్చలు జరిపారు. న్యూజెర్సీలో ఈనెల ఐదున రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందానికి అనుగుణంగా కాగ్నిజెంట్ కంపెనీ పది రోజుల్లోనే కొత్త క్యాంపస్ విస్తరణకు శ్రీకారం చుట్టింది. ఒప్పందంలో భాగంగా తమ కంపెనీ విస్తరణ ప్రణాళికలను ముందుగానే వెల్లడించింది. హైదరాబాద్‌లో 10 లక్షల చదరపు అడుగుల కొత్త క్యాంపస్‌ను నెలకొల్పుతామనీ, అదనంగా 15 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ప్రకటించింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త క్యాంపస్ ఫోకస్ చేయనున్నది.

రీడిజైన్లతో తడిసి మోపెడు

- కేసీఆర్ కమీషన్ల కోసం కక్కుర్తిపడ్డారు : మంత్రులు ఉత్తమ్, పొంగులేటి విమర్శ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులను రీడిజైన్ల పేరుతో పేర్లు మార్చి ఖర్చును నాలుగింతలు పెంచారని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కమీషన్ల కోసం మాజీ సీఎం కేసీఆర్ కక్కుర్తి పడ్డారని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు వస్తుందనే కారణంతో రీడిజైన్ చేశారన్నారు. రాష్ట్రంలో నీటిపారుదల శాఖను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ సర్కారు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి, నామమాత్రపు ఆయకట్టుకు సాగునీరు ఇచ్చిందని విమర్శించారు. హైదరాబాద్‌లోని జలసౌధలో సమాచార, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టు మూడు పంపులను సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించనున్నట్టు తెలిపారు. 2026, ఆగస్టు 15 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించారు. ' కాళేశ్వరం ప్రాజెక్టుకు గత ప్రభుత్వం రూ. లక్షల కోట్లు వ్యయం చేసి లక్ష ఎకరాలకు కూడా సాగునీరు ఇవ్వలేదు.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు, సీతారామా ప్రాజెక్టుకు రూ. 7,436 కోట్లు ఖర్చు చేసిన అప్పటి ప్రభుత్వం ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పదేండ్ల అధికారంలో కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు కేటాయిస్తున్నామని' తెలియజేశారు. బీఆర్ఎస్ నేతలు మాత్రం కాంగ్రెస్ సర్కారును విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. వైఎస్సార్ హయాంలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టులు చేపట్టారని చెప్పారు

కనీసం డ్రైరన్ కూడా చేయలేదు:పొంగులేటి

సీతారామా ప్రాజెక్టుకు రూ.18,231 కోట్లకు గాను రూ. 7230 కోట్లు మాత్రమే ఖర్చు పెడితే 90 శాతం పనులు ఎలా పూర్తవుతాయని రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. మోటార్లు బీఆర్ఎస్ హయాంలోనే బిగించారని విమర్శించారు. కమీషన్ ఎక్కువ వస్తుంది కాబట్టే ముందు మోటార్లు పెట్టారన్నారు. కానీ కనీసం డ్రైరన్ కూడా చేపట్టలేదని చెప్పారు. గత మూడు ఎన్నికల్లో ఖమ్మం జిల్లా ప్రజలు బీఆర్ఎస్‌కు ఇచ్చింది ఒక్కటే సీటు.. ఇక భవిష్యత్‌లో బిగ్ జీరో నేనని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో ఆ ఒక్క సీటు కూడా నా బొమ్మ పెట్టుకుని నా శిష్యుడే గెలిచాడని చెప్పారు. బీఆర్ఎస్ మాదిరిగా గత ప్రభుత్వం చేసిన పనులను తమ ప్రభుత్వం చేసినట్టుగా చెప్పడం లేదన్నారు. ఖమ్మం పౌరుషం ఏంటో నీ మామను అడుగు హరీశ్‌రావు అని వ్యాఖ్యానించారు. ఖమ్మం ప్రజలను ఎంత తక్కువ గోకితే ఆయనకు అంత మంచిదని అన్నారు.

ప్రెస్‌మీట్ ముఖ్యాంశాలు : మంత్రుల మాటల్లోనే

1.గోదావరి నది కుడి ఒడ్డున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని దుమ్ముగూడెం వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది.

2.ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లోని రైతుల ఆయకట్టుకు, సాగునీటితో పాటు ప్రజలకు తాగునీరు, పారిశ్రామిక నీటి అవసరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించాలనేది లక్ష్యం.

3. నాగార్జునసాగర్ ఆయకట్టుతో పాటు వైరా, లంకాసాగర్, పాలేరు ప్రాజెక్టుల కింద ఆయకట్టు స్థిరీకరణకు ఈ నీటిని అనుసంధానం చేయాలనేది సంకల్పం.

4. 3.28 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుతో పాటు 3.45 లక్షల ఎకరాల పాత ఆయకట్టు స్థిరీకరణతో కలిపి మొత్తం 6.73 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

5. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు రూ.18,286 కోట్ల అంచనాతో పరిపాలనా అనుమతులు జారీ చేసింది.

6. 2016 నుంచి 2023 నవంబర్ వరకు గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై రూ.7436 కోట్లు ఖర్చు పెట్టింది. అందులో రూ.5472 బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు. మిగతా రూ.1964 కోట్లు ప్రభుత్వ వాటా.

7.రూ. 7400 కోట్లు ఖర్చు పెట్టి ఎక్కడికక్కడ పనులు వదిలేసింది. ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. సీతారామ ప్రాజెక్టును నిరుపయోగంగా వదిలేసింది కేసీఆర్ ప్రభుత్వం.

బీఆర్ఎస్ హయాంలో కనీసం 40 శాతం పనులు కూడా పూర్తి కాలేదు.

8.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఈ ప్రాజెక్టుకు మోక్షం కలిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మిగిలిన పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తయ్యాయి. జూన్ 26వ తేదీన డ్రైరన్, 27వ తేదీన వెట్ రన్ ట్రయల్స్ విజయవంతంగా నిర్వహించింది.

9.ఈ ప్రాజెక్టు కాల్వను తవ్వి ఎక్కడికక్కడ వదిలేసిన దుర్మార్గం కేసీఆర్ ప్రభుత్వానిది. ఉన్న నీటిని ఎలా వాడుకోవాలనే ఆలోచనతో ముందడుగు వేసింది కొత్త ప్రభుత్వం.

10.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీతారామ ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చు వృధా కాకుండా ఉండేందుకు అవసరమైన చర్చలు జరిపింది. ముఖ్యమంత్రి భద్రాచలం పర్యటనకు వెళ్లినప్పుడు ఈ ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులతో చర్చించి వెంటనే రాజీవ్‌గాంధీ లింక్ కెనాల్‌ను ప్రతిపాదించింది.

11.ఈ లిఫ్ట్ ద్వారా వచ్చే నీటిని 8.6 కిలోమీటర్ల లింక్ కెనాల్ (రాజీవ్ కాల్వ) ఏర్పాటు చేసి నాగార్జునసాగర్ కెనాల్‌కు అనుసంధానం చేయటం రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయం.

12.కేవలం రూ. 75 కోట్లు ఖర్చు పెట్టి రాజీవ్ లింకు కెనాల్ ను మూడు నెలల్లో పూర్తి చేయటం కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. విద్యుత్ సరఫరా, పంపింగ్ స్టేషన్లతోపాటు గత ప్రభుత్వం వదిలేసిన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తొమ్మిది నెలల్లోనే రూ.482 కోట్లు విడుదల చేసింది.

13.ఆగస్టు 15న వైరాలో ఈ రాజీవ్ లింక్ కెనాల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. దీంతో దాదాపు 1.5 లక్షల ఎకరాలకు సాగునీరందుతుంది. తద్వారా సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని ఆయకట్టు రైతుల సాగునీటి కొరత తీరటంతో పాటు కొత్త ఆయకట్టుకు ప్రయోజనం చేకూరుతుంది.

14. పంపుహౌజ్‌లు, సగం కాల్వలు తవ్వి వదిలేసి ఇప్పుడు అది తమ గొప్పతనమైనట్టు బీఆర్ఎస్ లీడర్లు పోటీ పడి అబద్ధాలు చెబుతున్నారు.

ప్రాణాలు అడ్డు పెట్టైనా భూములు కాపాడుకుంటాం

- ఫార్మా కంపెనీ పేరుతో కలుషితం చేస్తే ఊరుకోం : వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు
- కొడంగల్‌లో భూసదస్సు



నవతెలంగాణ-కొడంగల్

అభివృద్ధి పేరుతో పేదల భూములు గుంజుకుంటామంటే.. ఊరుకునేది లేదని, ప్రాణాలను అడ్డు పెట్టైనా వాటిని రక్షించుకుంటామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అన్నారు. ఫార్మా కంపెనీ పేరుతో ఇక్కడ భూమిని కలుషితం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య అధ్యక్షతన మంగళవారం భూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ.. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదన్నారు. కానీ, ప్రజలను ముంచి.. కార్పొరేట్ శక్తులకు, కాంట్రాక్టర్లకు మేలు చేస్తామంటే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇక్కడ ఫార్మా కంపెనీపై ప్రజల అభిప్రాయం ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. నాలుగు నెలల ముందు ఫార్మా కంపెనీ రాదని చెప్పిన ముఖ్యమంత్రి.. ఇప్పుడు ఎందుకు తీసుకొస్తున్నారని అన్నారు. వేల ఎకరాల సీలింగ్ భూమి ఉందని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దాన్ని కొడంగల్ అభివృద్ధికి వాడుకోవచ్చుని సూచించారు. కేవలం ఎస్సీ, ఎస్టీల భూములు ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. భూ బాధితులందరూ ఐక్యంగా ఉండి భూములను రక్షించుకునేందుకు పోరాటం చేద్దామన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల సంఘం నాయకులు కొత్తూరు చంద్రయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి ఎరన్‌పల్లి శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, వ్యకాస జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మల్కయ్య, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు

రంగారెడ్డి కలెక్టరేట్‌లో 'ధరణి' దందా..

- 14 గుంటల భూమి క్లియరెన్స్‌కు రూ.8లక్షలు డిమాండ్
- ఏసీబీకి చిక్కిన అదనపు కలెక్టర్, సీనియర్ అసిస్టెంట్
- నిఘా పెట్టి పట్టుకున్న ఏసీబీ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి/ పెద్ద అంబర్‌పేట్

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో 'ధరణి' దందా వెలుగులోకి వచ్చింది. అదనపు కలెక్టర్, సీనియర్ అసిస్టెంట్ రూ.8లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. గతంలో పలువురు కలెక్టర్లపై కూడా ఆరోపణలు వచ్చాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. జక్కిడి ముత్యంరెడ్డి అనే వ్యక్తికి చెందిన 14 గుంటల భూమి నిషేధిత జాబితాల్లో ఉంది. ఆ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులను కోరాడు. అందుకు సీనియర్ అసిస్టెంట్ రూ. 8లక్షలు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. అనంతరం బాలాపూర్ మండలం గుర్రంగూడ ఎక్స్‌రోడ్డు వద్ద సోమవారం రాత్రి ముత్యంరెడ్డి నుంచి సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్‌రెడ్డి రూ.8 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకుని విచారించారు. అదనపు రెవెన్యూ కలెక్టర్ భూపాల్‌రెడ్డి తీసుకొమ్మంటేనే నగదు తీసుకున్నట్టు ఆయన చెప్పారు. దాంతో ఏసీబీ అధికారులు మదన్ మోహన్‌రెడ్డితో జేసీకి ఫోన్ చేయించారు. డబ్బులు తీసుకుని పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగు రోడ్డు వద్దకు రావాలని జేసీ చెప్పారు. దాంతో అదే రోజు రాత్రి మదన్ మోహన్‌రెడ్డితోపాటు అక్కడకు వెళ్లిన ఏసీబీ అధికారులు.. అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డిని పట్టుకున్నారు. అనంతరం వీరి ఇద్దరిని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి తీసుకెళ్లి జేసీ ఛాంబర్‌లో రాత్రంతా సోదాలు చేశారు. మంగళవారం ఉదయం తెల్లవారుజామున నాగోల్ బండ్లగూడలోని హిందూ హరణ్య విల్లాలోని అదనపు రెవెన్యూ కలెక్టర్ భూపాల్‌రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. అనంతరం ఇరువురిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

భారీ మొత్తంలో డాక్యుమెంట్లు స్వాధీనం

అదనపు రెవెన్యూ కలెక్టర్ భూపాల్‌రెడ్డి నివాసంలో సోదాల సందర్భంగా ఏసీబీ అధికారులకు పెద్దఎత్తున డాక్యుమెంట్స్ లభ్యమైనట్టు సమాచారం. రూ.16లక్షలతోపాటు ప్లాట్లు, వ్యవసాయ భూములకు సంబంధించిన డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న స్థిరాస్తులను, నగదును ఏసీబీ కోర్టుకు సమర్పించారు. ఈ పత్రాల ఆధారంగా ఆదాయానికి మించి ఆస్తులను కూడగట్టినట్టు అధికారులు గుర్తించారు. ఈ దాడుల్లో ఏసీబీ సిటీ రేంజ్-1 డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు జానకిరామ్ రెడ్డి, నరేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదరికం లేని గ్రామం నా కల

- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో గ్రామ రోజ్‌గార్ సేవక్‌కు ఆన్‌లైన్ కోర్సు ప్రారంభం



నవతెలంగాణ-రాజేంద్రనగర్

పేదరికం లేని గ్రామం తన కల.. గ్రామ స్వరాజ్ రావాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో మంగళవారం జరిగిన జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ 66వ జనరల్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీకి చెందిన జేఎన్‌యూ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపీఏ), పీహెచ్‌డీకి సంబంధించి రెండు అవగాహన ఒప్పందాలపై ప్రముఖుల సమక్షంలో సంతకాలు చేశారు. గ్రామ్ రోజ్‌గార్ సేవక్ (జీఆర్ఎస్) కోసం ఆన్‌లైన్ కోర్సును కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ.. 'గ్రామాల్లో అందరికీ ఉపాధి కల్పించాలి.. పేదరికం పోవాలి.. గ్రామ స్వరాజ్ రావాలని మహాత్మా గాంధీ కన్న కల.. అది నెరవేరాలంటే మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ గ్రామాల అభివృద్ధికి పాటు పడాలి' అని అన్నారు. గ్రామాలకు సరైన రహదారి కనెక్టివిటీ, తాగునీరు, పటిష్టమైన, విశాలమైన పాఠశాల భవనాలు, పంచాయతీ భవనాలు, ఆరోగ్య సౌకర్యాలు మొదలైనవి అవసరం అని చెప్పారు.

అనంతరం రూరల్ టెక్నాలజీ పార్కును సందర్శించి పీఎంఏవై-జి మోడల్ హౌస్ (డబుల్ బెడ్రూం)ను మంత్రి ప్రారంభించారు. ఈ ఇంటిని 409.5 చదరపు అడుగులలో నిర్మించారు. చదరపు అడుగుకు రూ.987 చొప్పున రూ.4.04 లక్షలతో దీనిని నిర్మించారు. పునాది కోసం రాండమ్ రబుల్ స్టోన్, ఇటుక స్తంభాలు వాడారు. ఆర్‌సిసి బీమ్‌లు, కెమికల్ ట్రీట్ చేసిన వెదురు స్ట్రిప్స్‌తో బామ్‌క్రీట్ వాల్లింగ్, కోనికల్ టైల్స్ రూఫింగ్, ఫ్లోరింగ్ కోసం స్థానికంగా లభించే రాళ్లు, ఆవు పేడ ఆధారిత పెయింట్‌తో పెయింట్ చేయడం వంటి సాంకేతికతలతో ఇల్లు నిర్మించడం దీని ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శైలేష్ కుమార్‌సింగ్, ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్రకుమార్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి తనూజా ఠాకూర్, అదనపు కార్యదర్శి కరొలిన్ ఖోంగ్వార్ దేశ్‌ముఖ్, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన పథకాన్ని 'ప్రయివేటు'కు ఇవ్వొద్దు

- కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిరసనలు
- 21న చలో హైదరాబాద్‌కు పిలుపు

నవతెలంగాణ- విలేకరులు

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేటు సంస్థలకు అప్పగించాలన్న ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. అలాగే, తమ సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈనెల 21న చలో హైదరాబాద్ కార్యక్రమానికి యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే ఆలోచనలను విరమించుకోవాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్వప్న డిమాండ్ చేశారు. ఇదే విషయంపై రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇచ్చే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 54,202 మంది మధ్యాహ్న భోజన కార్మికులు 24ఏండ్లుగా అనేక కష్ట, నష్టాలకు ఓర్చి పని చేస్తున్నారని తెలిపారు. వీరి ఉపాధిని పరిగణలోకి తీసుకోకుండా మొత్తం పథకం నిర్వహణను ఫౌండేషన్‌కు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ నిర్ణయం అమలు జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఉందని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 21న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంఈఓ కార్యాలయ సిబ్బందికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. యాచారంలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కందుకూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఆమనగల్ మండల విద్యావనరుల కేంద్రం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల విద్యా వనరుల కేంద్రంలో ధర్నా చేశారు. తిర్యాణి మండల కేంద్రంలో నిరసన తెలిపారు. మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఖమ్మం జిల్లా ఏన్కూర్‌లో ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కామేపల్లిలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి, గుండాల, దమ్మపేట, చర్ల మండలాల్లో ఎంఈవో కార్యాలయాల ఎదుట ఆందోళన చేశారు.

నేటి నుంచి విధుల బహిష్కరణ

- టీజూడా, టీఎస్ఆర్డీఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిమాండ్ల సాధన కోసం బుధవారం నుంచి అత్యవసర సేవలు మినహా అన్ని రకాల సేవలను బహిష్కరిస్తున్నట్టు తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజూడా), తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీఎస్ఆర్డీఏ)లు తెలిపాయి. ఈ మేరకు బుధవారం రెండు సంఘాల నాయకులు వేర్వేరుగా డీఎంఈకి విధులను బహిష్కరిస్తున్నట్టు లేఖలు అందజేశారు. కోల్‌కతాలో మహిళా వైద్యురాలిపై హత్యాచార ఘటనపై ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో నిరసనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. అయినప్పటికీ ప్రభుత్వాల నుంచి సానుకూల స్పందన లేకపోవడంతో విధులను బహిష్కరించాలని జాతీయ స్థాయిలో ఫైమా, ఫోర్డా, ఆర్డీఏ సంఘాలు నిర్ణయం తీసుకున్నాయి. దీంతో రాష్ట్రంలోనూ ఆయా సంఘాలు విధులు బహిష్కరించనున్నట్టు ప్రకటించాయి. హత్యాచార ఘటనపై విచారణను సీబీఐకి అప్పగించి పారదర్శకంగా విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కేసులో వాస్తవాలను మార్చాలని ప్రయత్నించిన ప్రతి ఒక్కరినీ సస్పెండ్ చేయాలి. బాధితురాలి కుటుంబానికి తగిన పరిహారం ఇవ్వాలి. జాతీయ స్థాయిలో అన్ని పని ప్రదేశాల్లో మహిళా వైద్యులకు ప్రత్యేక రూంలు, సరిపడినన్ని సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బందిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను నెరవేర్చే వరకు తమ విధుల బహిష్కరణ కొనసాగుతుందని హెచ్చరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
బుధవారం | ఆగస్టు 14, 2024 | www.navatelangana.com



గోల్కొండ కోటలో జరిగిన స్వతంత్ర దినోత్సవ రిహార్సల్ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ జితేందర్, నగర సీపీ కె. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఇతర ఉన్నతాధికారులు, పాఠశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

మాట్లాడుతుండగానే ఆకస్మాత్తుగా గుండెపోటు

- వ్యక్తి మృతి

నవతెలంగాణ- నాగోల్.

ఇంట్లో కూర్చుని తన భార్యతో చర్చిస్తుండగా ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై భర్త మృతి చెందిన సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. నాగోల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగోల్ డివిజన్ పరిధిలోని జయపూర్ కాలనీ నువ్వుల బండ కాలనీకి చెందిన విజయ్ కుమార్(46) మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో తన ఇంట్లో భార్యతో మాట్లాడుతున్నాడు. అయితే ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందాడు. మృతుడు గత రెండు సంవత్సరాలుగా హై బీపీ షుగర్ తో బాధపడుతున్నాడని మృతుని భార్య ఉషాదేవి తెలిపింది. తన భర్త మరణం పై ఎలాంటి అనుమానాలు లేవని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు నాగోల్ ఎస్సై శివ నాగ ప్రసాద్ తెలిపారు.



'వయనాడ్ బాధితుల కోసం విరాళాలు సేకరణ'

నవతెలంగాణ - హస్తినాపురం

కేరళ రాష్ట్రంలోని వయనాడ్ బాధితుల కోసం సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో హస్తినాపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీ లను మొదలుకొని బైరాములగూడ వరకు ఇంటింటికీ తిరిగి మంగళవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ.. వయనాడ్‌లో ప్రకృతి విపత్తుల కారణంగా సంభవించిన ప్రమాద బాధితుల నిమిత్తం విరాళాలు సేకరిస్తున్నామని తెలిపారు. కేరళ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మానవత దృక్పథంతో స్థానికంగా ఉన్నటువంటి వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు ప్రజానీకం అందరూ తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దుర్గారావు, మూర్తి, గణేష్, ప్రభాకర్, రామయ్య, కోటేశ్వరరావు, రమణ, చిన్న కుమారి, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే అహ్మద్ బలాల



నవతెలంగాణ - మలక్‌పేట్

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. మలక్‌పేట్ డివిజన్ చంచల్ గూడ పరిధిలోని గచ్చిబౌలిలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. వర్షాకాల సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సలాం షాహిద్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ బ్రీజీస్ వున్నిస, వివిధ వైద్యశాలల డాక్టర్లు, ఎఐఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

మలక్‌పేట్ నియోజకవర్గ పరిధిలోని చౌనీ, అజంపుర, ఓల్డ్ మలక్ పేట్, అక్బర్ బాగ్, ముషరం బాగ్, సైదాబాద్‌లలో మంగళవారం సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 28 లబ్దిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.12,85000 విలువ గల చెక్కులను అందజేసినట్టు తెలిపారు.

వైద్య ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- తెలంగాణ వైద్య, ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సాయిరెడ్డి



నవతెలంగాణ-నాగోల్

తెలంగాణ రాష్ట్రంలోని వైద్య, ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వైద్య, ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం ఐఎన్‌టీయూసీహెచ్ వస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఎంపీహెచ్(ఏఎఫ్)ల సీనియారిటీ లిస్టులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి వచ్చే నెలలో (సెప్టెంబర్) ప్రమోషన్ ప్యానల్ సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో వెంటనే ఎంపి హెచ్(ఎ ఎఫ్)నుండి ఎం పి హెచ్ ఎస్ (ఎఫ్) ప్రమోషన్స్ ఏర్పాటు చేయాలని కోరారు. జీవో 317 బాధితులుగా ఉన్న వివిధ క్యాడర్ల ఉద్యోగుల యొక్క డేటాను ప్రభుత్వానికి అందజేయడంలో జరిగిన తప్పిదాల మూలంగా ఆందోళనలో ఉన్న ఉద్యోగులు ప్రతిరోజు రాష్ట్ర కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 317 బాధితులకు న్యాయం చేయడానికి వెంటనే వారి యొక్క ఖచ్చితమైన డేటాను ప్రభుత్వానికి అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పిహెచ్‌సిలలలో కంటింజెంట్ పద్ధతిలో పనిచేస్తున్న వారు దాదాపు 600 మంది ఉన్నారని పేర్కొన్నారు. వీరు రెండు దశాబ్దాలుగా కనీస వేతనాలకు కూడా నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 212 ప్రకారంగా రెగ్యులర్ చేయడానికి అర్హులైన వారిని గుర్తించి రెగ్యులర్ చేయాలన్నారు. మిగిలిన వారి కుటుంబ పోషణకు అవసరమైన నాల్గవతరగతి మూల వేతనం 20 వేలు ఇప్పించాలని కోరారు. ఎన్ హెచ్ఎమ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు పెంచిన క్రమంలో జీవో 510 పరిధిలోకి గుర్తించబడని క్యాడర్లకు గత దశాబ్ద కాలంగా వేతనాలు పెరగలేదన్నారు. కావున 510జీవోలో గుర్తింపబడని క్యాడర్లకు వేతనాలు పెంపునకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. తమ పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు, ఉద్యోగ, ఆరోగ్య భద్రతతో పాటు భీమా సౌకర్యాలు కల్పనకు ఒక విధానాన్ని రూపొందించాలన్నారు. ఎన్‌హెచ్ఎం పరిధిలో వివిధ పీహెచ్సీలు, యూపీహెచ్‌లో పనిచేస్తున్న కాంటింజెంట్ వర్కర్లకు కనీస వేతనం 20 వేలు, ఉద్యోగ, ఆరోగ్య భద్రత, భీమా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక నెంబర్ ఆఫ్తాఫ్ అహ్మద్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, నిజామాబాద్ ప్రెసిడెంట్ రవీందర్, కరీంనగర్ టివివిపి ప్రెసిడెంట్ రవీందర్, ఖమ్మం ప్రెసిడెంట్ వి కృష్ణ రావు, సూర్యాపేట సెక్రెటరీ మధు బాబు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మల్లయ్య, రంగారెడ్డి ట్రెజరర్ రామచంద్రయ్య , ఖమ్మం ట్రెజరర్ ఇన్ సందీప్, కరీంనగర్ ట్రెజరర్ ఎండి అజీజ్, బ్లడ్ బ్యాంక్ స్టేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ, ఫోర్త్ క్లాస్ ప్రెసిడెంట్ నర్సింగ్, కాంటినెంటీ వింగ్ ప్రెసిడెంట్ హరిప్రసాద్, ఆశా వర్కర్ యూనియన్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి :హన్మంతు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలోని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మల్లాపూర్ గ్లోబల్ ట్రీ స్కూల్ చైర్మెన్ హన్మంతు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన మార్షల్ ఆర్ట్స్ -2024 ఛాంపియన్ ట్రోఫీ పోటీలలో గ్లోబల్ ట్రీ స్కూల్ నుంచి 14 మంది విద్యార్థులు పాల్గొని అందులో 5 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారని తెలిపారు. తమ పాఠశాలలోని విద్యార్థులకు విద్యతో పాటు ఆసక్తి ఉన్న క్రీడలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. గ్లోబల్ ట్రీ స్కూల్ విద్యార్థులు వివిధ క్రీడాలలో రాణించి ఉత్తమ ప్రతిభ చాటుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. తమ పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేవతి, సుమన్, బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ - చంపాపేట్



77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదేశం మేరకు యాకుత్‌పురా, మలక్‌పేట్, ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని చౌరస్తా వద్ద జాతీయ జెండాను మంగళవారం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కాసం వెంకటేశ్వర్లు, భాగ్యనగర్ జిల్లా నాయకులు సంరెడ్డి సురేందర్ రెడ్డి, జంగం మధుకర్ రెడ్డి, సుభాష్ చందర్, సహదేవ్ యాదవ్, జమాల్‌పూర్ చంద్రశేకర్, బాదం వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

మలక్‌పేట్ ఇన్‌స్పెక్టర్‌గా పిడమర్తి నరేష్



నవతెలంగాణ-చంపాపేట్

మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పిడమర్తి నరేష్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పిడమర్తి నరేష్ మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పిడమర్తి నరేష్ మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడమే పోలీసుల కర్తవ్యం అని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

నేడు జాబ్ మేళా

జిల్లా ఉపాధి కల్పనాధికారి వందన

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిరుద్యోగ యువత కోసం నేడు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫీస్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు హైదరాబాద్ జిల్లా ఉపాధి కల్పనాధికారి ఏ. వందన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగివున్న ఆసక్తి కల్గిన నిరుద్యోగ యువత ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో బుధవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయం (ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫీస్)లో హాజరు కావాలని సూచించారు. ఎంపికయిన వారికి జే గ్రూప్ కంపెనీ నెలకు రూ. 15వేల వేతనం ఇస్తుందని ఆమె చెప్పారు.

ఆటో డ్రైవర్లకు చొక్కాల పంపిణీ



నవతెలంగాణ-మలక్‌పేట్

మీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ ఏఎస్ఐ అనురాధ తన సొంత ఖర్చు లతో ఖాకీ చొక్కలను మంగళ వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్లు నిబంధనలను పాటిస్తూ ఆటోలను నడపాలని సూచించారు. ఆటోలు ఎక్కే ప్రయాణికుల పట్ల గౌరవంగా ఉండాలని, వారిని గమ్య స్థానానికి చేర్చాలని సూచించారు.

రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేదే లేదు

కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి





నవతెలంగాణ-వనస్థలిపురం

ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేదే లేదు అని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హచ్చరించారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్య వైఖరి వలన రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారనే విషయం కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి దృష్టికి వచ్చింది. వెంటనే ఈ ప్రభుత్వ ఆస్పత్రిని మంగళవారం కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చిన రోగుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆస్పత్రిలో రోగులకు సరైన చికిత్స అందడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఆస్పత్రి సిబ్బంది రోగులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని, ఈ ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నా కూడా రోగులకు అందుబాటులోకి తీసుకురావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారని తెలిపారు. ప్రజలకు అందుబాటులో లేని ప్రభుత్వ ఆస్పత్రి ఉన్నా ఒక్కటే లేకున్నా ఒకటే అని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి ఆర్ఎంవో కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రాగన్నగూడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా భీంరెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

లయన్స్ క్లబ్ రాగన్నగూడ అధ్యక్షుడిగా సామ భీంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ జేఎంఆర్ గార్డెన్స్‌లో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫీస్ ఇన్ స్టాలేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా అంజిరెడ్డి, కోశాధికారిగా పూజారి శంకరయ్య గౌడ్‌లను ఎన్నుకున్నారు. తర్వాత నూతన అధ్యక్షుడు సామ భీంరెడ్డి మాట్లాడుతూ క్లబ్ అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్లబ్ తరపున నిర్వహించే స్వచ్ఛంద కార్యక్రమాలకు నూతన సభ్యులు కలిసి రావాలని సూచించారు. అనంతరం నూతన లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులకు ధ్రువపత్రాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్, జిల్లా వైస్ గవర్నర్ ఇన్నారెడ్డి, జిల్లా కేబినెట్ కార్యదర్శి శేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు సామ సంజీవ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఈవీఆర్, భద్రయ్య, ఓర్సు శ్రీనివాస్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల ర్యాలీ

నవతెలంగాణ - మలక్ పేట్

ఎస్సీ వర్గీకరణ సాధించి ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు మంగళవారం మలక్‌పేట్ నియోజక వర్గ నాయకులు కెబి మధు మాదిగ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలక్‌పేట్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ర్యాలీలో శాలివాహన నగర్ బస్తీ సాయిలు, బస్తీ రామచంద్ర, సీనియర్ నాయకుడు ఇమ్మిడి నాగయ్య, పోలేపాక వెంకన్న, మిరియాల సంపత్, వేల్పుల విష్ణు, కోయల వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.



ట్రై సైకిల్స్ అందజేసిన ఎమ్మెల్యే సబితమ్మ



నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ గ్రామానికి చెందిన ఇద్దరు వికలాంగులకు ఎలక్ట్రానిక్ ట్రై సైకిల్స్‌ను జిల్లెలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే చాలా మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇంకా చాలా మందికి అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగులు గౌరవంగా జీవించేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు దీప్ లాల్ చౌహాన్, సిద్దాల అంజయ్య, పొరెడ్డి ప్రభాకర్ రెడ్డి, లలితా జగన్ తదితరులు పాల్గొన్నారు.

హత్తిగూడ చెరువు పరిశీలన



నవతెలంగాణ-హయత్ నగర్

కబ్జాకు గురైన హత్తి గూడ చెరువును జీహెచ్ఎంసీ హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ చెరువుల ఆక్రమణలను అడ్డుకోకపోతే హైదరాబాద్ భవిష్యత్ ప్రశ్నార్థకరంగా మారి, రోడ్లన్నీ చెరువులై తల పిస్తాయని అన్నారు. మన్సూరాబాద్ డివిజన్‌లో చిన్న చెరువు, హయత్‌నగర్ హత్తి గూడ 6.0 ఎకరాలు ఉన్న చెరువు 2.0 ఎకరాలు కావడంపై కబ్జా చేస్తున్న వారిపై హైడ్రా అధికారి రంగనాథ్‌కు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి, పరిశీలించినట్లు తెలిపారు. హత్తిగూడ చెరువు పై అతి తొందరలోనే ఒక కమిటీ వేసి చెరువు విస్తీర్ణం, చెరువు హద్దులను నిర్ణయించి వివిధ కాలనీల నుండి వచ్చే వర్షపు నీరు చెరువులోకి చేరే విధంగా ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. మన్సూరాబాద్ చిన్న చెరువును కబ్జా చేసి చెరువులో నిర్మించిన భవనంపై కూడా తొందర్లోనే చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారని పేర్కొన్నారు.

హతిగూడ చెరువును కాపాడుకుంటే జాతీయ రహదారి నుండి వచ్చే వర్షపు నీరు చెరువులోకి మళ్లించడం వలన 20 నుండి 30 కాలనీలు ముంపునకు గురికాకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు మన్సూర్, మహేందర్, రెవెన్యూ అధికారులు హయత్ నగర్, అబ్దుల్లాపూర్మెట్ ఆర్ఐలు నరసింహ, బొడ.బిక్షపతి, సర్వేర్ జ్యోతి, ఇరిగేషన్ అధికారులు డీఈ ఉషారాణి, ఏఈ తస్విన్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి





నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టినట్టు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ మల్లాపూర్, వెంకటాపురంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మేయర్ కార్పొరేటర్ జెనిగ భారతమ్మ కొమరయ్య యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, నాయకులు జెనిగే శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అదేవిధంగా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 9వ డివిజన్‌లో నాదర్‌గుల్ జిల్లా పరిషత్ పాఠశాల వద్ద సీసీ నిర్మాణ పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మంగళవారం కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల కు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టి.. ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గూడెపు ఇంద్ర సేన, ఏఈఈ వినీల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగారు బాబు, బంగారి అశోక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

నక్షత్ర హాస్పిటల్ చైర్మెన్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం





నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్కేపురం డివిజన్ అల్కాపూర్‌లోని నక్షత్ర హాస్పిటల్ అండ్ సూట్స్ కేర్ నెట్వర్క్ సంస్థ వ్యవస్థాపకులు చైర్మెన్ సీఈవో డాక్టర్ సోమశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు చైర్మెన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా ప్రమాదాలలో గాయపడి చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చిన వారికి సరైన సమయంలో రక్తం లభించక చాలా మంది మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికీ రక్తదానం మీద అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తం ఇవ్వచ్చని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 50 మంది పైగా రక్తదానం చేశారని తెలిపారు. వీరికి సూట్స్ కేర్ నెట్వర్క్ సంస్థ తరపున మూడు లక్షల యాక్సిడెంట్లు ఇన్సూరెన్స్ అందజేస్తున్నామని అన్నారు. సూట్స్ కేర్ నెట్వర్క్ కార్డు ఉపయోగాలు సామాన్యులందరికీ కార్పొరేట్ స్థాయి క్వాలిటీ వైద్యం అందించడమే ముఖ్య ఉద్దేశమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు , హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిగ్ బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్‌కు సన్మానం

నవతెలంగాణ - చంపాపేట్

బిగ్ బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్ తన జన్మదినం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని ధ్యానాంజనేయ స్వామి ఆలయంలోని పోచమ్మ తల్లిని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, కొండ యాదగిరి, పోచమ్మ తల్లి టెంపుల్ చైర్మెన్ ఎరుకల విశ్వనాథ్ గౌడ్ ప్రశాంత్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ టెంపుల్ మాజీ ధర్మకర్త చేగోని మల్లేష్ గౌడ్, జగదీష్ గౌడ్, చందు యాదవ్, రాఘవేందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, రఘు గౌడ్, కోయిలకొండ రమేష్, బాలు రాజశేఖర్ రెడ్డి, కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.



ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకు బాసటగా ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్‌కు చెందిన మచ్చ శ్రీనివాస్ కుమార్తె మచ్చ తన్మయి కామినేని అకాడమీ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఎల్బీ నగర్‌లో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతోంది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డికి తెలియడంతో తన సొంత నిధులతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ అయ్యే ఫీజు రూ.60వేల చెక్కును ఏఎస్‌రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని మంగళవారం అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ఫైళ్ల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



నవతెలంగాణ-ఘట్కేసర్ రూరల్

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి అన్నారు. మంగళవారం ఘట్కేసర్‌లోని ఎదులాబాదులో ఉన్న మెగా ఇంజనీరింగ్ కళాశాలలో మదర్ థెరిస్సా కళాశాలలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన సదస్సులో ఏసీపీ పాల్గొని మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. గంజాయి, డ్రగ్స్ ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలని పేర్కొన్నారు. ఎక్కడ క్రయవిక్రయాలు జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ సైదులు, ఎస్సై శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు, పన్ను వసూళ్లపై దృష్టి పెట్టాలి



నవతెలంగాణ-పోచారం

మున్సిపల్ పరిధిలోని గ్రామాల్లో అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలపై దృష్టి సారించాలని మున్సిపల్ చైర్మెన్ కొండల్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, శానిటేషన్ విభాగాల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపల్ అభివృద్ధిలో రెవెన్యూ విభాగంలో పన్నుల వసూలు, మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లు ఏర్పాటు చేసి తడి, పొడి చెత్తను వేరు చేసే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే వెంచర్లు, వ్యక్తిగత నివాసాలు, అపార్ట్మెంట్ నిర్మాణాలు అనుమతులు పొందాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన రెడ్డి, మేనేజర్ అంజన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, పాల్గొన్నారు.



డివిజన్ అభివృద్ధికి సహకరించాలని వినతి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వినాయక నగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కాకతీయ నగర్ ప్రధాన బస్ రూట్ రోడ్డు, శివ నగర్‌లో రోడ్లకు, బడ్జెట్ రిలీజ్ చేయాలని కోరారు. వీటికి కమిషనర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ కమ్యూనిటీ హల్‌ను, మల్టీలెవెల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌గా తీర్చిదిద్దాలని, ఎస్ఎన్‌డీపీ ఫేజ్-2లో వినాయక్ నగర్‌లోని నాలాలను అభివృద్ధి చేయాలని మరో వినతి పత్రం ఇచ్చామన్నారు. నాలాలో పూడిక పూర్తిగా తియ్యలేదని కంప్లయింట్ ఇవ్వడంతో పెండింగ్ పనులను పూర్తి చేయాలని డీఈని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

హిజ్రాలు బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు : సీఐ అంజయ్య



నవతెలంగాణ-కాప్రా

హిజ్రాలు శుభకార్యాలు చేసే చోటుకు వెళ్లి బలవంతపు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ అంజయ్య అన్నారు. మంగళవారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో సీఐ అంజయ్య హిజ్రాలు, వాళ్ల గురువులు, చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ ప్రతినిధులు, పలువురు మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిజ్రాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. శుభకార్యాల నిర్వాహకులు తమ ఇష్టంతో ఇచ్చిన డబ్బునే తీసుకోవాలని, డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డబ్బులు ఇవ్వకపోతే వెకిలి చేష్టలతో అక్రమ వసూళ్లకు పాల్పడడం ఆపేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ ప్రతినిధులు ఎంపల్లి పద్మారెడ్డి, ఎస్ఏ రహీం, కొండూరి మురళి పంతులు, పురుషోత్తం రెడ్డి, షాబాద్ దామోదర్ రెడ్డి, డాక్టర్ కుమారస్వామి, చిన్న దుర్గారెడ్డి, రాజు, నవీన్, విజయ, సుజాత, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

మంచినీటి కోసం రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్‌లోని పలు కాలనీల్లోని మంచినీటి సమస్య పరిష్కారానికి రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. మంగళవారం హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్ పద్మశాలి టౌన్‌షిప్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. సాకేత్ ప్రాంతంలోని శ్రీయుగ కాలనీలో మంచినీటి సౌకర్యం లేదని తెలిపారు. మంచినీటి సమస్యతో పాటు డ్రయినేజీ సమస్యను కూడా పరిష్కరిస్తామని అశోక్ రెడ్డి హామీ ఇచ్చారని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో శ్రీయుగా కాలనీ, పద్మశాలి టౌన్ షిప్ సభ్యులు బుజ్జిబాబు, జీఎం రెడ్డి, ఉన్నారు.

వీరారెడ్డి నగర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-కాప్రా

చిన్నపాటి వర్షానికి వీరారెడ్డి నగర్ కాలనీలో మోకాళ్ళ లోతు వర్షపు నీరు నిలుస్తుందని, తమ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్‌కు దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పరిష్కారం కోసం ఇదివరకే వర్షపు నీటి పైప్లైన్ ఏర్పాటు చేసి సిమెంటు రోడ్డు వేసినా సమస్య పూర్తిగా పరిష్కారం కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. దీంతో కార్పొరేటర్ శాంతి సాయజెన్ శేఖర్ కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. ఒకటిన్నర అడుగుల వర్షపు నీటి పైపులైన్ అదనంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రూప, అసిస్టెంట్ ఇన్‌చార్జి ఇంజనీర్ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, నాయకులు సాయి జన్ శేఖర్, దాసరి కర్ణ మార్షల్ నర్సింగరావు, రెబల్ రాజు, చిన్న, రవి, కాలనీవాసులు ఉన్నారు.

సురక్షితమైన ఔషధాలను తయారు చేయాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- జీనం వ్యాలీని సందర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో

వ్యక్తిగత ఆరోగ్యం, పర్యావరణంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపకుండా సురక్షితమైన ఔషధాలను తయారు చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్ ఫార్మా సంస్థలకు సూచించారు. జీనం వ్యాలీలోని కెమో ఇండియా ఫార్ములేషన్ ప్రయివేటు



లిమిటెడ్, భారత్ బయోటెక్, బయోలాజికల్ ఈ-లిమిటెడ్‌ను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రామాణిక ఆపరేటింగ్ విధానంలో, ఔషధాల తయారీలో క్రమబద్ధమైన పద్ధతిలో పరిశోధనలు చేస్తూ వాటి నాణ్యతా పరమైన ప్రమాణాలను పాటిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ స్థితిగతులకు అనుగుణంగా ఔషధాలను తయారీ చేయడంపై పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఔషధాలను ఉత్పత్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు. ప్రపంచ నిర్దిష్ట ప్రమాణాల నిబంధనలకు అనుగుణంగా ఔషధాలను తయారు చేయాలన్నారు. నూతన ఔషధాల ఆవిష్కరణ విధానంలో చేస్తున్న పరిశోధనలను మరింతగా అభివృద్ధి చేయాలన్నారు. ఉత్పత్తియైన ఔషధాలను తరచుగా నాణ్యతా పరమైన తనిఖీని (క్వాలిటీ కంట్రోల్) నిర్వహించాలని సూచించారు. ఔషధాల తయారీలో భాగంగా డ్రగ్స్‌ను శుభ్రపరచడం, స్టెరిలైజేషన్ అండ్ నాన్ స్టెరిలైజేషన్, కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఔషధాల్లో ఉత్పత్తి కోసం వివరణాత్మకమైన పరిశోధన, అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలన్నారు. ఔషధాల నిల్వ, రవాణా కోసం అంతర్జాతీయ ప్రమాణాల చర్యలు తీసుకోవడానికి, నైపుణ్యాలను పెంపొందించడానికి ఉద్యోగులకు తరచుగా శిక్షణ ఇవ్వాలన్నారు. ఔషధాల నిల్వల కోసం నాణ్యతా పరమైన తగు భద్రతా చర్యలు, ఊహించని ప్రమాదాల సమయంలో ఉద్యోగుల పట్ల భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఔషధాల ఉత్పత్తిని పెంచి సామాన్య ప్రజలకు వ్యయభారం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఐసీ జనరల్ మేనేజర్ ప్రశాంత్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్ కె.చంద్రశేఖర్‌బాబు, ఇండస్ట్రియల్ ప్రమోషనల్ ఆఫీసర్లు ఎం.వీ.వెంకట శేఖర్, జి.సాయికృష్ణ, టీఎస్ఐఐసీ అధికారులు అనురాధ, జోనల్ మేనేజర్, డి.వినయ్ కుమార్, ఐలా కమిషనర్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా డ్రయినేజీ గుంత



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీ నగర్ కు సంబంధించిన డ్రయినేజీ గుంత నిండి ప్రమాదకరంగా మారింది. రెండు రోజుల క్రితం అందులో ఓ ఆవు పడి మృతి చెందిందని అయినా సమస్యను పట్టించుకునే నాథుడే కరువయ్యారని స్థానికులు వాపోతున్నారు. ఈ గుంతలోని వ్యర్థాలతో వస్తున్న దుర్వాసనతో కొన్నేండ్లుగా ఇక్కడ నివసిస్తున్న ప్రజలు రోగాలకు గురవుతున్నారు. ఐదు రోజుల క్రితం గుంతలో ఓ రైతుకు సంబంధించిన రెండు ఆవులు పడ్డాయి. ఒక ఆవును కాపాడి మరో ఆవును కాపాడే క్రమంలో గుంతలో జారిపడి మృతి చెందిందని స్థానికులు తెలిపారు. సమస్యను అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ప్రజలు, చిన్న పిల్లలు కూడా అటువైపు వెళుతుంటారని అందులో పడి ప్రమాదాలు తెచ్చుకునే అవకాశాలు ఉన్నాయని వెంటనే డ్రయినేజీ గుంత సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

నల్ల చెరువులో కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు

- కబ్జాలను పూర్తిగా తొలగిస్తాం
- చెరువు పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళిక
- హైడ్రా కమిషనర్ రంగనాథ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువు పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించామన్నారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం కమిషనర్ రంగనాథ్‌ను కలిసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న కబ్జాల గురించి వివరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రంగనాథ్ మంగళవారం ఉప్పల్‌లో ఎమ్మెల్సీ తీన్‌మార్ మల్లన్న, పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి నల్లచెరువును పరిశీలించారు. నల్ల చెరువులో కబ్జాలను, ఆక్రమణలు పూర్తిగా తొలగించడంతో పాటు చెరువు పరిరక్షణ కోసం హైడ్రా పనిచేస్తుందని ఈ సందర్భంగా రంగనాథ్ తెలిపారు. చెరువులను, నాలాలను, ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తహశీల్దార్ వాణి రెడ్డితో పాటు ఇరిగేషన్, పోలీసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో హైడ్రా యాక్షన్ !





నవతెలంగాణ-అల్వాల్

హైడ్రా నుంచి స్పెషల్ ఆఫీసర్స్ మంగళవారం అల్వాల్‌లోని శ్రీసాయి సూర్య కాలనీలోని ఓ పార్క్ స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని విజిట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. అల్వాల్ శ్రీ సాయి సూర్య కాలనీ అసోసియేషన్ లో సర్వే నెంబర్ 164లో 1120 గజాల పార్కు స్థలాలు ఉన్నాయి. అందులో ఈస్ట్ 548 గజాలు, వెస్ట్ 570 పార్క్‌కు కేటాయించగా వెస్ట్ పార్క్ లో కొందరు కబ్జాదారులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని అందులో నుంచి 235 గజాల ప్లాటును వేరే వారి మీద రిజిస్ట్రేషన్ చేసి దానిపై అక్రమంగా పర్మిషన్ తీసుకొచ్చి 365 గజాల్లో గ్రౌండ్ ప్లేస్ త్రీ స్లాపులు వేశారు. ఇదే విషయంపై కాలనీవాసులు హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో హైడ్రా అధికారులు మంగళవారం కాలనీలో పర్యటించి పార్కును విజిట్ చేశారు. అక్రమ కట్టడాలను కూల్చేయడానికి నోటీసులు పంపిస్తామని వారు తెలిపారు. అలాగే వెస్ట్‌లో ఉన్న 548 గజాల పార్క్ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని కొందరు మార్కెట్‌లో అమ్మకానికి పెట్టినట్టు గుర్తించారు. ఈ సదర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన వందల కాలనీల్లో పార్కులను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో భవిష్యత్‌లో పిల్లలకు ఆడుకోవడానికి ఎలాంటి క్రీడా ప్రాంగణాలు లేకుండా జరిగే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి హైడ్రా వీటిపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. అక్రమార్కులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేయాలన్నారు. ఇక ముందు ఎలాంటి కబ్జాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కమిషనర్ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కలచ్చు గారి రాజిరెడ్డి, మాజీ ప్రెసిడెంట్ సుబ్బారావు, రాఘవేందర్ రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీకి బయల్దేరిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు



నవతెలంగాణ - జవహర్ నగర్

మందకృష్ణ మాదిగ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి శివకుమార్ మాదిగ అన్నారు. 30 ఏండ్లుగా వర్గీకరణపై చేసిన పోరాటం ఫలించడంతో మంగళవారం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న మందకృష్ణ మాదిగకు స్వాగతం పలకడానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి వేలాది మంది ఎమ్మార్పీఎస్, మాదిగ నాయకులు ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి సదానంద్ మాదిగ, కొయ్యడ వెంకటేష్ మాదిగ, మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శులు బూడిద నరేందర్ మాదిగ, మహంకాళి భిక్షపతి మాదిగ, జిల్లా అధ్యక్షులు తూటి శ్రీనివాస్ మాదిగ, ఎంజేఎఫ్ నాయకులు రామడుగు రమేష్ మాదిగ, అంబాల విష్ణు మాదిగ, పాలపర్తి రవి మాదిగ, గాదరి స్వామి మాదిగ, మాచర్ల కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద ఆనంద్ మాదిగ, కనకయ్య మాదిగ, మేడ స్వామి మాదిగ, మొగిలిపాక వెంకటేష్ మాదిగ, మొగిలిపాక పరశురాం మాదిగ, అంబేద్కర్ నగర్ బస్తీ అధ్యక్షులు గుగ్గిళ్ళ శివ మాదిగ, గోపి రాజేష్ మాదిగ, నిఖిల్ మాదిగ, కొత్త నరేష్ మాదిగ, అరుణ్ కుమార్ మాదిగ, యాదగిరి మాదిగ, అంజయ్య మాదిగ, పేరం శీను, సంజీవయ్య మాదిగ, బాబు మాదిగ, కుమార్ మాదిగ, సాయి మాదిగ, శ్యామ్ మాదిగ, కిరణ్ మాదిగ, నగేష్ మాదిగ, మహేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్‌లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు

- సీఐగా శివశంకర్ నియామకం

నవతెలంగాణ - జవహర్ నగర్

రాచకొండ కమిషనరేట్ పరిధిలో మరో నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెరుగుతున్న జనాభా మరియు ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకొని మల్కాజిగిరి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ఉన్న జవహర్ నగర్ ప్రాంతాన్ని కుషాయిగూడ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ఉన్న కీసర ప్రాంతాన్ని కలిపి జవహర్ నగర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలోకి తేనున్నారు. జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐగా గతంలో మల్కాజిగిరిలో సేవలందించిన శివశంకర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్, కె.శివ శంకర్‌ను సీఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో జవహర్ నగర్‌లో నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ఏర్పాటు చేసి ట్రాఫిక్ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీ మనోహర్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస రావులను ఆదేశించారు.

మొక్కజొన్న పై అవగాహన





నవతెలంగాణ-ఘట్కేసర్ రూరల్

ఘట్కేసర్ మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో మొక్కజొన్న సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ గౌడ్, సీజీఎం కేకే కిషోర్, జీఎం బీఎస్ గోపాలకృష్ణలు మొక్కజొన్న సాగు విధానం, వచ్చే ఆదాయం, మొక్కజొన్న నుంచి ఉత్పత్తి చేసే విత్తనాలు, పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్‌కు ఇవ్వొద్దు

- సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి నర్సింగరావు
- ఎంఈవోకు వినతి పత్రం అందజేత





మల్కాజిగిరిలో వినతపత్రం అందజేస్తున్న నాయకులు, ఘట్కేసర్‌లో వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

నవతెలంగాణ-మల్కాజిగిరి

మధ్యాహ్న భోజన పథకాన్ని హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్‌కు ఇవ్వకూడదని సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం అమలు చేయాలని మల్కాజిగిరి ఎంఈవో జి. శశిధర్, ఆయన బృందం రమేష్, కిరణ్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 2024 జూన్ 27న హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో సమావేశమై సెంట్రలైజ్ కిచెన్ ద్వారా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించారని గుర్తు చేశారు. దీనిని సీఐటీయూ తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల యూనియన్ వ్యతిరేకిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 54,202 మంది మధ్యాహ్న భోజన కార్మికులు 24 ఏండ్లుగా అనేక కష్ట, నష్టాలకు ఓర్చుకొని పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు ఉన్నారని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వడం వల్ల వారు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రూ.10వేల అమలు చేయాలన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. హరేరామ హరే కృష్ణ ఫౌండేషనుకు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పజెప్పే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాలు సరోజ, మధ్యాహ్న భోజన కార్మికురాలు నాగేశ్వరి, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్కేసర్‌లో మిడ్ డే మిల్స్ కార్మికుల ధర్నా

ఘట్కేసర్‌లో..

మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరే కృష్ణ సంస్థకు సీఎం అప్పజెప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి జూన్ 27న ఆ సంస్థ ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం దుర్మార్గమైన చర్య అని, తక్షణమే ఆ ఆలోచనను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్. సబిత డిమాండ్ చేశారు. మంగళవారం ఘట్కేసర్ ఎంఈవో కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 54,202 మధ్యాహ్న భోజన కార్మికులు 24 ఏండ్లుగా ప్రభుత్వం ఇస్తున్న పారితోషకం సరిపోకపోయినా అష్ట కష్టాలకు ఓర్చి కష్టపడ్డారని పేర్కొన్నారు. సకాలంలో బిల్లులు రాకపోయినా అప్పులపాలై పేద విద్యార్థుల కడుపులు నింపారని గుర్తు చేశారు. చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలు ఇబ్బందుల పాలైనప్పటికీ తమకు భవిష్యత్తు ఉంటదనే భరోసాతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టారని చెప్పారు. ప్రభుత్వం ఇలాంటి ఆలోచనలు చేయడంతో రాష్ట్రంలో 54202 కుటుంబాల పొట్టలు కొట్టినట్టు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాకముందు సీఎం రేవంత్ రెడ్డి మధ్యా హ్న భోజన కార్మికులకు నెలకు రూ.10వేల వేతనం ఇస్తామని చెప్పిన మాట నిలబెట్టుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. వేలాది మంది పొట్టలు కొట్టి ఒక సంస్థకు లాభాలు చేకూర్చే విధానం సరైంది కాదన్నారు. తక్షణమే హరే రామ హరే కృష్ణ సంస్థకు మధ్యాహ్న భోజనం అప్పగించాలనే ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి నాగమణి, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పుష్ప, శ్రీనివాస్, మండల నాయకులు పద్మ, మహేశ్వరి, రేష్మ, జ్యోతి, సువర్ణ, యాదమ్మ, అనసూయ, సుమలత, కళ్యాణి, పద్మ, అమృత, స్వరూప, ప్రేమలత, సునీత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి



నవతెలంగాణ-సిటీబ్యూరో

సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ఎంపిక కోసం జిల్లాలోని అన్ని కేటగిరీల ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అర్హులైన ఉపాధ్యాయులు ఈ నెల 23వ తేదీన సాయంత్రం 5 గంటల లోపు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితిల్లోనూ స్వీకరించబోమని తెలిపారు. డీడీఓ ధ్రువీకరించని దరఖాస్తులను కూడా తీసుకోబోమని స్పష్టం చేశారు.

సీసీ రోడ్డు పనులను త్వరగా ప్రారంభించాలి

- కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు



నవతెలంగాణ - కూకట్‌పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్, హనుమాన్ నగర్, ఈనాడు కాలనీ ల్లో ,చేపట్టవలసిన సీసీ రోడ్డు పనుల గురించి అధికారులు, స్థానిక అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఈనాడు కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులు, హనుమాన్ నగర్ లో మంజూరైన సీసీ రోడ్డు పనులను వీలైనంత త్వరగా ప్రారంభించి, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.జీహెచ్ఎంసీ ఏఈ ఆశ ,వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రియాంక, స్థానిక నాయకులు విటల్, నరసింహ, ఎర్రన్న ట్రైల్ శీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- ఎమ్మెల్యేను కలిసిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు. సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి నూతన పనులను త్వరలోనే చేపడతామన్నారు.

'ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలి'

సుభాష్ నగర్ 130 డివిజన్ సూరారం కాలనీ శ్రీ కళ్యాణ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కష్ణమోహన్ జన్మదినం పురస్కరించుకొని నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించడంతో పాటు "నా టీవి డిజిటల్ చానల్" లోగోను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్యులకు కార్పోరేట్ వైద్యసేవలు అందించడంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ప్రజలకు, ప్రజా సేవకులైన తమకు వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారంలో "నా టీవీ" మనందరి టీవీగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని విశ్వసిస్తు న్నానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు రాంచంద్రారెడ్డి, నందగోపాల్, వెంకటేష్, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారుడు రమేష్ సర్వేపల్లి గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు సుబ్రమణ్య స్వామి హరి రాఘవేంద్ర శ్రీధరాచార్యులు సురేష్ శర్మ,



హనుమంతరాయ శర్మతో పాటు సియంఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రియాజ్, డాక్టర్ సుమ కోఆర్డినేటర్ రాజ్ నారాయణ్ ప్రభృతులు పాల్గొన్నారు.

"శ్రీ స్టార్ యునిసెక్స్" సెలూన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

జీడిమెట్ల 132 డివిజన్ నందు వెంకటేష్ నాయి ఆధ్వర్యంలో



"శ్రీ స్టార్ యునిసెక్స్ సెలూన్"ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి రోజులలో కేశాలంకరణకు ఎంతో ప్రాముఖ్యత పెరిగిందని వినియోగదారులకు అన్ని రకాల సేవలను అందిస్తూ వ్యాపారం దినదినాభివద్ధి చెందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, బలరాం, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, కాలే గణేష్, నదీమ్ రాయ్, వెంకటేష్ నాయి, వీఎస్ఆర్ వెంకటేష్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



హర్ ఘర్ తిరంగాతో ఐక్యతను చాటుదాం

ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని మంగళవారం మేడ్చల్ జిల్లా తపాలాధికారి జి. సంపత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంపై కేంద్ర పర్యాటక, సాంస్కతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ సందేశ ప్రతితో పాటు జాతీయ జెండాను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో దేశ ప్రజలంతా పాల్గొని ఐక్యతను చాటాలన్నారు. పోస్ట్ మాస్టర్ లాల్ సింగ్, పోస్ట్ మెన్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

నిండు ప్రాణం కాపాడిన రక్షక భటులు

- టెక్నాలజీ సహకారంతో గంట వ్యవధిలో కేసు చేధించిన జగద్గిరిగుట్ట పోలీసులు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆర్థిక మానసిక ఇబ్బందుల కారణంగా ఓ వ్యక్తి మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి యత్నించిన ఉదంతం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఫిర్యాదు అందిన ఒక గంట వ్యవధిలోనే టెక్నాలజీ సహకారంతో అతన్ని గుర్తించి నిండు ప్రాణాన్ని జగద్గిరిగుట్ట పోలీసులు కాపాడారు. జగద్గిరిగుట్ట సీఐ కే.క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట బీరప్ప నగర్ కు చెందిన మాలంపాక బాబీ(28)అనే వ్యక్తి మధ్యాహ్నం ఇంట్లో నుంచి డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లాడు. అనంతరం తన బావమరిదికి ఫోన్ చేసి తాను చనిపోతున్నానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. వెంటనే అతని భార్య తెలిసిన వారిని సంప్రదించినా ఆచూకి లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన సిఐ... బాబీ(సెల్ ఫోన్ సిగ్నల్స్ ను ట్రేస్ చేసి సికింద్రాబాద్‌లో మహంకాళి ఆలయ ప్రాంతంలో ఉన్నట్టు గుర్తించారు. వెంటనే సిబ్బందిని పంపించి ఫిర్యాదుదారునితో పాటు వెతకగా ఓ లాడ్జ్ లో ఉన్నట్టు తెలిసింది. జగద్గిరిగుట్ట పోలీసు సిబ్బంది హుటాహుటినా అతని వద్దకు చేరుకున్నారు. అప్పటికే దోమల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టుగా గుర్తించి గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించడంతో ప్రాణాపాయం తప్పింది. అనంతరం అతడిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి టెక్నాలజీ సహకారంతో నిండు ప్రాణం కాపాడటంలో చాకచక్యంగా వ్యవహరించిన జగద్గిరిగుట్ట సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులతో పాటు సీఐ.క్రాంతి కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తా

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ ఫేజ్ - 1 లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి , చేపట్టవల్సిన పలు అభివద్ధి పనుల పై జీహెచ్ఎంసి అధికారులతో, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ సంతులిత, సమగ్ర అభివద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. కాలనీ లలో స్వయంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను తెలుసుకొని సత్వర పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. కాలనీలను అన్ని రంగాలలో అభివద్ధి చేస్తానన్నారు. డ్రయినేజీ, రోడ్లు, మంచినీరు, వీధి దీపాలు, ఎలక్ట్రికల్, శానిటేషన్, ట్రాఫిక్ సంబంధిత సమస్యలను శాశ్వత పరిష్కారం చూపుతామని త్వరలోనే పనులు ప్రారంభించి కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. డీఈ రమేష్, ఏఈ రాజీవ్, మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, ఎస్ఆర్పి సత్యనారాయణ, హార్టికల్చర్ దాసు, డ్రయినేజి సూపర్ వైజర్ ఓం ప్రకాష్, ఎలక్ట్రికల్ లైన్ మెన్ వెంకటేష్, ఎస్ఎఫ్ఎ రమణ, ఎంటమాలజి మురళి, కాలనీ వాసులు శ్రీనివాస దాసు, సైదేశ్వర్ రావు, రామలింగేశ్వర రావు, విలియమ్స్, ఆంజనేయులు, ప్రసాద రావు, శ్రీనివాస్, చంద్ర మౌళి, ప్రసాద్, మహిళలు కష్ణ కుమారి, జ్యోతి, ఉమా రాణి , నాయకులు కుమార స్వామి, నిరంజన్ గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

- విద్యార్థి సంఘాల నాయకులు
- మర్రి లక్ష్మణ్ రెడ్డి కళాశాల వద్ద ఆందోళన



నవతెలంగాణ-దుండిగల్

ఇంజినీరింగ్ కళాశాలలో యాజమాన్యం కోటాసీట్ల పేరుతో లక్షల్లో దండుకున్న కళాశాలల వారిపై ప్రభుత్వం చర్యలు చేపట్టి, విద్యార్థులు భవిష్యత్‌కు నష్టం జరుగకుండా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో గల మర్రి లక్ష్మణ్ రెడ్డి క్యాంపస్ 1,(ఎంఎల్ఆర్)(ఐఏఆర్ఇ)ఏరోనాటికల్ కళాశాలలో మంగళవారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కళాశాలలో మేనేజ్మెంట్ కోటా సీట్స్ లేకపోవడం తెలిసి కళాశాల ప్రాంగణంలో ఆందోళన నిర్వహించారు. వారికీ మద్దతుగా ఉస్మానియా యూని వర్సిటీ నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ కోసం అప్పులు తీసుకొని సీట్ వస్తుందని డబ్బులు చెల్లించారని.. ఇదే అదనుగా యాజమాన్యం తమ కళాశాలలో మేనేజ్మెంట్ కోటా ఉందని లక్షల్లో వసూలు చేశారని.. కళాశాల యాజమాన్యానికి సీట్ల పెంపకం వీరి చేతిలో లేకపోవడంతో వారి డబ్బులు తిరిగి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా.. విద్యార్థులు మరో కళాశాలలోకి వెళ్లేందుకు సమయం లేదన్నారు. విద్యార్థుల భవిష్యత్ గందరగోళం లోపడిందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారని నాయకులు తెలిపారు. ఇప్పడికైనా ప్రభుత్వం చోరువ తీసుకొని విద్యార్థులకు నష్టం జరుగకుండా సీట్లు భర్తీ చేసే విధంగా న్యాయం చేయాలని, అదే విధంగా మేనేజ్మెంట్ కోటాతో లక్షల్లో వసూల్‌కు పాల్పడ్డ కళాశాల యాజమాన్యం పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపోందుతుంది



- కేపీహెచ్‌బీ సర్కిల్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

క్రీడలు మానసిక ఉత్తేజంతో పాటు, విద్యార్థులు శారీరక దారుఢ్య పరంగా బలంగా ఉండేందుకు సైతం ఉపయోగపడుతాయని కెపిహెచ్‌బీ సర్కిల్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్ రావు అన్నారు. మంగళవారం స్థానిక జేఎన్టీయూహెచ్ కూకట్ పల్లి విశ్వ విద్యాలయ మైదానంలో జె.ఎన్.టి.యు.హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో 78వ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను సీఐ పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎం.వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల మానసిక స్థైర్యం బలపడు తుందన్నారు. విద్యార్థులతో క్రీడల ద్వారా ఐకమత్యాన్ని పెంపోందించే ప్రయత్నం చేస్తూ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తు న్న జేఎన్టీయూహెచ్ ప్రొజెక్షన్ ఫోర్స్ బృందానికి అభినందనలు తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థులు బలంగా తయారై నప్పుడు, వారి ఆలోచనలు సైతం, బలంగా ఉంటా యన్నారు. విద్యార్థులు బలమైన ఆలోచనలతో సమాజంలోని పేరుకు పోయిన వివిధ సమస్యలకు నూతన ఆవిష్కరణల ద్వారా పరిష్కారం చూపాలన్నారు. నేటి యువత, విద్యార్థులు, వారి మేధస్సును భవిష్యత్తు తారాల కోసం ఉపయోగపడే విధంగా సమాజంలోని సమస్యల పరిష్కారానికి నూతన ఆవిష్కరణలకు వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంతో జేఎన్టీయూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్, చంద్రశేఖర్ పటేల్, రంజిత్ యాదవ్, ఆశృత్, అనిష్ గౌడ్, రోహిత్, కృష్ణ శివ తదితరులు పాల్గొన్నారు.



నూతన వెల్ఫేర్ అసోసియేషన్‌ను అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో నూతనంగా ఎన్నికైన వాంబే కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వాంబే కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి కషి చేయాలన్నారు. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తాను కషి చేస్తానని, కాలనీ అభివద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఏ చిన్న సమస్య ఉన్నా తన దష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాంబే కాలనీ ప్రెసిడెంట్ కమ్మరి మురళి ,జాయింట్ సెక్రటరీ శ్యామల రావు, ఉపాధ్యక్షులు ఎత్తిరి శ్రీను, మౌనిక, సాయి, రాకేష్,వేణు గోపాల్, యాదగిరి, కరుణాకర్ శ్రీ శైలం, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుచేసి.. ఓపీఎస్ ప్రవేశపెట్టాలి



- ఏఐఎస్‌జీఈఎఫ్ అధ్యక్షులు సుభాష్ లంబాజీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి వెంటనే సీపీఎస్ రద్దు చేసి.. ఓపీఎస్‌ను ప్రవేశపెట్టాలని ఎఐఎస్‌జీఈఎఫ్ అధ్యక్షులు సుభాష్ లంబాజీ, ప్రధాన కార్యదర్శి ఏ.కుమ్రాన్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(ఎఐఎస్‌జీఈఎఫ్) నేషనల్ ఎగ్జిక్యూటివ్ కాన్ఫరెన్స్ మంగళవారం కేంద్ర సంఘం కార్యాలయంలో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని(ముజీబ్), ముఖ్య నాయకుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా పలు కీలకంశాలతో పాటు ఉద్యోగుల భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బకాయిపడిన నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలనీ, పీఆర్సీ వెంటనే ప్రకటించాలని కోరారు. ఉద్యోగులకు హెల్త్ కార్డు వెంటనే మంజూరు చేయాలనీ, బకాయి బిల్లు వెంటనే విడుదల చేయాలన్నారు. అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ, లైబ్రరీ, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు 010 ద్వారా జీతభత్యాలు అమలు చేయాలనీ, భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ ఉద్యోగులకు వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.



భాగ్యరాధి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

భాగ్యరాధి డిగ్రీ కళాశాల న్యూట్రిషన్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఫుడ్ ఫెస్టివల్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ గోవింద రెడ్డి ద్వారా ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ఆధునిక, సంప్రదాయ వంటకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు చెప్పారు. జంక్ ఫుడ్ తో పోషకాలున్న ఆహారాన్ని మర్చిపోతున్న ప్రస్తుత తరుణంలో సాంప్రదాయ వంటకాల ప్రాధాన్యతను తెలిపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బందంతో పాటు విద్యార్థులు, సిబ్బంది, సందర్శకులు తదితరులు పాల్గొన్నారు.

పదేండ్లుగా బీఆర్ఎస్ నాయకుల మాఫియా వ్యాపార సామ్రాజ్యం

- కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్ పల్లి నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ నాయకుల మాఫియా వ్యాపార సామ్రాజ్యం నడిచిందని ఇకపై ఆ పప్పులు ఉడకవని కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్‌హెచ్చరించారు. కేపీహెచ్‌బీ కాలనీలోని ఫిష్ మార్కెట్‌లో అక్రమ దందా నడుస్తుందని వచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన స్థానిక నాయకులతో కలిసి మార్కెట్‌ను మంగళవారం పరిశీలించారు. ప్రతి షాప్‌నకు వెళ్లి షాపు మీదేనా అంటూ నిర్వాహకులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు మీద తోపుడు బండి వ్యాపారి దగ్గర నుంచి ఫుట్ పాత్ వ్యాపారులు, ఫ్లై ఓవర్ల కింద, నర్సరీ దగ్గరనుంచి రైతు బజార్, ఫిష్ మార్కెట్, అక్రమ నిర్మాణాలు, పార్కుల కబ్జాల వరకు ప్రతి దాంట్లో ఎమ్మెల్యే కృష్ణారావు అతని అనుచరులు గత పదేండ్లుగా దోచుకుతిన్నారని ధ్వజమెత్తారు. ఓ బయట వ్యక్తి ఫిష్ మార్కెట్లో నాలుగు షాపులు తను లేకుండానే అద్దె వసూలు చేయడంపై బండి రమేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులు పేదవారి జీవనోపాధి ఏర్పాటు కోసం ప్రభుత్వం ఈ మార్కెట్ ను ఏర్పాటు చేస్తే గత బీఆర్ఎస్ పాలకులు తమ స్వార్థం కోసం చీమలు పెట్టిన పుట్టల్లో పాములు చేరినట్టు పేదవారి కోసం కేటాయించిన షాపుల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వం మత్స్యకారులకు రూ 1400, రూ .2000 చొప్పున షాపులు కేటాయిస్తే బీఆర్ఎస్ నాయకులు వాటిని రూ.15 వేలకు రూ. 20వేలకు వేరే వారికి అద్దెకిస్తూ తమ జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న కేటాయింపులన్నీ రద్దు చేసి త్వరలో అసలైన మత్స్యకారులకు, పేదలకు కేటాయించడం జరుగుతుందన్నారు. అనంతరం కాలనీలో ప్రధాన రహదారి పక్కన ఇండ్ల మధ్యన కొనసాగుతున్న మద్యం దుకాణాన్ని ఆయన పరిశీలించారు. తమ వ్యాపారం కోసం మొత్తం రహదారినే మూసివేసి మద్యం దుకాణాన్ని నిర్వహించడంపై స్థానికుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఇక్కడ పట్ట పగలు రహదారిపైనే తాగు బోతులు మద్యం సేవిస్తూ హల్ చల్ చేయడంపై ఆయన దుకాణదారుడి పై ఆగ్రహం వ్యక్తం చేశారు అక్కడినుండి మూసాపేట డిప్యూటీ కమిషనర్ కు, ఎక్సైజ్ సీఐకు, ట్రాఫిక్ సి ఐ తో మాట్లాడి విషయాన్ని వారి దృష్టికి తీసుకువచ్చి ఇక్కడ తలెత్తుతున్న పరిణామాలపై రెండు రోజుల్లో తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు .

గోపాల్ నగర్ లో పార్కు స్థలం పరిశీలన:

వందల ఎకరాల్లో విస్తరించి ఉన్న గోపాల్ నగర్ పార్కు స్థలాన్ని రమేష్ పరిశీలించారు అయితే ఇక్కడ మొదటి లేఅవుట్, రెండో లేఔట్, ఫైనల్ లేఅవుట్ అంటూ కనీసం ఒక్క పార్కు కూడా లేకుండా భూబకాసురులు మొత్తం మింగేశారు. ఎక్కడో ఒక మూలన కొద్ది స్థలం ఉంటే దాన్ని కూడా కొత్త లేఅవుట్ అంటూ మింగే ప్రయత్నం చేస్తున్నారు దీనిపై ఫిర్యాదు అందుకున్న బండి రమేష్ ఆ స్థలాన్ని పరిశీలించారు. దీనిపై మున్సిపల్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. స్థలాలు కబ్జా కాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కూకట్‌పల్లి మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, శివ చౌదరి, బచ్చుమల్లి, ఫణి కుమార్, అరవింద్ రెడ్డి, సంజీవ మైకెల్, పొడు గు అప్పారావు, రజిత, రేష్మ, జోజమ్మ, వనజ, సంధ్య తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ నాయకులవి సత్యదూరమైన ఆరోపణలు : శివా చౌదరి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్ కుకట్ పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ పై బీఆర్ఎస్ కుకట్ పల్లి డివిజన్ నాయకులు వెల్ది వెంకటేష్ చౌదరి, రాజేష్ రాయ్ లు చేస్తున్న ఆరోపణలు సత్యదూరమైనవని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివా చౌదరి ఒక ప్రకటనలో అన్నారు. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి ప్రజాతి అని మీరు చెబుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాయాంలోనే ఎక్కువ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో కేపీహెచ్‌బీ కాలనీ రోడ్లు మూసివేయించిన ఘనత కూడా మాధవరం కృష్ణారావుకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసే నాటికి కృష్ణారావు ఆస్తులేమిటో, ప్రస్తుతం ఆయన ఆస్తులేమిటో కూకట్ పల్లి ప్రజలకు తెలుసన్నారు. ప్రజాసేవ చేయడానికి వార్డు మెంబరో, సర్పంచో, కార్పోరేటరో లేక ఎమ్మెల్యేనో కావాల్సిన పని లేదని.. సేవ చేయాలన్న సంకల్పం ఉంటే చాలని తెలిపారు. బండి రమేష్ 2009లోనే ప్రజారాజ్యం తరపున ఎమ్మెల్యేగా పోటీ చేశారని... ఆనాడు ఓటమి చవి చూసినా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వ్యక్తి మీద అసత్యాలు, అవాస్తవాలు పేలితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. కుకట్ పల్లి నియోజకవర్గంలో అడుగడుగునా మీ అక్రమాలు బయటపడతాయని తెలిపారు. అలాంటి వసూళ్ల దందా బ్యాచ్ అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఏడాదిలో కార్పోరేషన్ ఎన్నికలు రానున్నాయని... ఇప్పటికైనా వారి వారి పార్టీ కార్యకర్తలపై దృష్టి పెడితే కనీసం డిపాజిట్లు అయినా దక్కుతాయని హితవు పలికారు.



సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ - కూకట్ పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని, పీజేఆర్ నగర్ లో రూ. 40 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, అలాగే క్యూరింగ్ సరిగ్గా చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెట్టి కాలనీని పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీవాసులకు సూచించారు. సీసీ రోడ్డు నిర్మించిన కార్పొరేటర్‌ను కాలనీ వాసులు సన్మానించి కతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, యాదగిరి, అగ్రవాసు, సంగమేష్, రవీందర్, అజామ్, బుజమ్మ, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన దొంగ అరెస్ట్



నవతెలంగాణ - ముషీరాబాద్

పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని దొంగిలించిన వ్యక్తిని చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గత ఆదివారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులో గల బావర్చి రెస్టారెంట్‌కు మహమ్మద్ ఖాలీద్ సైఫుల్ల అనే వ్యక్తి తన ప్లాటినా బైక్‌ను పార్కింగ్ ఏరియాలో పార్క్ చేసి లోపలికి వెళ్లి వచ్చేసరికే బైక్ కనబడకపోవడంతో చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టగా మంగళవారం పోలీసులు బాగ్‌లింగపల్లిలో వెహికల్ చెక్ చేస్తుండగా ముషీరాబాద్‌కు చెందిన ఉడుగల్లు సుమంత్ అలియాస్ సంతోష్ అనే వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండడంతో అదుపులోకి తీసుకొని విచారించగా ద్విచక్ర వాహనాన్ని దొంగలించాడని ఒప్పుకున్నాడు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

డెంగ్యూ కేసు నమోదు కావడంతో వైద్యులు అప్రమత్తం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఆగాపుర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో చిరాక్ అలీ నేతాజీ నగర్‌లో ఒక డెంగ్యూ కేసు నమోదు కావడంతో మంగళవారం అంగన్వాడీ కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులను అందజేశారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంటమాలజీ సిబ్బందితో స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో బస్తీకి దావకాన డాక్టర్ సభ, మలేరియా హెల్త్ అసిస్టెంట్ సునీల్ రెడ్డి, ఆగాపుర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం పి హెచ్ డబ్ల్యు జ్యోత్స్న, పెంటమాలజీ భాస్కర్, ఆశ వర్కర్ ఉన్నారు.

రాష్ట్ర పద్మశాలి ఎన్నికలు నిలిపేయాలి

- కత్తుల సుదర్శన్ రావు, చిక్కా దేవదాసు



నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు బైలా రూల్ నెంబర్ 10 ప్రకారం జరగడం లేదని రాష్ట్ర పద్మశాలి ఎన్నికల కమిషనర్ భువనగిరి ఉదయ్ కుమార్‌ను కలిసి కత్తుల సుదర్శన్‌రావు, చిక్కా దేవదాసులు ఫిర్యాదు చేశారు. బైలా రూల్ నెంబర్ 10 ప్రకారం అధ్యక్షుడి ఎన్నుకోడానికి గ్రామము నుంచి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారిలకు మాత్రమే ఓటు హక్కు ఉంటుందని తెలిపారు. మండల స్థాయిలో పదిమందికి, మున్సిపాలిటీకి 12 ఓట్లు, జిల్లాకు 51 ఓట్లు, అనుబంధ సంఘాలకు మూడు ఓట్లు, శాశ్వత సభ్యులకు జిల్లాకు 250 మంది మించకుండా ఉండాలి. కానీ బైలాకు వ్యతిరేకంగా రాష్ట్ర మొత్తంలో 45 వేల మంది సభ్యత్వం ఉన్న అందరికీ ఓటు హక్కు కల్పించడం బైలాకు వ్యతిరేకం అన్నారు. కొందరు స్వార్థ పరులైన వారు బైలాను ధిక్కరించి ఎన్నికలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఎన్నికలపై హైకోర్టు ఆశ్రయించి స్టే ఆర్డర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. చట్ట ప్రకారం ఎన్నిక నిర్వహించాలని కోరారు.

రద్దీకి అనుగుణంగా మెట్రో రైలు బోగీలను పెంచాలి

- సీపీఐ(ఎం) డిమాండ్
- ఆర్టీసీ క్రాస్ రోడ్స్ మెట్రో స్టేషన్ వద్ద సంతకాల సేకరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మెట్రో రైల్లో పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బోగీలను 3 నుంచి 6 పెంచాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని మెట్రో స్టేషన్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్రో రైల్‌లో ప్రయాణికుల రద్దీ పెరగడంతో జర్నీ చాలా ఇబ్బందిగా మారిందని, నాగోల్ నుంచి రాయదుర్గం, ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వెళ్లే మార్గంలో రైలు ఎక్కడం.. దిగడమూ చాలా కష్టంగా ఉందన్నారు. పిక్ టైంలో రైలు లోపల నిలబడలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కొన్ని సందర్భాలలో ఏసీ సరిపోక ఊపిరాడని పరిస్థితి ఉంటుందని, ప్రయాణికుల ఇబ్బంది దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతమున్నా. 3 బోగీల స్థానంలో 6 బోగీలకు పెంచాలని కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరంలో మెట్రో లైన్ నిర్వహిస్తున్న ఎల్అండ్‌టీ సంస్థ బోగీలను పెంచాలని కోరుతున్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలూ పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు. దేశంలోని ఇతర నగరాల్లో 6, 8 బోగీలతో రైలు నడుస్తున్నప్పుడు నగరంలో మెట్రో రైలు బోగీలను ఎందుకు పెంచారని శ్రీనివాస్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కమిటీ సభ్యులు ఆర్.వెంకటేష్, ఎన్.మారన్న, ముషీరాబాద్ జోన్ నాయకులు రమేష్, బాబు, పాషా, మల్లయ్య, రాజయ్య, నాగరాజు, వసీం, రఘు పాల్గొన్నారు.

మ్యాన్‌హెూల్స్‌పై అధికారులు దృష్టి సారించాలి



- కార్పొరేటర్ ఈ.విజయకుమార్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట

మ్యాన్‌హెూల్స్‌పై అధికారులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికంగా డ్రయినేజీ మ్యాన్‌హెూల్ కుంగిపోయి ఉండడంతో నూతన మ్యాన్‌హెూల్స్‌ను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. బస్తీలో వీధి దీపాలు వెలగడం లేదని ప్రజలు చెప్పడంతో వెంటనే వీధి దీపాలను బాగు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. లేనియెడల జీహెచ్ఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకుపోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పద్మ, స్వప్న, హనుమంత్ చారి, బీఆర్ఎస్ నాయకులు సంతోష్ చారి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తాం

- ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

వాహనదారులు రాంగ్ సైడ్ లో డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ ఎస్. సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం పుత్లిబౌలిలోని ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. టూ వీలర్, త్రీ వీలర్ వాహనాలు రాంగ్ సైడ్‌లో వస్తే యాక్సిడెంట్లు జరిగే ప్రమాదం ఉందన్నారు. వీటిని అరికట్టడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. పాదాచారులు నడిచే ఫుట్ పాత్ ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. స్కూల్ ఆటోలు నడిపే డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలు నడిపే ప్రతి డ్రైవరు యూనిఫామ్ ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలు నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడడం వల్ల ప్రమాదాలకు గురై అవకాశం ఉందన్నారు. టూవీలర్ వాహనదారుడు హెల్మెట్ ధరించాలన్నారు. ఫోర్ వీలర్ వాహనదారుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ఫుట్ పాత్‌పై వ్యాపారం చేసే చిరు వ్యాపారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 8 గంటల తర్వాత లారీలు, డీసీఎంలు, ట్రావెల్ బస్సులు రోడ్లపైకి వస్తే కేసులు నమోదు చేసి చాలాన్ విధిస్తామని హెచ్చరిం చారు. రాత్రి 10 తర్వాతనే లారీలకు, డీసీఎంలకు, ట్రావె ల్ బస్సులకు అనుమతి ఉందన్నారు. తమ ట్రాఫిక్ ఏసీపీ పరిధిలోని అన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు, స్కూల్స్ యజమాన్యాల కు, విద్యార్థులకు, చిరు వ్యాపారులకు, వ్యాపారులకు, ట్రావెల్ బస్సుల యాజమాన్యాలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

భూదాన యజ్ఞ బోర్డును ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం.నరేందర్ రెడ్డికి తెలంగాణ సర్వోదయ మండలి వినతి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో భూదాన యజ్ఞ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి, అన్యాక్రాంతమైన భూదాన భూములను రక్షించి భూములు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని తెలంగాణ సర్వోదయ మండలి డిమాండ్ చేసింది. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం.నరేందర్ రెడ్డికి తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షులు ఆర్.శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు టి.జి.జయంత్, గిరిప్రసాద్, మహేష్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూదాన్ యజ్ఞ బోర్డు రద్దు చేయడం వల్ల హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉన్న వేల కోట్ల విలువైన భూదాన భూములకు రక్షణ లేకుండా పోయిందని, భూ బకాసురులు రెచ్చిపోయి కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో భూదాన భూముల రక్షణకు రెవెన్యూ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులు, రియల్టర్లు ఆ భూములను ప్లాట్లుగా మార్చి, విక్రయించి దండిగా సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. అన్యాక్రాంతమైన భూదాన భూములను రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి ఎంత మేరకు ఆక్రమణకు గురయ్యాయో నిగ్గు తేల్చాలని, భూదాన భూముల అన్యాక్రాంతం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి రాష్ట్రంలోని భూదాన భూములను స్వాధీనం చేసుకుని ఇళ్లు లేని నిరుపేదలకు పంచాలని వారు కోరారు. అఖిల భారత సర్వ సేవ సంఘ్ ప్రతిపాదించే సభ్యులతో నూతన భూదాన యజ్ఞ బోర్డును ఏర్పాటు చేయాలని వారు కోరారు. భూదాన భూముల రక్షణకై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి భూదాన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వేం.నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



- ప్రిన్సిపాల్ మునావర్ అమీనా

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నాంపల్లి మౌలానా ఆజాద్ మెమోరియల్ ప్రభుత్వ మోడల్ జూనియర్ బాలికల కళాశాల (ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం) ప్రిన్సిపాల్ మునావర్ అమీనా అన్నారు. మంగళవారం నాంపల్లిలోని మౌలానా ఆజాద్ మెమోరియల్ ప్రభుత్వ మోడల్ జూనియర్ బాలికల కళాశాల (ఉర్దూ ఇంగ్లీష్ మీడియం) ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తను తీసివేశారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని విద్యార్థులకు సూచించారు. చెట్లే మానవాళికి ప్రాణం అన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ లు శాభ, షాహిద్ తాహెర్ అలీ, రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినికి బ్లడ్ క్లాట్ చికిత్సలు

- పరిస్థితి విషమం..
- తమ వంతు ఆర్థిక సహాయం అందిస్తాం
- గురుకుల పేరెంట్స్ కమిటీ సభ్యులు



నవతెలంగాణ - ధూల్ పేట్

ఫలక్‌నుమా గురుకుల స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న మౌనశ్రీ తల వెనక భాగం తీవ్ర నొప్పితో బాధపడుతుంటే మలక్‌పేట్ యశోద హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఫలక్‌నుమా గురుకుల పేరెంట్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి నోముల జంగయ్య, ఉపాధ్యక్షులు బి శంకర్రావు, ఎమ్. మల్లేష్, కోశాధికారి సిహెచ్ స్వామిలు సందర్శించి కుటుంబీకులను పరామర్శించారు. మౌనశ్రీ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైద్యులు పరిశీలించి తల వెనక భాగంలో బ్లడ్ క్లాట్ అయ్యి ప్రాణాపాయ స్థితిలో ఉందని చెప్పారు. వెంటనే చికిత్సలు అందించాలని, సుమారు 4లక్షల ఖర్చు అవుతుందని చెప్పారన్నారు. అబ్జర్వేషన్ లో పెట్టాము టైం పడుతుందని అన్నారు. కమిటీ తరపున తమ వంతు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. కమిటీగా ఆరోగ్యం మెరుగుపడాలి ఆకాంక్షించారు.

ఆర్థిక సహాయం అందించండి

- తండ్రి నిమ్మ రవి

గురుకుల లో 8వ తరగతి చదువుతూ తల వెనక భాగంలో బ్లడ్ క్లాట్ అయ్యి ప్రాణాపాయ స్థితిలో యశోద హాస్పిటల్ చికిత్స పొందుతున్నా మౌనశ్రీ ఆర్థిక సహాయం అందించాలని తండ్రి నిమ్మ రవి అభ్యర్థిస్తున్నారు. మంచిగా చదువుకునే అమ్మాయి అనుకోని స్థితిలో బ్లడ్ క్లాట్ కావడం తో ఎటుతోచని స్థితిలో ఉన్నామన్నారు. చదువులో శ్రద్ధ ఉన్న ప్రైవేట్ లో చదించే స్తోమత లేక గురుకుల చదివిస్తున్నమని వాపోయారు. హాస్పటల్ లో చికిత్స కోసం 4 లక్షల రూపాయలు అవుతుందని వైద్యులు చెబుతున్నారని ఈ సమయంలో నావద్ద అంత డబ్బులేదని రోదిస్తున్నారు. పెద్ద మనసుతో ఆర్థిక సహాయం చేసి అమ్మాయిని ఈ ఆపద నుండి కాపాడగలరని కోరుకుతున్నారు. దయచేసి ఆసుపత్రికి వచ్చి అయిన, లేదా 8179183039 నంబర్ కీ ఫోన్ పే, గూగుల్ పే చేయగలరని కోరారు.

స్వాతంత్ర సమరయోధులకు మోడీ ప్రభుత్వం ప్రాధాన్యం

- మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు



నవతెలంగాణ-అంబర్‌పేట

భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటాలు చేసిన వారికి మోదీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ గౌరవిస్తుందని మాజీమంత్రి కృష్ణ యాదవ్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. గౌతమ్ రావు అన్నారు. మంగళవారం బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో అంబర్‌పేటలోని " చే నంబర్ " చౌరస్తా నుండి కాచిగూడ లోని " వీర సావర్కర్ " చౌరస్తా వరకు భారీగా బైక్ ర్యాలీని నిర్వహించారు. వీరసావర్కర్, మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి ఎంతోమంది దేశ స్వాతంత్రం కోసం ఉద్యమాలు చేశారని గౌతమ్ రావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, నేతలు వినోద్ యాదవ్, సూర్యప్రకాష్ సింగ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ యూనియన్ స్కూల్‌లో ఇండిపెండెన్స్ డే వేడుకలు



నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్‌లోని ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్లో ఇండిపెండెన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు స్కూల్ పరిసర ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెడ్ పులిగారి గోవర్ధన్ రెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

ఎస్ఈబీఐ చైర్ పర్సన్, అదానీ సంబంధాలపై సీబీఐ విచారణ జరపాలి



- ఏఐసీసీ సభ్యులు సీఏ.వేణుగోపాల స్వామి డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్ఈబీఐ చైర్ పర్సన్, అదానీ సంబంధాలపై సీబీఐ విచారణ జరిపించాలని ఏఐసీ సీ సభ్యులు సీఏ.వేణుగోపాల స్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదానీ షేర్ల విషయంలో ఎస్ఈబీఐ చైర్ పర్సన్ రాజీనామా చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన డిమాండ్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఆదర్శనగర్‌లోని ఎల్ఐసీ జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ లావణ్య రమేష్ గోర్లితో కలిసి వేణుగోపాల స్వామి మాట్లాడుతూ ఎల్ఐసీ సంస్థకు చెందిన రూ.60 వేల కోట్లను అదానీ కంపెనీలో పెట్టుబడులు పెట్టడం చాలా ప్రమాదకరమని ఆరోపించారు. దేశంలోని 30 కోట్ల మంది ఎల్ఐసీ పాలసీదారులకు చెందిన రూ.60 వేల కోట్ల సంపదను అదానీ కంపెనీలో పెట్టుబడులు పెట్టడం వల్ల పాలసీదారులకు రక్షణ ఉండదని హెచ్చరించారు. అదానీ సంస్థపై అనేక ఆరోపణలు ఉన్నాయని, ఆ డబ్బుకు ఎవరు గ్యారంటీ ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ అదానీ కంపెనీలో షేర్ల విలువ పడిపోతే ప్రజల డబ్బుకు నష్టం జరిగే ప్రమాదం ఉందని, పేద ప్రజలు కూడగట్టుకున్న డబ్బును కాపాడవలసిన బాధ్యత తమపై ఉందన్నారు. ఈ పెట్టుబడులను ఉపసంహరించుకునేంత వరకు ఉద్యమిస్తామని, ఈ సంఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాము సుప్రీంకోర్టులో కేసు వేస్తామని ఆయన హెచ్చరించారు.

భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి అంబర్‌పేట నియోజకవర్గం కో కన్వీనర్ గా డాక్టర్ పుట్టా రంగయ్యను భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటీ మెంబర్ నాయిని బుచ్చిరెడ్డి, గంధమాల ఆనంద్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట



ఆయుర్వేద వైద్యంతో రోగాలు నయం

- ఉచిత వైద్యం శిబిరం ప్రారంభించిన కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఆయుర్వేద వైద్యం ఎంతో మేలు చేస్తుందని జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ అన్నారు. ఆయుర్వేదంతో ఎన్నో రోగాలు నయమవుతాయని ఆగాపుర యునాని దవాఖాన సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇస్రార్ ఉన్నిసాతెలిపారు. జాంబాగ్ డివిజన్ పరిధిలోని హిందీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఆగాపుర యునాని (ఆయుష్)దావకాన ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా వైరస్ వచ్చినప్పటి నుంచి యునియాని వైద్యం, ఆయుర్వేదం వైద్యం పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారని తెలిపారు ఆయుర్వేద వైద్యం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ ఇస్రార్ ఉన్నిసా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాహజ్ ఖాన్, జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ అర్జున్ నాయక్, ఫార్మసిస్టు అన్నపూర్ణ, బిజెపి ప్రధాన కార్యదర్శి రామకృష్ణ (కట్టప్ప) పాల్గొన్నారు.

'అధికారులకు ప్రివిలేజ్ మోషన్ నోటీసులు ఇస్తాం'

- ఎమ్మెల్యే దానం నాగేందర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

నందగిరి హిల్స్ హుడా లే ఔట్ ఘటనపై అధికారులకు ప్రివిలేజ్ మోషన్ నోటీసులు ఇస్తానని జీహెచ్ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను ఉద్దేశించి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయనకు కొత్తగా వచ్చిన పదవి ఇష్టం లేనట్లు ఉందని, అందుకే తనపై కేసు పెట్టాడని తెలిపారు. అధికారులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ తాను లోకల్ అని అన్నారు. మంగళవారం హిమాయత్ నగర్ డివిజన్‌లోని అవంతినగర్, ఉర్దూ గల్లీలో స్థానిక కార్పొరేటర్‌తో కలిసి సీసీ రోడ్లకు రూ.1 కోటి 10 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ నందగిరి హిల్స్ హుడా లే ఔట్ లో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. తాను విషయాన్ని రంగనాథ్ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. కారంచేడులో దళితులపై జరిగిన దాడులలాగా ఇక్కడ కొందరు సొసైటీ వ్యక్తులు గిరిజనులను బెదిరిస్తున్నారని తెలిపారు. నందగిరి హిల్స్ కాస్మోపాలిటన్ సిటీ కావడంతో అన్ని వర్గాల ప్రజలకు సౌకర్యాలు, సమస్యలు నెరవేర్చడం ప్రజా ప్రతినిధిగా తన బాధ్యత అన్నారు. ఈ విషయంపై సీఎం ఎ.రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు. తనను అడ్డుకునే అధికారం ఏ అధికారికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసం ఎన్ని కేసులైనా భరిస్తానని తెలిపారు. తనని 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించింది అధికారులు కాదని, ప్రజలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్- ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి, కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర మహిళా దొంగల ముఠా అరెస్ట్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

దృష్టి మళ్లించి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర మహిళా దొంగల ముఠాను సుల్తాన్ బజార్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ బాల స్వామి, అదనపు డీసీపీ నర్సయ్య, ఏసీపీ శంకర్‌లతో కలిసి వివరాలను వెల్లడించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రాజ్ గర్ జిల్లాకు చెందిన సబానా (22)కుంతీ బాయి (32) రిహానా(35) రినో బాయి (35) మందాకిని సిసోడియా (35)లు మహిళా ముఠాగా ఏర్పడి గత 5 రోజుల క్రితం హైదరాబాద్‌కు వచ్చి సికింద్రాబాద్‌లోని సితార హెూటల్‌లో మకాం వేశారు. హైదరాబాద్‌లోని రద్దీ ప్రాంతాల్లోని జ్యువెలరీ, క్లాత్ షోరూమ్స్, మాల్స్ లలో దొంగతనాలు చేసేందుకు ప్లాన్ వేశారు. ఈ క్రమంలో సుల్తాన్ బజార్‌లోని ఒక బట్టల దుకాణంలో షాపింగ్ వెళ్లిన ఓఎన్ఆర్ఐను ఏమార్చి బ్యాగును కొట్టేసి సికింద్రాబాద్‌కి వెళ్లి ఆ బ్యాగులో ఉన్న నగదును పంచుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు స్పెషల్ టీంతో 200 సీసీ ఫుటేజీల పరిశించి సికింద్రాబాద్ లోని సితార హెూటల్‌లో నిందితులను మంగళవారం ఉదయం అదుపులోకి తీసుకొని విచారించారు. వారి వద్ద రూ.16000 నగదుతో, పాటు గ్రీన్ కార్డ్ (ఇఎస్ఐ), డిఎల్ క్రెడిట్ కార్డును దొంగిలిం చి రూ.14 వేలతో 35 చీరలు కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నారు. రూ.2000 నగదు, 35 చీరలు రోల్డ్ గోల్డ్ కోటెడ్ బ్యాంగిల్స్, పుస్తెలతాడు, చెవిపోగులను పోలిసులు స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ గంజ్ ఇన్‌స్పెక్టర్ మధు కుమార్, డిఐ, సుల్తాన్ బజార్ ఎస్ఐ లు నరేష్, జి. మధుసూధన్, శ్వేత, క్రైమ్ టీమ్ హెచ్‌సి తుల్జారామ్ సింగ్, సీపీలు సందీప్, సాయిలు, రవీందర్, వెంకట సురేష్‌ను డీసీపీ అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | ఆగస్టు 14, 2024 | www.navatelangana.com

చారిత్రక చార్మినార్ వద్ద తిరంగా జెండా..



నవతెలంగాణ - ధూల్ పేట్

హైదరాబాద్‌లో మంగళవారం ఉదయం పలుచోట్ల అకస్మాత్తుగా గంటపాటు భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బేగంపేట, సనత్‌నగర్, పంజాగుట్ట, అమీర్‌పేట, ఎర్రమంజిల్, కూకట్‌పల్లి, ఖైరతాబాద్, లక్డీకపూల్, మాదాపూర్, బాలానగర్, మెహదీపట్నం, టోలిచౌకి, యూసఫ్‌గూడ, మాసాబ్‌ట్యాంక్, సికింద్రాబాద్, ఉప్పల్, రామంతపూర్, కోఠి, అబిడ్స్ సహా పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఉద్యోగులు కార్యాలయాలకు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై వర్షం నీరు నిలిచిపోయింది. పంజాగుట్టలో ట్రాఫిక్ జామ్ అయింది. భారీ వర్షం నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం అయ్యారు. జీహెచ్ఎంసీ సిబ్బంది, పోలీసులు డ్రయినేజీ మ్యాన్‌హోల్స్ తెరిచి వరద నీరు పోయేలా చర్యలు తీసుకున్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సహకరించండి

- సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి లేఖ.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్లు లేని పేదల కలను సాకారం చేసేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం దోహదపడుతుందనీ, దాని అమలులో రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి కోరారు. మంగళవారం ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. రాష్ట్రప్రభుత్వాల సహకారంతో మార్చి 2024 నాటికి 2.95 కోట్ల పక్కా ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకుని ముందుకెళ్లామన్నారు. రెండో విడతలో భాగంగా ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2029 మధ్య కాలంలో మరో రెండు కోట్ల పక్కా ఇండ్లను సొంతిల్లు అవసరమున్న గ్రామీణ ప్రాంత పేద కుటుంబాలకు నిర్మించి ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామనీ, దేశంలో కనీసం 10 కోట్ల మందికి లబ్దిని చేకూర్చాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. పై రెండు విడతల తర్వాత గ్రామాల్లో సర్వే చేసి ఇంకా అవసరం ఉన్న వారికి ఇండ్లు కట్టిస్తామని హామీనిచ్చారు.

ఇంకా ఇండ్లు మంజూరు కాకుండా మిగిలిపోయిన వారి జాబితాను అస్సాం, బీహార్, గుజరాత్, హర్యానా, జార్ఖండ్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాళ్, ఏపీ, కర్నాటక రాష్ట్రాలు ఇప్పటికే నివేదిక అందించాయని వివరించారు. 2018 లో కేంద్ర ప్రభుత్వం ఇండ్ల కోసం నిర్వహించిన సర్వేలో బీఆర్ఎస్ ప్రభుత్వం భాగం కాలేదని పేర్కొన్నారు. ఇండ్ల కోసం ఎటువంటి జాబితాను కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం పంపలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరైన ప్రతిపాదనలు వస్తే ఇండ్లను కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారని గుర్తుచేశారు. ఈ విషయంలో మీరు ప్రత్యేక శ్రద్ధ వహించి, కేంద్ర ప్రభుత్వం ఇండ్ల కోసం నిర్వహించనున్న సర్వేలో పాల్గొనాలనీ, రాష్ట్ర ప్రభుత్వం తరపున గ్రామీణ తెలంగాణలో సొంతిల్లు అవసరం ఉన్న పేద కుటుంబాల జాబితాను వీలైనంత త్వరగా తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి అందించాలని కోరారు.

నేను చేసిన పనులే నా ఫ్లెక్సీ..

క్రెడిట్ కోసం పాకులాడే వ్యక్తిని కాదు

- 'సీతారామ' కోసం ఎంతో చేశా..
- 15న మీరూ రండి.. నెత్తిన నీళ్లు చల్లిస్తా..
- 'సీతారామ'పై మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల ఖండన



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

"గోదావరి జలాల కోసం పట్టుబట్టి దుమ్ముగూడెం ప్రాజెక్టును ప్రతిపాదించా.. నా ప్రతిపాదన మేరకే నాటి ప్రభుత్వాలు అనుకూలంగా స్పందించాయి. నాడు ఇదే ప్రాజెక్టు కోసం పాదయాత్ర చేశాను. సరిగ్గా అదే సమయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోవడంతో ఈ ప్రాజెక్టులు కుంటుబడ్డాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్లివ్వడమే నా లక్ష్యం.. కీర్తి ప్రతిష్ఠల కోసం ఆరాట పడే వ్యక్తిని కాదు.. ప్రచార ఆర్భాటాలకు దూరంగా ఉంటా.. నేను చేసే పనులే నా ఫ్లెక్సీ" అని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేతశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీతారామ ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో భావోద్వేగంగా స్పందించారు. రైతుల కోసమే తాను పనిచేస్తా తప్ప.. స్వార్థ రాజకీయాల కోసం కాదన్నారు. నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరా- రాజీవ్‌సాగర్‌గా విభజించి పనులు చేపట్టారన్నారు. 40 ఏండ్ల రాజకీయ జీవితంలో ప్రాజెక్టుల కోసమే వెంపర్లాడానని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో క్రెడిట్ కోసం ప్రయత్నిస్తున్నానని మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయన్నారు. తాను క్రెడిట్ కోసం తాపత్రయ పడే వ్యక్తిని కాదన్నారు. 2023 ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ పిలుపు మేరకే తాను కాంగ్రెస్‌లో చేరానని తెలిపారు. ఆయనకు కూడా సీతారామ ప్రాజెక్టు తన 'కల'గా చెప్పానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టి తాను జిల్లాకు రాగానే నీటిపారుదల శాఖ అధికారులను పిలిచి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని ఆదేశించానన్నారు. ఆర్నెళ్లలో పనులు పరుగులు పెట్టాయన్నారు. మూడు మోటార్ల ద్వారా గోదావరి జలాలు జిల్లాకు వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పనులు చేయకుండా నేడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. సీతారామ ప్రాజెక్టు పనులు ఎలా జరుగుతున్నాయో మంత్రులను తీసుకెళ్లి చూపిస్తే విపక్ష నేతల కడుపు మండుతోందని విమర్శించారు. ఈనెల 15న మీరూ రండి.. మీనెత్తి మీద నీళ్లు చల్లిస్తానని అన్నారు.

జూలూరుపాడు టన్నెల్ పూర్తి చేయాలి, యాతాలకుంట టన్నెల్ పూర్తయితేనే సత్తుపల్లికి నీళ్లు వస్తాయన్నారు. కేవలం 8 కిమీ కెనాల్ తవ్వితే వైరా రిజర్వాయర్‌లోకి నీళ్లు చేరుతాయని మంత్రులకు వివరించానన్నారు. ఏన్కూరు లిఫ్ట్ కెనాల్‌కు సంబంధిత మంత్రితో పాటు ముఖ్యమంత్రిని ఒప్పించానని చెప్పారు. టన్నెల్స్ పూర్తయ్యేదాక ఉంటే మోటార్లు దెబ్బతింటాయని ఇరిగేషన్ నిపుణులు చెప్పడంతో కృష్ణా ఆయకట్టు, వైరా రిజర్వాయర్, లంకాసాగర్‌ను స్థిరీకరించుకుంటూ మధ్యలో ఉన్న డిస్ట్రిబ్యూటరీల తవ్వకం చేపట్టాలని సూచించానన్నారు. డిస్ట్రిబ్యూటరీ పాయింట్లు అన్నీ నిర్మిస్తే పినపాకలో 32వేలు, సింగభూపాలెంలో నిర్మిస్తే 35వేల ఎకరాలు, మూకమామిడికి నీళ్లిస్తే మరో 15వేలు, కమలాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే టన్నెల్స్ పూర్తయ్యేలోపు లక్ష ఎకరాల కొత్త ఆయకట్టుకు నీళు ఇవ్వొచ్చునన్నారు. అలాగే నాగార్జున సాగర్ ఆయకట్టు 1.20 లక్షల ఎకరాలకు నీళ్లందుతాయని తెలిపారు. తనకు ఈ ప్రాజెక్టుల కింద ఎక్కడా ఒక ఎకరం భూమి కూడా లేదన్నారు. వైఎస్ఆర్, చంద్రబాబు పూర్తి చేసిన రోడ్లను మీరు ప్రారంభించలేదా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న వాళ్ల బాధ్యత ఇది అన్నారు. ప్రజాస్వామ్యంలో మీది మాది అని ఉండదు.. అంతా ప్రజలదే అని చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా పనిచేసే నాయకున్ని అభిమానించే తత్వం తనదన్నారు. జలగం వెంగళరావు, బోడేపూడి వెంకటేశ్వరరావు, మంచికంటి రాంకిషన్‌రావు, రజబ్‌అలీ ఊర్లకు రోడ్లు వేసిన ఘనత తనదిగా చెప్పారు. నాగార్జున సాగర్ ప్రతి లిఫ్ట్ వెనుక తన కృషి ఉందన్నారు. లఫంగి రాజకీయాలు తనకు అవసరం లేదన్నారు. ఇలాంటి చిల్లర విమర్శలకు భవిష్యత్‌లో సమాధానం చెప్పబోనన్నారు. మీరు చేసిన తప్పులను తమ ప్రభుత్వానికి అంటించాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం తప్పు చేస్తే ప్రజలు శిక్ష వేస్తారని చెబుతూ.. తుమ్మల భావోద్వేగాల మధ్య లేచి వెళ్లిపోయారు.

రుణమాఫీ తర్వాత పంచాయతీలకు నిధులు

స్పెషల్ అధికారుల్లారా..ప్రజలకు అందుబాటులో ఉండండి



- ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు
- స్వచ్ఛదనం-పచ్చదనంతో మెరుగైన పారిశుధ్యం
- ఆగస్టు 15న అధికారులను, పారిశుధ్య కార్మికులను సన్మానించండి : వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రి డాక్టర్ సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో రూ.2 లక్షల రుణమాఫీ పూర్తికాగానే గ్రామ పంచాయతీలకు కావాల్సినన్ని నిధులు అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) భరోసానిచ్చారు. ప్రతిరోజూ పంచాయతీల్లో స్పెషల్ అధికారులు మూడు గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై అధికారులు మరింత దృష్టి సారించాలనీ, నిరంతరం స్పెషల్ డ్రైవ్‌లను నిర్వహించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం విజయవంతం కోసం జిల్లా స్థాయి అధికారుల నుంచి పారిశుధ్య కార్మికుల వరకు ప్రతి ఒక్కరూ బాగా కష్టపడ్డారని అభినందించారు. వారందర్నీ ఆగస్టు 15న సన్మానించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు. అనుకున్నంత ఫలితాలు సాధించినప్పటికీ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు మెరుగైన శానిటేషన్ కోసం నిరంతరం స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని సూచించారు. ప్రతినెలలో మూడు రోజుల పాటు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం సాగుతుందని స్పష్టం చేశారు. పారిశుధ్య లోపంపై పత్రికల్లో వార్తలు రావడం బాధాకరమనీ, ఆ ప్రాంతాల్లో ఏమేం సమస్యలున్నాయో తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారు. అదే సమయంలో పనిగట్టుకుని తప్పుడు వార్తలు వస్తే ప్రజలకు నిజమేంటో వివరించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో ఊర్లకు ఊర్లే చికెన్‌గున్యాతో మంచానపడ్డాయనీ, ఇప్పుడా పరిస్థితి రాష్ట్రంలో లేదని గుర్తుచేశారు. ఎప్పటికప్పుడు జ్వర సర్వేలు చేసి జ్వర నివారణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సిబ్బంది హాజరు, చేసిన పనుల వివరాలను ప్రతిరోజూ పై అధికారులకు నివేదించాలని స్పెషల్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు దోమల నివారణపైనా, పారిశుధ్యంపైనా అవగాహన కల్పిస్తే మంచి ఫలితాలను సాధించవచ్చునని సూచించారు. ప్రతిరోజూ నీటి నిల్వలను శుభ్రపరిచేలా డ్రై డేను కచ్చితంగా పాటించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు మరో జత యూనిఫాం అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళా సంఘాల ఆర్థిక బలోపేతం కోసం ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి ప్రోగ్రాంలో ఎస్సీ, ఎస్టీ మహిళల భాగస్వామ్యం పెరిగేలా చూడాలన్నారు. ఆవాస గ్రామాల్లో పర్యటించి మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. పీఆర్, ఆర్డీ కార్యదర్శి లోకేశ్‌కుమార్ మాట్లాడుతూ.. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం కొనసాగించాలని సూచించారు. డ్రై డేను ఆపొద్దని స్పష్టం చేశారు. దాన్ని ఆపితే పారిశుధ్యం పడకేసే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ..మహిళా సంఘాల బలోపేతంపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఆ శాఖ కమిషనర్ అనితారామచంద్రన్ మాట్లాడుతూ..తడి, పొడి చెత్తలను వేరుచేసేలా సగ్రిగేషన్ షెడ్స్ ఉపయోగాన్ని పెంచాలన్నారు. దోమల నివారణ కోసం నిరంతరం ఫాగింగ్ చేయాలన్నారు.

సుంకిశాలలో నాసిరకం పనులు

కాంట్రాక్టర్‌ను కాపాడే ప్రయత్నం

- అరగంట ముందు జరిగితే ఎన్నో ప్రాణాలు పోయేవి
- పంపుహౌస్‌ను పరిశీలించిన బీజేపీ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ -పెద్దవూర

సుంకిశాల పంపుహౌస్ పనులు నాసిరకంగా ఉన్నాయని, కాంట్రాక్టర్‌ను కాపాడే ప్రయత్నం జరుగుతున్నట్టు కనిపిస్తోందని బీజేపీ ఎమ్మెల్యేలు ఆరోపించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలో నీట మునిగిన సుంకిశాల పంపుహౌస్‌ను మంగళవారం బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పరిశీలించారు. కూలిన రిటైలింగ్ వాల్, కొట్టుకుపోయిన గేటును పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేఎల్పీ నేత ఏలేటి మహేష్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సుంకిశాల ఘటన అందరూ విస్తుపోయేలా ఉందన్నారు. విషయం సోషల్ మీడియాలో వచ్చే వరకు ఎందుకు గోప్యంగా ఉంచారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నట్టు కనబడుతోందన్నారు. రూ.1500 కోట్ల అంచనా అంటూ రూ.2215 కోట్లకు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. పనులు పూర్తి కాకముందే టన్నెల్‌ను ఎందుకు ఓపెన్ చేయాల్సి వచ్చిందని అన్నారు. ఘటనపై త్రిమెన్ కమిటీ వేశామన్నారు.. నివేదిక అందిందా లేదా అని ప్రశ్నించారు. పునర్నిర్మాణ ఖర్చులు ఎవరు భరిస్తారన్నారు. చిన్న ప్రమాదమే అని మంత్రులు ఉత్తమ్, తుమ్మల అనడం సరైంది కాదన్నారు. అరగంట ముందు ఈ ప్రమాదం జరిగితే వందలాది మంది ప్రాణాలు పోయేవని, దానికి బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. పంపుహౌస్‌లో నాసిరకం పనులు జరుగుతున్నా పట్టించుకోలేదని విమర్శించారు. మెఘాపై అనేక ఆరోపణలు చేసిన సీఎం రేవంత్.. మళ్లీ వారికే పనులు ఎలా కట్టబెడుతున్నారని ప్రశ్నించారు. మెఘా కంపెనీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.



ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రాజెక్టు ప్రారంభించిన ఏడాదికే రూ.700 కోట్ల అంచనా వ్యయాన్ని మాజీ మంత్రి కల్వకుంట్ల రామారావు పెంచారని విమర్శించారు. ఇక్కడ కాంట్రాక్టర్ తప్పు స్పష్టంగా కనిపిస్తోందని, మెఘా కృష్ణా రెడ్డి లైసెన్స్ రద్దు చేసి బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ఘటనపై ప్రభుత్వం గోప్యత పాటిస్తోందన్నారు. పటేల్ రామారావు సిర్పూర్ ఎమ్మెల్యే, పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ.. ఈనెల ఒకటో తేదీన ప్రమాదం జరిగితే.. బయటకు పొక్కకుండా జాగ్రత్త పడటం వెనుక మెగా కంపెనీ కృష్ణారెడ్డిని కాపాడే యత్నం అని అర్థమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి రామరాజు యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కంకణాల శ్రీధర్ రెడ్డి, చెన్ను వెంకట నారాయణ రెడ్డి, శంకర్ నాయక్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కేతావత్ భాస్కర్ నాయక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల పునర్వియోగంలో నైపుణ్యత పెరగాలి

- లీనా నందన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వ్యర్థాల పునర్వినియోగంలో మరింత నైపుణ్యత పెరగాల్సిన అవసరముందని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ కార్యదర్శి లీనా నందన్ సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వ్యర్థాల పునర్వినియోగంపై నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నైపుణ్యత పెరగడంతో ద్వారా వ్యర్థాల పునర్వినియోగం పెరిగి ఆర్థికంగాను బలపడుతామని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో చైతన్యం పెంచే కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. వ్యర్థాల పునర్వినియోగ రంగంలో మరిన్ని పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. పర్యావరణశాఖ ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టీ-ఐడియా కార్యక్రమం గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రమ మండలి సభ్య కార్యదర్శి జి.రవి, సీనియర్ సోషల్ సైంటిస్ట్ డాక్టర్ డబ్ల్యూ.జి.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇండ్ల తొలగింపు

- 140 ఇండ్లను కూల్చేసిన అధికారులు : అడ్డుకున్న సీపీఐ(ఎం)
- స్పందించిన ఎమ్మెల్యే.. ఇండ్ల నిర్మాణాలపై భరోసా



ఇండ్లను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు మాట్లాడుతున్న వేల్పుల కుమారస్వామి

నవతెలంగాణ-గోదావరిఖని

పేదలు నిర్మించుకున్న 140 ఇండ్లను ఎస్‌టీపీ నిర్మాణం కోసం రామగుండం మున్సిపల్ అధికారులు మంగళవారం తొలగించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని గంగానగర్‌లో 350 మంది ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. అయితే, ఎస్‌టీపీ నిర్మాణం కోసం రూ.100 కోట్లు మంజూరయ్యాయి. ప్లాంటు గంగానగర్‌లోనే నిర్మించాల్సి ఉండటంతో మున్సిపల్ అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవసరమయ్యే స్థల సేకరణ చేశారు. సర్వే చేసిన స్థలంలో 140 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని అధికారులు కలెక్టర్‌కు నివేదించారు. దాంతో కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం మున్సిపల్ అధికారులు ఆ ఇండ్లను కూల్చేశారు.

అడ్డుకున్న సీపీఐ(ఎం) నాయకులు

ఇండ్ల తొలగింపు విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, ఏ.మహేశ్వరి అక్కడికి చేరుకుని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ప్లాంట్ నిర్మాణానికి సహకరించాలని మున్సిపల్ అధికారులు సీపీఐ(ఎం) నాయకులను కోరారు. అమెరికాలో ఉన్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ విషయం తెలుసుకుని.. ఇండ్లు కోల్పోయిన వారికి తప్పకుండా న్యాయం చేస్తానని, అక్కడే ఉన్న ఖాళీ స్థలం వారికి కేటాయించి ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా సహకరిస్తామని ఫోన్‌లో బాధితులకు భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇంటి పథకం అమలు చేయిస్తామని మొదటి ప్రాధాన్యత వీరికే ఇస్తామని తెలిపారు. పేదల ఇండ్లు తొలగించడం బాధాకరమైనప్పటికీ ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణానికి సహకరిస్తామని సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు. ఇండ్లు కోల్పోతున్న 140 మంది కుటుంబాలను ఆదుకోవాలని, పక్కనే స్థలం కేటాయించి ఇంటి నిర్మాణం చేసుకోవడానికి అవకాశం కల్పించాలని, రోడ్లు, కరెంటు, మంచినీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించి, ఇంటి పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.

బాన్సువాడలో ఉప ఎన్నికలు ఖాయం

- ఆ నియోజకవర్గ పార్టీ శ్రేణులతో కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బాన్సువాడలో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. మంగళవారం హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నేతలు కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోచారం శ్రీనివాస్‌రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించిన పార్టీని వీడటం ఆయనకే నష్టమని చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం వారిని బాధించిందన్నారు. కష్టకాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వాళ్లైనా సరే వదిలిపెట్టేది లేదన్నారు. వారికి కార్యకర్తలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్‌లోకెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళ్లు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు. రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందన్నారు. మార్పు పేరుతో జనాన్ని ఆయన ఏమారుస్తున్నారని మండిపడ్డారు. బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారంను ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి, ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ వీడలేదనీ, బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కొండంత అండని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు.

గురుకుల సమస్యలపై ప్రభుత్వం స్పందన హర్షణీయం

గురుకుల పాఠశాలల్లోని సమస్యలపై ప్రభుత్వం స్పందించటం హర్షణీయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఎనిమిది నెలల్లో విషాహారం కారణంగా దాదాపు 500 మంది విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లాలోని టీటీపేట ప్రభుత్వ పాఠశాలలో కలుషిత ఆహారం తిని దాదాపు 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల భోజనానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ జగిత్యాల జిల్లాలోని పెద్దాపూర్ పాఠశాలలను సందర్శించటం అభినందనీయమని తెలిపారు. మంత్రులు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల భోజనం సహా ఇతర అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. అంతా బాగానే ఉందన్నట్టు మొద్దు నిద్రలో ఉన్న సర్కార్‌ను మేల్కొనే విధంగా తమ పార్టీ కార్యకర్తలు కృషి చేసినందుకు సంతోషంగా ఉందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెయ్యి గురుకులాల్లో విద్యా, భోజనం, వసతులు బాగుండేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ ప్రభుత్వాన్ని కోరారు.

మెరిట్ అభ్యర్థులతో గురుకుల పోస్టుల భర్తీ చేయాలి

గురుకుల పోస్టుల్లో భర్తీ కాకుండా మిగిలిపోతున్న పోస్టులను తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ గురుకుల అభ్యర్థులు మంగళవారం కేటీఆర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను ఆయనకు వివరించారు. గురుకుల బోర్డు చేపట్టిన నియామకాల్లో డౌన్ మెరిట్ లిస్టును ఆపరేట్ చేస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. గురుకుల బోర్డు చేపట్టిన నియమాకాలలో 9,024 పోస్టుల్లో డిసెండింగ్ ఆర్డర్ పాటించకపోవటం, చాలామంది ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు రావడం మూలంగా సెకండ్ మెరిట్‌లో ఉన్న వారికి నష్టం జరుగుతున్నదని తెలిపారు. ఆ పోస్టులలో భర్తీ కాకుండా మిగిలిపోతున్న పోస్టులను తదుపరి మెరిట్ అభ్యర్థుల్లో భర్తీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే తెలంగాణ హైకోర్టు జీవో 81ను సవాల్ చేస్తూ ఐదు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ప్రభుత్వం తరుపున ఆ జీవోను అడ్డంకిగా చూపిస్తూ న్యాయస్థానం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదని కేటీఆర్‌కు వారు వివరించారు. గతంలో టీఎస్ ట్రాన్స్‌కో, టిఎస్ ఎస్పీడీసీఎల్ , టీఎస్ ఎన్పీడీఎస్ నిర్వహించిన వివిధ నోటిఫికేషన్లలో ప్రస్తుతం గురుకులాల్లో ఏర్పడుతున్నట్టుగానే భారీ సంఖ్యలో ఖాళీలు ఏర్పడే ప్రమాదం ఉన్నప్పుడు నిరుద్యోగులు నష్టపోకుండా ఉండటం కోసం జీవో 81 అమలు చేయకుండా వన్ టైం రిలాక్సేషన్ కల్పించారని గుర్తు చేశారు.తద్వారా పోస్టులు మిగిలిపోకుండా డౌన్ మెరిట్ ఆపరేట్ చేసి తదుపరి మెరిట్ ఉన్న అభ్యర్థులను ఎంపిక చేశారని వివరించారు. అదే తరహాలో ఈ గురుకుల పోస్టుల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మెరిట్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. గురుకులాలతో పాటు డీఎస్సీకి సంబంధించిన అభ్యర్థులనేకమంది న్యాయం కోసం ఎదురుచూస్తున్నారనీ, వారికి న్యాయం చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గురుకుల నిరుద్యోగ విద్యార్థులు రత్న శేఖర్ రెడ్డి, స్వాతితో పాటు మాజీ కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, విద్యార్థి విభాగం నాయకులకు గెల్లు శ్రీనివాసు, నిరుద్యోగ విద్యార్థులు దామోదర్ రెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాల కోసమే సీఎం తపన

- టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తపన పడుతున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ చెప్పారు. ఆయా దేశాలకు చెందిన వివిధ కంపెనీల నుంచి పెట్టుబడులు రావడంతో యువతకు ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విదేశీ పెట్టుబడుల రాకతో రాష్ట్రానికి చెందిన 10 లక్షల మంది యువతకు ప్రయివేటు రంగంలో పుష్కలంగా ఉద్యోగాలు దక్కుతాయన్నారు. స్కిల్ యూనివర్సిటీతో తెలంగాణ యువతకు డిగ్రీ పూర్తి అయినా వెంటనే ఉద్యోగం వస్తుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్ సెల్ఫీల కోసం విదేశీ పర్యటన చేశారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇప్పించారో చెప్పగలరా? అని కేసీఆర్‌ను ప్రశ్నించారు.

బిజినెస్

అక్షిత కాటన్ 1:3 నిష్పత్తి బోనస్ ఇష్యూ

అహ్మాదాబాద్ : అంతర్జాతీయ స్థాయి నాణ్యత కలిగిన పత్తి బేళ్లు, పత్తి విత్తనాలు, పత్తినూలు తయారుచేసే సంస్థల్లో అగ్రగామి అయిన అక్షిత కాటన్ లిమిటెడ్ 1:3 నిష్పత్తిలో బోనస్ ఇష్యూను ప్రతిపాదించింది. రికార్డు తేదీ నాటికి ప్రతి మూడు పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేర్లకు ఒక బోనస్ ఈక్విటీ షేర్ చొప్పున చెల్లించాలని ఆ కంపెనీ బోర్డు యోచించింది. దీనికి వాటాదారుల నుంచి అనుమతి లభించాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో రూ.3.54 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.154.96 కోట్లుగా నమోదయ్యిందని అక్షిత కాటన్ లిమిటెడ్ సిఎండి నితిన్ భాయ్ పటేల్ తెలిపారు.

సెప్టెంబర్ 9న జిఎస్‌టి కౌన్సిల్ భేటీ



న్యూఢిల్లీ : వచ్చే సెప్టెంబర్ 9న జిఎస్‌టి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించాలని ఆర్థిక శాఖ నిర్ణయించింది. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 54వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఆయా రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఈ విషయాన్ని జిఎస్‌టి కౌన్సిల్ ట్విట్టర్ (ఎక్స్) ద్వారా వెల్లడించింది. ఈ సమావేశంలో జిఎస్‌టి శ్లాబులపై చర్చించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. బీమాపై జిఎస్‌టి తొలగించాలన్న డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఈ దఫా ఆ రంగంపై పన్నులు తగ్గించే అవకాశాలు ఉన్నాయి. ఈ కౌన్సిల్‌లో కేంద్ర ఆర్థిక మంత్రితో పాటు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు.

సుందరం ఆల్టర్నేట్ అసెట్ కొత్త పథకం

న్యూఢిల్లీ: సుందరం ఆల్టర్నేట్ అసెట్స్ కొత్తగా ఇన్నోవేటివ్ ఫిక్స్‌డ్ ఇన్‌కం డెట్ స్ట్రాటజీ పిఎంఎస్ 'ఎఫ్.ఐ.ఆర్.ఎస్.టి'ని ఆవిష్కరించినట్లు తెలిపింది. దీని ద్వారా రూ.1,000 కోట్ల నిధులు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. ఈ మొత్తాలను రేటెడ్, లిస్టెడ్ డెట్ పథకాల్లో పెట్టుబడిగా పెట్టనున్నట్లు వెల్లడించింది. సాంప్రదాయ ఎఫ్‌డిల కంటే 300-400 బేసిస్ పాయింట్ల అధిక రాబడికి అవకాశం ఉందని సుందరం ఆల్టర్నేట్ అసెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వికాస్ ఎం సచ్‌దేవా తెలిపారు.

కీర్తిలాల్‌లో 'ది టైమ్ లెస్ ఎడిట్' వజ్రాభరణాలు

KIRTILALS

హైదరాబాద్ : ప్రముఖ లగ్జరీ జ్యువెలరీ బ్రాండ్ అయిన కీర్తిలాల్స్ తన తాజా వజ్రాభరణాల సేకరణ అయిన "ది టైమ్ లెస్ ఎడిట్" ఉత్పత్తులను ప్రదర్శన, విక్రయానికి ఉంచుతున్నట్లు తెలిపింది. నగరంలోని సోమాజిగూడ షోరూంలో వీటిని అందుబాటులో ఉంచినట్లు కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ తెలిపారు. ఆగస్టు 22 వరకు వీటిని సందర్శించవచ్చున్నారు. ఆధునిక శైలి ప్రామాణికమైన సాంప్రదాయిక శ్రేష్టతలని ఎంతో చక్కగా మేళవించి, ప్రత్యేకమైన రూపకల్పనలతో వీటిని అందుబాటులోకి తెచ్చామన్నారు.

బిఎస్‌హెచ్ నుంచి నూతన శ్రేణీ డిష్‌వాషర్

హైదరాబాద్ : సాంకేతికంగా అధునాతన బోష్, సిమెన్స్ డిష్‌వాషర్‌ల నూతన శ్రేణీని విడుదల చేసినట్లు బిఎస్‌హెచ్ హోమ్ అప్లయిన్సెస్ తెలిపింది. ఇవి 15 ప్లేస్ సెట్టింగ్‌ల సామర్థ్యంతో పెద్ద కుటుంబాలకు సరిపోతాయని పేర్కొంది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24లో డిష్‌వాషర్ విభాగంలో తమ కంపెనీ రెండంకెల వృద్ధిని సాధించిందని వెల్లడించింది. భారత డిష్‌వాషింగ్ విభాగంలో 53 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నట్లు తెలిపింది.

ఎన్‌పిఎ ఖాతాదారులకు సువర్ణావకాశం

- బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడి

Bank of India

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా (బిఒఐ) ఎన్‌పిఎ ఖాతాదారులకు సదావకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. ఆగస్టు 16, 17న మొండి బాకీల పరిష్కారానికి వన్ టైం సెటిల్‌మెంట్ (ఒటిఎస్) సువర్ణావకాశాన్ని అందిస్తున్నట్లు వెల్లడించింది. దేశ స్వాతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా దీన్ని అర్హులైన తమ ఖాతాదారులు ఉపయోగించుకోవాలని బిఒఐ తెలంగాణ జోన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (రికవరీ) ఓ ప్రకటనలో తెలిపారు. ఒకేసారి ఎన్‌పిఎ ఖాతాను మూసివేయడం ద్వారా రుణ విముక్తి పొందవచ్చున్నారు. ఇందుకోసం ఖాతాదారులు తమ రుణ ఖాతా కలిగిన బిఒఐ శాఖను సంప్రదించాలని సూచించారు.

ప్రమోషనల్ కాల్స్‌ను ఆపాలి

- టెల్కోలకు ట్రాయ్ ఆదేశాలు

న్యూఢిల్లీ : గుర్తింపులేని టెలీ మార్కెటర్ల నుంచి తక్షణమే ప్రమోషనల్ కాల్స్‌ను ఆపాలని టెలికం కంపెనీలకు ట్రాయ్ ఆదేశాలు జారీ చేసింది. ప్రమోషనల్ కాల్స్, ముందస్తు రికార్డెడ్ లేదా కంప్యూటర్ జనరేటెడ్ కాల్స్‌ను తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేసింది. స్పామ్ కాల్స్‌పై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ట్రాయ్ ఈ నిర్ణయం తీసుకుంది. అన్ రిజిస్టర్డ్ టెలీమార్కెటర్ల డేటాను సమర్పించాలని టెల్కోలకు ఇటీవల ట్రాయ్ ఆదేశాలు జారీ చేసింది.

విద్యపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యం

- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయనీ, దీంతో రాష్ట్రంలో విద్యావ్యవస్థ ఆగమైపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల పనితీరు దీనికి అద్దం పడుతున్నదని తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రాథమిక విద్యలోనూ ప్రభుత్వ పాఠశాలల పనితీరు తీసికట్టుగా మారిందని ఉమ్మడి జిల్లాల విద్యా సమాచార వ్యవస్థ సర్వే నివేదిక స్పష్టం చేస్తున్నదని పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 2022లో 46వ, 2023లో 64వ, ఈ ఏడాది 70 స్థానంలో నిలిచిందనీ, మిగతా యూనివర్సిటీల పరిస్థితి మరింత దిగజారిందని తెలిపారు. కళాశాలల విభాగంలో టాప్-100లో తెలంగాణ నుంచి ఒక్క కాలేజీ కూడా ఎంపిక కాలేదని విమర్శించారు. అదే సమయంలో కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తున్న ఐఐటీ హైదరాబాద్, హెచ్‌సీయూ, నైపర్, హైదరాబాద్‌లో త్రిపుల్ ఐటీ మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయని తెలిపారు. తెలంగాణలోని యూనివర్సిటీల్లో 2400 ఖాళీలు వెక్కిరిస్తున్నాయనీ, ఓయూలో 1268 పోస్టులకు 848 ఖాళీలు, కాకతీయలో 403 పోస్టులకు 293 ఖాళీలున్నాయని వివరించారు. యూనివర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు జీతాలకు కూడా సరిపోవడం లేదని విమర్శించారు. కనీసం వీసీలను కూడా నియమించలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. రూ.7519 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో 24 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ, 6500 ప్రభుత్వ పాఠశాలలు ఒకే టీచర్‌తో నడుస్తున్నాయని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం లేకనే తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల కోసం ప్రయివేటు స్కూళ్లను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను మెరుగుపర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

చెట్టమ్మకు రంపపు కోత..

- హైవేలపై చెట్ల తొలగింపు
- హరితహారంలో నాటడం.. రోడ్ల పేర నరకడం
- దూర దృష్టి లేకుండా డీపీఆర్ తయారు
- ఆర్థిక భారం పేరిట ట్రీ ట్రాన్స్ లొకేషన్‌కు స్వస్తి
- ప్రభుత్వాలకు పట్టని వాల్టా చట్టం ప్రత్యామ్నాయ ఏర్పాటు
- హైదరాబాద్-పూణే 65 హైవే ఆరు లైన్ల విస్తరణ
- మదీనాగూడ-పోతిరెడ్డిపల్లి వరకు చెట్ల నరికివేత
- సిద్దిపేట జిల్లాలో రెండు ఎన్‌హెచ్ విస్తరణల్లో ఆరు వేల చెట్లు నేలమట్టం

ట్రాఫిక్ రద్దీ నివారణ కోసం నేషనల్ హైవే రోడ్లను విస్తరిస్తున్న నేపథ్యంలో ఎన్నో ఏండ్లుగా పెంచిన చెట్లను దారుణంగా నరికేస్తున్నారు. ఓవైపు హరితహారం పేరుతో మొక్కలు నాటుతూ.. మరోవైపు చెట్లను కూకటివేళ్లతో పెకలించేస్తున్నారు. హైవేల విస్తరణకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించడం అనివార్యమైనప్పుడు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి. లేదంటే ట్రీ ట్రాన్స్ లొకేషన్ పద్ధతిలో భారీ వృక్షాలను మరో చోట నాటాలి. ఇవేవీ కేంద్ర, ప్రభుత్వాలకు పట్టట్లేదు. జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం కోసం డీపీఆర్ తయారు చేయడంలోనూ దూర దృష్టి లోపిస్తున్నది. రాబోయే ఇరయేండ్ల అవసరాల రీత్యా నాలుగు లైన్ల నుంచి ఆరు లైన్ల రోడ్డుగా విస్తరించాల్సి ఉంటది. నాలుగు లైన్ల రోడ్డు వేశాక ఇరువైపులా చెట్లను పెంచే సమయంలోనే భవిష్యత్‌లో ఆరులైన్ల విస్తరణకు అడ్డు లేకుండా చెట్లను నాటాలనే దూర దృష్టి లేని కారణంగానే హైదరాబాద్-పూణే 65వ నెంబర్ జాతీయ రహదారి వెంట వేలాది చెట్లను నరికేస్తున్నారు.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్-పూణే 65వ నెంబర్ జాతీయ రహదారి సంగారెడ్డి, బీదర్ మీదుగా విస్తరించింది. డివైడర్‌తో కలిపి 200 అడుగుల వెడల్పుతో నాలుగు లైన్ల రోడ్డు ఉంది. పెరిగిన రద్దీ, రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ఈ ఎన్‌హెచ్ హైవేను ఆరు లైన్ల రోడ్డుగా విస్తరించేందుకు ఎన్‌హెచ్ఏఐ ప్రతిపాదించింది. ఈ మేరకు రూ.1200 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపగా.. 2022-23 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రూ.900 కోట్లు కేటాయించింది. రంగారెడ్డి జిల్లా మదీనాగూడ నుంచి సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డుకు ఇరు వైపులా 50 అడుగుల చొప్పున హైవే విస్తరణ పనులు షురూ అయ్యాయి. మదీనాగూడ, లింగంపల్లి, పటాన్‌చెరు, ముత్తంగి, ఇస్నాపూర్, లక్డారం, రుద్రారం, గణేష్‌గడ్డ, కంది, సంగారెడ్డి, పోతిరెడ్డిపల్లి వరకు 45 కిలో మీటర్ల మేర రోడ్డు విస్తరణ కోసం ఇరువైపులా ఉన్న వాణిజ్య, ఇతర నిర్మాణాలతోపాటు చెట్లనూ తొలగించాలని కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే పటాన్‌చెరు నుంచి పోతిరెడ్డిపల్లి వరకు రోడ్డు ఇరువైపులా చెట్లను తొలగిస్తున్నారు.

మదీనాగూడ నుంచి సంగారెడ్డి వరకు చెట్ల నరికివేత

సంగారెడ్డి, కంది, గణేష్‌గడ్డ, రుద్రారం, ఇస్నాపూర్, ముత్తంగి వరకు 34 కిలో మీటర్ల మేర ఎన్‌హెచ్ 65 విస్తరణ పనుల కోసం ఇరువైపులా ఉన్న చెట్లను నరికేస్తున్నారు. పాతికేండ్ల పూర్వమే ఈ రోడ్డును నాలుగు లైన్లుగా మార్చారు. జాతీయ రహదారి కావడంతోపాటు పారిశ్రామిక ప్రాంతమైనందున హైవే వెంట ఇరువైపులా రెండు వరుసల్లో చెట్లను పెంచారు. అంతకు పూర్వం ఉన్న భారీ వృక్షాలతోపాటు ఈ పాతికేండ్ల నుంచి పెంచిన వేలాది చెట్లు రోడ్డు వెంట ఉన్నాయి. ఇప్పుడు ఆరు లైన్ల రోడ్డు విస్తరణ కోసం ఇరు వైపులా సుమారు 110 అడుగుల వెడల్పు జరగాల్సి వస్తున్నందన వేల సంఖ్యలో చెట్లను దారుణంగా నరికేస్తున్నారు. జేసీబీలు పెట్టి కూల్చడం, యంత్రాలతో నరికేయడం చకాచకా జరిగిపోతోంది. చెట్లను నరికేస్తూ కలపను తరలిస్తున్నారు. సంగారెడ్డి నుంచి పటాన్‌చెరు వరకు రోడ్డు వెంట, సమీపంలో ఉన్న వేలాది పరిశ్రమల నుంచి వెలువడే వాయు, వ్యర్థ కాలుష్యం నుంచి వృక్షాలు రక్షణగా ఉండేవి. దారి వెంట సేదతీరేందుకు నీడగా ఉండేవి. అలాంటి చెట్లను రంపాలతో కోసి పడేస్తున్నారు.

సిద్దిపేట జిల్లాలోనూ ఆరు వేల చెట్ల తొలగింపు

సిద్దిపేట జిల్లాలో రెండు జాతీయ రహదారుల విస్తరణ జరుగుతోంది. సిద్దిపేట మీదుగా మెదక్ వరకు 765, జనగామ నుంచి దుద్దెడ మీదుగా సిద్దిపేట, సిరిసిల్ల వరకు 365బీ హైవేలను విస్తరిస్తున్నారు. ఎల్కతుర్తి నుంచి మెదక్ వరకు 5 వేల చెట్లను, జనగామ నుంచి సిద్దిపేట వరకు వెయ్యి చెట్లను నరికేశారు. ఎల్కతుర్తి నుంచి మెదక్ రోడ్డు నిర్మాణంలో భాగంగా రెండో ప్యాకేజీ హుస్నాబాద్ డివిజన్‌లో జిల్లెలగడ్డ నుంచి సిద్దిపేట డివిజన్‌లోని రంగధాంపల్లి వరకు 47 కిలో మీటర్లు చెట్లు తొలగించారు. జనగామ నుంచి దుద్దెడ వరకు 45 కిలో మీటర్ల హైవేకు సంబంధించి చేర్యాల సమీపంలో గురిజకుంట వద్ద 500 భారీ వృక్షాలను తొలగించారు. సిద్దిపేట నుంచి సిరిసిల్ల జిల్లా ఇల్లంత వరకు కూడా 30 కిలో మీటర్ల దూరంలో రోడ్డు విస్తరణ కోసం భారీ స్థాయిలో చెట్లు కనుమరుగయ్యాయి.

హరితహారం పేర పెంచుడు.. రోడ్ల పేర నరుకుడా..?

ప్రభుత్వాలు పచ్చదనం పేరిట చెట్లను పెంచుతున్నాయి. రోడ్ల విస్తరణ పేర అవే ప్రభుత్వాలు చెట్లను నరుకుతున్నాయి. మొక్కలు పెంచేందుకు ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తున్న పాలకులు అవే చెట్లను నరికేందుకు కూడా ప్రజా ధనాన్ని వెచ్చిస్తున్నారు. లక్షల సంఖ్యల్లో హరితహారం పేరిట మొక్కలు నాటుతున్నారు. మరోపక్క ఎన్‌హెచ్ హైవేల విస్తరణ పేర వేలాది వృక్షాలను నరికేస్తున్నారు. దీంతో ప్రజా ధనం లూటీ అవ్వడమే కాకుండా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పలువురు పర్యావరణవేత్తలు హనుమంతు గౌడ్ అభిప్రాయ పడుతున్నారు.

ప్రత్యామ్నాయం పట్టని వైనం

జాతీయ రహదారుల విస్తరణకు అడ్డంగా ఉన్న చెట్లను నరికేయాల్సి వస్తే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి. తొలిగించే చెట్లకు బదులు మరోచోట మొక్కలు నాటి పెంచాల్సి ఉంది. హైవే నిర్మాణానికి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాల్సి వస్తే నిబంధనల మేరకు ఒక చెట్టు నరికితే ఒక్కో చెట్టుకు రూ.500 డిపాజిట్ చేసినా వాల్టా చట్టం ప్రకారం ఒక్క చెట్టుకు రెండు మొక్కలు పెంచాల్సి ఉంది. కానీ..! ఎన్‌హెచ్ఎఐ, రాష్ట్ర ఆర్‌అండ్‌బీ అధికార యంత్రాంగానికి పట్టట్లేదు. 20 నుంచి 60 ఏండ్ల వయసున్న వృక్షాల్ని బతికిచేందుకు ట్రీ ట్రాన్స్ లోకేషన్ ద్వారా ఇతర ప్రాంతాల్లో నాటాల్సి ఉంది. అయితే, దానికి ఒక్కో చెట్టుకు రూ.25 వేల వరకు ఖర్చు వస్తుందన్న నెపంతో కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదు. ఆ దిశగా ప్రభుత్వం, అధికార యంత్రాంగం కూడా పర్యవేక్షించడం లేదు.

క్లినికల్ ట్రయల్స్ లేకుండానే ఔషధాలు

ప్రమాదంలో ప్రజారోగ్యం

- విదేశీ కంపెనీలకు అనుమతులిస్తున్న డీసీజీఐ
- స్వదేశీ పరిశ్రమకూ దెబ్బ
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న జీటీఆర్ఐ



న్యూఢిల్లీ : విదేశీ ఔషధ కంపెనీలకు మోడీ సర్కార్ దాసోహం వహిస్తోంది. ఎలాంటి ప్రయోగాలు లేకుండానే కేంద్రం అడ్డగోలుగా ఔషధాలకు అనుమతులు జారీ చేస్తోంది. స్థానిక క్లినికల్ ట్రయల్స్ లేకుండా అడిగిందే తడువుగా అవకాశాలు కల్పిస్తోంది. కొన్ని రకాల మందులకు దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లోనే ఇక్కడ విడుదల చేయడానికి ఫార్మా కంపెనీలకు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డీసీజీఐ) అనుమతులు ఇస్తుంది. దీన్ని భారత ఆర్థిక, వ్యాపార విశ్లేషణల సంస్థ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) గుర్తించి తీవ్రంగా వ్యతిరేకించినట్లు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ ఓ కథనంలో తెలిపింది. ఇలాంటి ఔషదాలు రోగులపై చెడు ప్రభావాలను చూపడంతో పాటుగా దేశీయ ఫార్మా పరిశ్రమను దెబ్బతీయనుందని జీటీఆర్ఐ ఆందోళన వ్యక్తం చేసింది.'భారత ప్రత్యేకమైన జన్యు వైవిధ్యాన్ని పట్టించుకోకుండా ఇచ్చిన అనుమతులు ఊహించని స్థాయిలో రోగుల భద్రత, ఆరోగ్యంపై ప్రభావం చూపనున్నాయి. దేశీయ కంపెనీలకు బహుళజాతి సంస్థల నుంచి పోటీ పెరగనుంది. ఇది స్థానిక ఫార్మా కంపెనీలు, కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్స్ (క్రాస్) వృద్ధికి విఘాతం కల్పించనుంది.' అని జీటీఆర్ఐ పేర్కొంది.

జీటీఆర్ఐ ప్రకారం.. విభిన్న జనాభా కలిగిన అమెరికా, యూరప్ ప్రజల జన్యు నిర్మాణంతో పోల్చితే భారతీయులు భిన్నంగా ఉంటారు. ఈ క్రమంలో కొత్త మందులు భారతీయ రోగులకు సురక్షితంగా, ప్రభావవితంగా ఉన్నాయని నిర్ధారించడానికి స్థానిక పరిశోధనలు (క్లినికల్ ట్రయల్స్) చాలా అవసరం. అరుదైన వ్యాధులకు సంబంధించిన మందులు, జన్యు, కణ చికిత్సలు, మహమ్మారి సంబంధిత చికిత్సలు సహా ఐదు రకాల కొత్త ఔషధాలకు స్థానిక క్లినికల్ ట్రయల్స్ నుంచి డీసీజీఐ మినహాయింపు ఇచ్చింది. ఈ మందులు చాలా వేగంగా అభివృద్ధి చేయబడటంతో పాటుగా ప్రయోగంలోకి తీసుకొచ్చారు.

"కొన్ని ఔషధ కంపెనీలు విదేశాల్లో ఆమోదం పొందుతాయి. కానీ పేటెంట్ రక్షణ, ఏదైనా తప్పు జరిగితే పరిహారం గురించి ఆందోళనలు నెలకొన్న ప్రాంతాల్లో ఈ ఔషధాలను అక్కడ విక్రయించకూడదని కంపెనీలు భావిస్తాయి. ఈ క్రమంలో భారత్ లాంటి బలహీనమైన నిబంధనలు ఉన్న దేశాలపై ఆయా కంపెనీలు దృష్టి పెడతాయి. ఇటువంటి అనేక మందులు తీవ్రమైన, కొన్నిసార్లు ప్రమాదకరమైన ఫలితాలకు దారితీయవచ్చు. వీటితో మనం జాగ్రత్తగా ఉండాలి" అని జీటీఆర్ఐ ఆందోళన వ్యక్తం చేసింది. "కొన్ని కొత్త ఔషధాల కోసం మూడవ దశ ట్రయల్స్ అవసరం లేనప్పటికీ, ఉత్పత్తిని ప్రారంభించిన తర్వాత జరిగే దశ 4 అధ్యయనాలను కంపెనీలు తప్పక నిర్వహించాల్సి ఉంటుంది" అని ఆర్గనైజేషన్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ప్రొడ్యూసర్స్ ఆఫ్ ఇండియా (ఒపీపీఐ) డైరెక్టర్ జనరల్ అనిల్ మాతయి పేర్కొన్నారు.

"క్లినికల్ ట్రయల్స్ సంఖ్యను తగ్గించడం ద్వారా 250 పైగా దేశీయ ఫార్మా కంపెనీలు, కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్స్ (క్రాస్)పై ప్రభావం పడనుంది. భారతదేశంలో క్లినికల్ ట్రయల్స్ అమెరికాలో కంటే ఖరీదైనవని బహుళ జాతి కంపెనీలు వాదిస్తున్నాయి. ట్రయల్స్ సమయంలో ఏదైనా తప్పు జరిగితే వారు పరిహారం చెల్లించే అంశంలోనూ తప్పించుకుంటారు.' అని జీటీఆర్ఐ పేర్కొంది.

వాంగ్మూల సమయంలోని వీడియోలు మాకివ్వండి

- రౌస్ ఎవెన్యూ కోర్టులో కవిత న్యాయవాది మోహిత్ రావు
- తదుపరి విచారణ సెప్టెంబర్ 2 కు వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణంలో దర్యాప్తు సంస్థలు సాక్ష్యుల వాంగ్మూలాలను నమోదు చేసిన సమయంలో రికార్డు చేసిన వీడియో ఫుటేజ్‌లు తమకు ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తరపు న్యాయవాది మోహిత్ రావు కోరారు. ఈ మేరకు మంగళవారం రౌస్ ఎవెన్యూ కోర్టులో వాదనలు వినిపించారు. సాక్ష్యులను ఒత్తిడి చేసి కవితపై తప్పుడు వాంగ్మూలాలు నమోదు చేశారని ఆరోపించారు. విచారణ సందర్భంగా తీహార జైల్‌లో ఉన్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, కవితను జైలు అధికారులు వర్చువల్ మోడ్ లో కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా కవిత తరపున న్యాయవాది మోహిత్ రావు వాదనలు వినిపిస్తూ... పీఎంఎల్ఏ లోని సెక్షన్ 50 ప్రకారం దర్యాప్తు సంస్థ నమోదు చేసిన వాంగ్మూలాల్లో నిజం లేదన్నారు. సాక్షులపై ఒత్తిడి చేసి తప్పుడు వాంగ్మూలాలను నమోదు చేశారని వాదించారు. సాక్ష్యులు, అప్రూవర్ల వాంగ్మూలాల నమోదు సమయంలో చిత్రీకరించిన వీడియోలు, ఆడియోలకు సంబంధించిన ఆధారాలు తమకు ఇవ్వాలని కోర్టు ద్వారా దర్యాప్తు సంస్థలను కోరారు. నిబంధనల ప్రకారం ఒత్తిడి చేసి నమోదు చేసిన వాంగ్మూలాలు న్యాయపరంగా చెల్లుబాటు కాదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. శరత్ చంద్రారెడ్డితో కవితకు ఏళ్లగా ఆర్థిక లావాదేవీలు జరిగాయని, అయితే దర్యాప్తు సంస్థలు మాత్రం లిక్కర్ స్కాం పేరుతో వీటిని కొత్తగా చూపుతున్నారని అన్నారు. అవన్నీ చట్టబద్ధంగా బ్యాంకు ద్వారా జరిగిన లావాదేవీలేనని వాదించారు. మరోవైపు ఈడి తరపు న్యాయవాది ఈ వాదనలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతో ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం, తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేసింది.

అభిషేక్ బోయినపల్లి మధ్యంతర బెయిల్ పొడగింపు

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సన్నిహితులుగా పేర్కొంటున్న అభిషేక్ బోయినపల్లికి సుప్రీంకోర్టు రెండు నెలల పాటు మధ్యంతర బెయిలు పొడిగించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మనీలాండరింగ్ కేసులో రెగ్యూలర్ బెయిలు కోరుతూ అభిషేక్ బోయినపల్లి సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది.

కుర్స్క్‌లో ఉక్రెయిన్ భారీ నష్టాలను చవిచూస్తోంది

రష్యాలోని కుర్స్క్ ప్రాంతంపై దాడి చేసిన ఉక్రేనియన్ దళాలు భారీ నష్టాన్ని చవిచూశాయని ఫైనాన్షియల్ టైమ్స్ రాసింది. గత మంగళవారం ప్రారంభమైన దాడిలో ఆరు ఉక్రేనియన్ ఫ్రంట్‌లైన్ బ్రిగేడ్‌ల నుంచి తీసుకున్న యూనిట్లు పాల్గొన్నాయని సైనికులు ఫైనాన్షియల్ టైమ్స్‌కు తెలిపారు. ఫైనాన్షియల్ టైమ్స్ ప్రకారం 1,600 మందికి పైగా ఉక్రేనియన్లు చంపబడ్డారని రష్యన్ అంచనాలు "ధృవీకరించడం అసాధ్యం", "అతిశయోక్తి" అయినప్పటికీ "అనేక అంబులెన్సులు, సాయుధ వైద్య తరలింపు వాహనాలు బయటికి వెళ్లాయి." ఫాబ్ గ్లైడ్ బాంబులు "కొన్ని ఉక్రేనియన్ దళాలను, విలువైన పాశ్చాత్య-అందించిన పరికరాలను తుడిచిపెట్టాయి" అని కూడా రాసింది. ఆదివారం పేపర్‌కి ఇంటర్వ్యూ ఇచ్చిన యోధుల బృందం వారి స్ట్రైకర్ - చక్రాల అమెరికా-నిర్మిత సాయుధ వాహనం - హెచ్‌డీ పాడైపోయిందని, దానిని విడి భాగాల కోసం ఉక్రెయిన్‌కు తిరిగి లాగవలసి వచ్చిందని చెప్పాడు.

సైనికుల ప్రకారం, ఆపరేషన్ లక్ష్యం రష్యా భూభాగాన్ని బేరసారాల చిప్‌గా స్వాధీనం చేసుకోవడం, మాస్కోను డాన్‌బాస్ ఫ్రంట్ నుంచి దళాలను మళ్లించమని బలవంతం చేయడం. "మేము ఇక్కడ పోరాడవచ్చు, వారి భూభాగాన్ని తీసుకోవచ్చు. ఆపై చర్చలు ప్రారంభించవచ్చు, మా భూమి కోసం బేరం ఆడటానికి మేము వారి స్వంత భూమిని కలిగి ఉంటాము"అని 'డెనిస్'గా గుర్తించబడిన ఒక సైనికుడు చెప్పాడు. ఉక్రెయిన్ కుర్స్క్ దండయాత్రను నిర్వహించడానికి తన ఎలైట్ దళాలను ఉపయోగించింది. ఈ దాడిలో



పాల్గొన్న సైనికులు ఖార్కోవ్, డొనెట్స్క్ ముందు భాగంలో, చాసోవ్ యార్, న్యూయార్క్ అనే సెటిల్మెంట్ వంటి ప్రదేశాలలో పోరాడారు.

ఎఫ్‌టీ

"ఈ నగరాలు ఇప్పటికే కోల్పోయాయి. అవి మాప్‌లో మాత్రమే ఉన్నాయి. రష్యన్లు వారిని తుడిచిపెట్టారు, "డెనిస్ చెప్పాడు.

ఫిబ్రవరి 2022లో సంఘర్షణ తీవ్రరూపం దాల్చినప్పటి నుంచి ఏ ఒక్కరోజుకైనా ఇది రికార్డు అని సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న అనధికారిక రష్యన్ అంచనాల ప్రకారం, ఉక్రెయిన్ కేవలం ఆదివారం నాడు 70 సాయుధ వాహనాలను కోల్పోయింది. యాక్టింగ్ కుర్స్క్ రీజియన్ గవర్నర్ అలెక్సీ స్మిర్నోవ్ ప్రకారం, ఉక్రేనియన్ బలగాలు రష్యాలోకి 12కి.మీ ముందుకు చొచ్చుకుని వచ్చి దాదాపు 28 స్థావరాలను ఆక్రమించుకున్నాయి. కనీసం 12 మంది రష్యన్ పౌరులు మరణించారు. పది మంది పిల్లలతో సహా మరో 121 మంది గాయపడ్డారు. గత వారంలో 1,20,000 మంది నివాసితులు సరిహద్దు ప్రాంతం నుంచి ఖాళీ చేయబడ్డారు అని స్మిర్నోవ్ చెప్పారు.

ఆఫ్రికాకు శాశ్వత భద్రతా మండలి సీటు ఇవ్వాలి

ఐరాస చీఫ్

ప్రపంచ సమకం

ఐక్యరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ భద్రతా మండలిలో సంస్కరణలకు పిలుపునిచ్చాడు. ఇందులో ఆఫ్రికాకు శాశ్వత స్థానాన్ని కేటాయించడంతో పాటు, సంస్థలో ఆ ప్రాంతానికి తగినంత ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆయన అన్నాడు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యూఎన్ ఎస్సీ)లో "చారిత్రక అన్యాయాన్ని, ఆఫ్రికా సమర్థవంతమైన ప్రాతినిధ్యాన్ని పెంచడం" గురించి న్యూయార్క్‌లో జరిగిన చర్చలో గుటెర్రెస్ సోమవారం ప్రకటన చేశాడు. మండలి ప్రస్తుత నిర్మాణం కాలం చెల్లిందని, మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా అది విఫలమైందని ఆయన విమర్శించాడు.

"గ్లోబల్ గవర్నెన్స్ స్ట్రక్చర్లలో - సెక్యూరిటీ కౌన్సిల్ నుండి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల వరకు - ఆఫ్రికా తక్కువ ప్రాతినిధ్యం వహిస్తుంది. అయితే ఈ నిర్మాణాలు పరిష్కరించడానికి రూపొందించబడిన చాలా సవాళ్లలో ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తుంది. సంఘర్షణలు, అత్యవసర పరిస్థితులు, భౌగోళిక రాజకీయ విభజనలు ఆఫ్రికన్ దేశాలపై అధిక ప్రభావాన్ని చూపుతాయి" అని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి పేర్కొన్నాడు. "ప్రపంచంలోని ప్రఖ్యాత శాంతి, భద్రతా సంస్థకు బిలియన్ కంటే



ఎక్కువ మంది జనాభా ఉన్న ఖండానికి శాశ్వత స్వరం లేకపోవటాన్ని మేము అంగీకరించలేము" అని గుటెర్రెస్ నొక్కిచెప్పాడు.

భద్రతా మండలిలో 15 మంది సభ్యదేశాలు ఉన్నాయి. వాటిలో ఐదు శాశ్వతమైనవి - రష్యా, చైనా, అమెరికా, ఇగ్లాండు, ఫ్రాన్స్. ఈ దేశాలు మాత్రమే ఏదైనా తీర్మానాన్ని వీటో చేసే హక్కును కలిగి ఉంటాయి. అల్జీరియా, మొజాంబిక్ మరియు సియెర్రా లియోన్ ప్రస్తుతం ఆఫ్రికాను శాశ్వత సభ్యులుగా కోరుతున్నాయి. సియెర్రా లియోనియన్ ప్రెసిడెంట్ జూలియస్ మాడా బయో సోమవారం కౌన్సిల్‌లో మాట్లాడుతూ ఆఫ్రికా రెండు శాశ్వత సీట్లు, రెండు అదనపు శాశ్వత సీట్లు కోరుకుంటున్నట్లు చెప్పాడు. "సమావేశం ఏర్పడిన ఎనభై ఏండ్ల తర్వాత దాని అసమతుల్య కూర్పు ప్రస్తుత వాస్తవాలకు విరుద్ధంగా ఉండటం అన్యాయం. ఈ కారణంగా దాని చట్టబద్ధత, ప్రభావాన్ని బలహీన పడుతోంది. ఆఫ్రికా నిస్సందేహంగా బాధితురాలిగా మిగిలిపోయింది" అని మాదా బయో చెప్పారు. "వీటో రద్దు చేయాలని ఆఫ్రికా కోరుతోంది. అయితే ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు వీటోను నిలుపుకోవాలనుకుంటే, అది న్యాయపరంగా కొత్త శాశ్వత సభ్యులందరికీ విస్తరించాలి" అని పశ్చిమ ఆఫ్రికా దేశ నాయకుడు పేర్కొన్నాడు.

55 దేశాల ఆఫ్రికన్ యూనియన్ (ఏయు) ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత ప్రాతినిధ్యం కోసం చాలా కాలంగా కోరింది. 2005లో కూటమి సి-10 సమూహాన్ని ఏర్పాటు చేసింది. దీని ప్రాథమిక లక్ష్యం భద్రతా మండలి సంస్కరణలపై ఉమ్మడి ఆఫ్రికన్ స్థానానికి సమర్థించడం, వాదించడం, మద్దతు కూడగట్టడం. గతేడాది రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి, జి20లో సీటు కోసం ఆఫ్రికన్ యూనియన్ డిమాండ్‌కు మద్దతును వ్యక్తం చేశాడు. ఇది ఆఫ్రికన్ దేశాల వారి గొంతులను బలంగా వినిపించాలనే కోరికను ప్రతిబింబిస్తుందని పేర్కొంది. మన దేశంలోని న్యూఢిల్లీలో జరిగిన సెప్టెంబరు శిఖరాగ్ర సమావేశంలో ఆఫ్రికన్ యూనియన్ అధికారికంగా ప్రముఖ ఆర్థిక వ్యవస్థల జి20 సమూహంలో చేరింది.

ఈ ఏడాది ప్రారంభంలో గుటెర్రెస్ ఉగాండా రాజధాని కంపాలాలో విలేకరులతో మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలోని ఐదుగురు శాశ్వత సభ్యులు ఆఫ్రికాకు సరైన ప్రాతినిధ్యం వహించాలనే డిమాండ్‌కు "అనుకూలంగా" ఉన్నారని చెప్పాడు.